అక్టోబర్, 2018

# స్థానిక పాలన

## గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి : 01 సంచిక : 03 పేజీలు : 60











స్టడీ కమ్ ఎక్స్‌పోజర్ విజిట్ నిమిత్తం ఛత్తీస్‌ఘడ్ దంతేరి జిల్లా కుర్దు మండలం నుండి తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన ఎన్నికైన ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న టిఎస్ఐఆర్‌డి ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐఏఎస్



పంచాయితీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు టిఎస్ఐఆర్‌డిలో నిర్వహించిన ఐదురోజుల ఇండక్షన్ శిక్షణా కార్యక్రమంలో పర్సనాల్టీ డెవలప్‌మెంట్ అంశంపై మాట్లాడుతున్న ఎం. రమాప్రసాద్ ఐఎఫ్ఎస్ (రిటైర్డ్)




తెలంగాణ మరియు అంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సాంకేతిక సిబ్బందికి జియోగ్రాఫిక్ టెక్నాలజిని ఉపయోగించడంపై టిఎస్ఐఆర్‌డిలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి జాయింట్ కమీషనర్ శ్రీ సైదులు

టి.ఎస్.ఐ.ఆర్.డి
TSIRD

స్థానిక పాలన
గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి : 01 సంచిక : 03
అక్టోబర్ 2018

ఎడిటర్
**పౌసమి బసు,** ఐ.ఏ.ఎస్.
సిఇఓ, టిఎస్ఐఆర్‌డి

ఎడిటోరియల్ బోర్డు
**ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు**
**జి. జయపాల్‌రెడ్డి**
**ఇ.ఎస్. నాయక్**
**బి. శేషాద్రి**
**ఎస్. రామకృష్ణ**
**వి. రఘురామ్**
**కె. యాదయ్య**
**ఎ.నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్,**
**టిఎస్ఐఆర్‌డి మరియు**
**నవతెలంగాణ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

Online Publications
**టిఎస్ఐఆర్‌డి**
రాజేంద్రనగర్
హైదరాబాద్ - 500 030
తెలంగాణ, ఇండియా.
ఫోన్ : 040 - 24018656
ఫ్యాక్స్ : 040 - 24017005
E-mail:editorsthanikapalana@gmail.com
Website: www.tsird.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికిగాని, టిఎస్ఐఆర్‌డికిగాని చెందినవిగా భావించనక్కరలేదు

# విషయ సూచిక

| | | |
|---|---|---|
| తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ టి.యస్.ఐ.ఆర్.డి. లో సేంద్రీయ కూరగాయల పెంపకం | - | 5 |
| ప్లాస్టిక్‌ను నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం | - | 8 |
| భూమి యొక్క ఆరోగ్యాన్ని గుర్తించే పరీక్షలు - కార్డులు | - | 9 |
| ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ | - | 12 |
| గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ మానవాభివృద్ధి విభాగము, ప్రవర్తనలో మార్పు కొరకు చిన్న సంఘాల 2వ సమావేశము | - | 16 |
| పసిడి టిఫిన్ బాక్స్‌తో పాటు ఇంకా ఏమున్నాయి మ్యూజియంలో | - | 20 |
| టిఎస్ఐఆర్‌డి లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు | - | 23 |
| పెయింటింగ్స్ అమ్మి, పల్లెల వైపు అడుగులు | - | 24 |
| తెలంగాణ పల్లెల్లో 'ప్రాజెక్ట్ రెక్కలు' | - | 27 |
| టిఎస్ఐఆర్‌డి లో మహాత్మ గాంధీ జన్మదిన వేడుకలు | - | 29 |
| కేంద్ర ప్రభుత్వ పథకాలు | - | 30 |
| గ్రామ రెవెన్యూ అధికారులు గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన అంశాలు | - | 34 |
| ఆర్థిక ప్రగతి కోసం పలు పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం | - | 36 |
| ఆదర్శగ్రామంగా కొనాయపల్లి పిబి | - | 39 |
| నైపుణ్యంతో యువతకు బంగారు భవిత | - | 40 |
| తెలంగాణకు స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ్-2018 అవార్డులు | - | 42 |
| ప్రజల ముంగిట్లోకి ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ | - | 45 |
| ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ | - | 46 |
| బంగారు బతుకమ్మ | - | 47 |
| పోషకాహారం - దాని ప్రాముఖ్యత | - | 49 |
| అందరి సౌభాగ్యం కోసం అందరి భాగస్వామ్య ప్రణాళిక | - | 51 |
| ఛత్తీస్‌ఘడ్ పంచాయతీరాజ్ ప్రజా ప్రతినిధులకు (సర్పంచ్‌లు) - తెలంగాణాలో స్టడీ కమ్ ఎక్స్‌పోజర్ విజిట్ | - | 55 |
| నా ఆరోగ్యం నా చేతుల్లో | - | 57 |

# ముందుమాట

సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులు మరియు పోషకాహారం అనే రెండు ముఖ్యమైన అంశాలు కేవలం రైతులు మాత్రమే ప్రవేశపెట్టి అమలు చేయలేరు. గ్రామ స్థాయిలో ఈ యొక్క సుస్థిర వ్యవసాయ పద్ధతులు ప్రారంభించి, పరిశీలించి మరియు కొనసాగించడానికి ప్రభుత్వము మరియు సమాజము యొక్క సామర్థ్యాల పెంపు అతి ముఖ్యము.

సేంద్రీయ వ్యవసాయ భావన, సురక్షితమైన మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పోషకాలతో కూడిన పంటలు పండించడం మరియు భుజించడం అనే అంశాలు ప్రభుత్వ శాసనాలు మరియు ధృవీకరణల ద్వారా సమాజానికి తెలియజేయడం అవసరం. గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, ఫంక్షనల్ కమిటీ సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి) సంయుక్తంగా ఈ కార్యక్రమానికి నాంది పలికింది.

ఈ మాసపు స్థానిక పాలనలో స్థిరమైన వ్యవసాయ పద్ధతుల గూర్చి, పెరటి తోటలలో సేంద్రీయ రసాయన రహిత కూరగాయలు మరియు ఆకుకూరల పెంపకం గూర్చి విశదీకరించడం జరిగింది.

ఈ సందర్భంగా టి.ఎస్.ఐ.ఆర్.డి.లో ఒక ప్రదర్శనక్షేత్రం ఏర్పాటు చేసి ఇందులో సేంద్రీయ పద్ధతిలో రసాయన రహిత కూరగాయలు మరియు ఆకుకూరల పెంపకాన్ని చేపట్టి సంస్థకు విచ్చేయు శిక్షణార్థులకు చూపించడం జరుగుతూ ఉంది.

ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మరియు టి.ఎస్.ఐ.ఆర్.డి సాంకేతిక బృందానికి అభినందలు తెలియజేస్తూ...

(పౌసమి బసు)



# తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి.) లోసేంద్రియ కూరగాయల పెంపంకం

- ప్రకృతి వ్యవసాయం – పర్యావరణహితం
- విషతుల్యంకాని ఆహారం, కాలుష్యంలేని వాతావరణం
- ఆదాయాభివృద్ధితోపాటు – ఆరోగ్యపరిరక్షణ

సేంద్రియ వ్యవసాయం నేడు ప్రజలందరినోట వినిపిస్తున్న వ్యవసాయ పద్ధతి. మన పూర్వీకులు తరతరాలుగా సేంద్రియ వ్యవసాయ పద్ధతిలోనే సాగుచేసేవారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండిన పంటలలో పోషకాలతోపాటు రైతులు ఆర్థికముగా ఆదాయం రెట్టింపు చేసుకునేవీలుంటుంది. వాతావరణ కాలుష్యం లేకుండా సేద్యపు నేల సమతుల్యతతో వుంటుంది.

పెరిగే జనాభాకు అనుగుణంగా తగినంత ఆహారం అందించడానికి పంటల దిగుబడి పెంచడానికి కృతిమ ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకం తప్పనిసరి అయింది. విచక్షణా రహితంగా వాటి వాడకం వల్ల నేల ఆరోగ్యం, ఉత్పాదకత తగ్గడం జరుగుతుంది. పంటలు కలుషితం కావడం, మిత్రజీవులు, పరాన్నజీవులు నశించడం, పర్యావరణానికి హాని కలిగించడం. మనష్యుల ఆరోగ్యం దెబ్బతినడం జరుగుతుంది.

**TSIRD లో NRLM రిసోర్స్ సెంటర్ ఏర్పాటు :-**

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థలో జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషనుకు సంబందించిన వనరుల కేంద్రము ఏర్పాటు చేయనైనది. దీని ద్వారా స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులు, సమాఖ్యల ప్రతినిధులు మరియు స్వయం సహాయక సంఘాలకు చెందిన రైతులకు వివిధ మార్గాల ద్వారా వారికి జీవనోపాదులు కల్పించడానికి,ప్రస్తుత జీవనోపాదలను అభివృద్ధి చేయడం,వాటిని మరింత మెరుగుపరచడానికి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ఈ వనరుల కేంద్రం ద్వారా శిక్షణలు ఇవ్వడము జరుగుతుంది. NRLM రిసోర్స్ సెల్‌లో విషయ పరిజ్ఞానమున్న నిపుణులచేత ఆయా రంగాలలో శిక్షణలు ఇవ్వడం జరుగుతుంది. గ్రామీణ పేదలకు, వ్యవసాయం, పశుపోషణ, ఉద్యానవనాలు వంటి వ్యవసాయము మరియు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలతోపాటు, సేవలు, వ్యాపారం,చిన్న పరిశ్రమలు, వృత్తిపరమైన పనులవంటి వ్యవసాయేతర కార్యకలాపాల ద్వారా జీవనోపాదులు లభించడానికి సుస్థిరజీవనోపాదుల వృద్ధికొరకు లబ్ధిదారుల సామర్థ్యాలను పెంచడానికి వారి నైపుణ్యాభివృద్ధికి వ్యవసాయంతో పాటు,వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై శిక్షణలు ఇవ్వడం జరుగుతుంది.

ఈ సందర్భముగా శిక్షణలో భాగంగా TSIRD ప్రాంగణంలో 0.20 గుంటల స్థలములో ప్రయోగాత్మకంగా, క్షేత్రప్రదర్శన కోసం సేంద్రియ పద్ధతిలో కూరగాయల సేద్యం చేయడం జరుగుతూవుంది. ఈయొక్క సంస్థలో శిక్షణలకు విచ్చేసిన ఎన్నికైన ప్రజాప్రతినిధులకు,స్వయం సహాయక సంఘ



సభ్యులకు, సమాఖ్య ప్రతినిధులకు, సిబ్బందికి ప్రయోగాత్మకంగా క్షేత్రములో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

**సుస్థిర వ్యవసాయ కేంద్రము (CSA) సాంకేతిక సహాయం:**

ఈక్షేత్ర ప్రదర్శనశాలకు సుస్థిరవ్యవసాయ కేంద్రం (C.S.A) తార్నాక వారు అన్నివిధాల సాంకేతిక సహకారము అందిస్తున్నారు. సేంద్రియ వ్యవసాయ పద్దతుల శిక్షణకు సంబందించి వారి అనుభవాలను, వారు అనుసరించే పద్దతులను TSIRD వినియోగించు కుంటున్నది.

**గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) సహకారం:**

నిరుపేదలు, పేదల సంఘాలతో పనిచేస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) ముఖ్య కార్యనిర్వహణ అధికారి సేంద్రియ క్షేత్ర ప్రదర్శనశాలకు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ కమతములోని ప్రయోగముతో రైతులకు, శిక్షణార్థులకు కొంత పెరటి స్థలం వుంటేచాలు అందులోనే వారికి అవసరం అయిన, కావలసిన కూరగాయాలు పండించుకోవచ్చుననే సందేశం ఇవ్వడానికి, TSIRD లో శిక్షణ పొందు ప్రజా ప్రతినిధులకు, స్వయం సహాయక సంఘసభ్యులకు, స్వయం సహాయక సంఘాల సమాఖ్య ప్రతినిధులకు, రైతు ఉత్పత్తి సంఘాలు (FPG) రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్ (FPO'S) మరియు FPC రైతు ఉత్పత్తి కంపెనీ**(FPC)** సభ్యులు మరియు సిబ్బందికి, SERP సిబ్బందికి, ప్రభుత్వ శాఖలకు చెందిన వివిధ కేటగిరిలకు చెందిన శిక్షణార్థులకు ప్రయోగాత్మకంగా వివరించండం జరుగుతుంది. ప్రస్తుతము TSIRD సేంద్రియ క్షేత్రములో ఈక్రింది పంటలను పండించడానికి చర్యలు తీసుకుంటూన్నారు.

| తీగజాతీపంటలు | ఆకుకూరలు | కూరగాయాలు |
|---|---|---|
| సొరకాయ | తోటకూర | వంగ |
| బీరకాయ | పాలకూర | బెండ |
| కాకరకాయ | గోంగూర | టమాట |
| పోట్లకాయ | చుక్కకూర | మిరప |
| | మెంతి | గోరుచిక్కుడు |
| | కొత్తిమీర | క్యాబేజి |
| | పుదీనా | కాలిఫ్లవర్ |

**కమతంలో కూరగాయల పెంపకానికి వాడుతున్న పద్ధతులు :**

**1. బీజామృతం** – విత్తనశుద్దికొరకు వాడడం జరుగుతుంది.

**2. జీవామృతం** – పంటలకు కావలసిన వివిధ రకాల పోషకాలు లభ్యం కావడానికి ఎరువులుగా వాడుకోవడం జరగుతుంది.

**3. మల్చింగ్ విధానము** – సేంద్రియ ఎరువులు, ఆకులు అలముల సేద్యపు నేలలో పూడ్చడం ద్వారా ఆకులుకుళ్ళి ఎరువుగా తయారయి నేలను బలోపేతం చేయడం

**4. వేపకషాయం** – లద్దె పురుగులు, రసంపీల్చే పురుగులు, ఆకుముడుతపురుగులు, క్రిమికీటకాలు నివారణకోసం

**5. వేపనూనె** – వేరుపురుగులు, నూలిపురుగులు నిర్మూలనకోసం

**6. పచ్చిమిర్చి వెల్లుల్లి కషాయం** – దాసరిపురుగు, ఎర్ర గొంగళి పురుగులు నశించడానికి

**7. వావిలాకు కషాయం** – పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమ మరియు రసంపీల్చే పురుగుల నివారణ

8. లింగాకర్షణ బుట్టలు వాడి పంటలకు హానిచేసే రెక్కల పురుగులను క్రిమి, కీటకాలను బుట్టలలో పడేటట్లు చేయడం

9. స్టిక్కీప్లేట్లు వాడడం ద్వారా కీటకాలు, హానికారక క్రిములు ప్లేట్లకు అతుక్కోవడం.

**ప్రకృతి సేద్యపు పంటలతో – ప్రయోజనాలు**

ఎలాంటి సింథటిక్ కెమికల్స్, హానికరమైన క్రిమిసంహరకాలు మరియు శిలీంద్రనాళనులు ఇతర



పెట్రోలియం బేస్డ్ ఫెర్టిలైజర్స్ ఉపయోగించకుండా పండించిన ఆహారపదార్థాలను ఆర్గానిక్ ఫుడ్స్ లేదా ప్రకృతి సేద్యపు పంటలు అంటాము.

1. సాలీనా, తాజా మరియు పోషక విలువలతో కూడిన కూరగాయలు లభ్యం
2. నేలలు సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుంటాయి
3. తక్కువ ఖర్చు
4. నేలలు నీటి నిల్వసామర్థ్యాన్ని పెంపొందించుకుంటాయి.
5. కుటుంబ సభ్యులకు, రుచి, రిక్రియేషన్‌తోపాటు సహజ వ్యాయామము
6. ఖాళీస్థలములను ఉపయోగములోనికి తీసుకురావడం
7. క్రిమి సంహారక, రసాయనాలులేని కూరగాయలు
8. మొక్కలలో వ్యాది నిరోధక శక్తి పెరుగుతుంది.
9. ప్రకృతి సేద్యంద్వారా పండించిన కూరగాయలు పండ్లు ఎక్కువకాలం నిలువవుంటాయి (Keeping Quality)

**10. ఇవి వ్యాధులను నివారిస్తాయి:**

కొన్ని సైంటిఫిక్ పరిశోధనల ప్రకారం నాన్ ఆర్గానిక్ ఆహరపదార్థాల కంటే ఆర్గానిక్ పద్దతిలో పండించిన పండ్లు మరియు కూరగాయలు 40 శాతం యాంటిఆక్సిడెంట్స్ ఉంటాయి. అందువల్ల ఆర్గానిక్ ఫుడ్స్ చాలా సమర్థవంతంగా గుండెసంబంధ వ్యాదులు (హార్ట్‌డిసీజ్) క్యాన్సర్, హైబ్లడ్ షుగర్స్‌ను నివారిస్తాయి.

**11. హానికరపెస్టిసైడ్స్, పెట్రోలియం బేస్డ్ ఫెర్టిలైజర్స్ బయోఇంజన్డ్ ఉండవు :**

ఆర్గానిక్ ఫుడ్స్ ఉత్పత్తి చేయడానికి హానికరమైన పెస్టిసైడ్స్‌ను ఉపయోగించరు. కాబట్టి ఇది చాలా ఉపయోగకరమైనవి. జంతుసంబంధ ఎరువులు, గోవుపేడ, ఆవుమూత్రము మాత్రమే వాడడం వల్ల హానికర, విషపూరిత పదార్థాలు మరియు వాటి అవశేషాలు ఉండవు.

**12. ఆర్గానిక్ ఫుడ్స్ రుచి ఎక్కువ:**

సహజంగా వ్యవసాయం చేసిపండించిన ఆర్గానిక్ ఫుడ్స్ రుచి నేచురల్‌గా ఉంటుంది, క్రంచీగా మరియు జ్యూసిగా ఉంటాయి. ఆర్గానిక్ ఫుడ్స్‌లో నేచురల్ టేస్ట్ మరియు ఆరోమా వాసన ఎక్కువగా ఉంటాయి. ఇది మచి ప్లస్ పాయింట్ అని చెప్పొచ్చు.

**13. పోషకాలు ఎక్కువ :**

ఈపుడ్స్‌లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఏదైనా ప్రత్యేకంగా ఒక ఆహారం తీసుకుంటే అన్ని రకాల ప్రయోజనాలను ఆర్గానిక్ ఫుడ్స్ ద్వారా పొందవచ్చు.

**14. బెటర్ ఎన్విరన్మెంట్ :**



ఆర్గానిక్ ఫుడ్స్ (ప్రోడక్ట్స్) తినడం వల్ల ఆరోగ్యం ప్రయోజనాలను పొందడంతోపాటు, మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వీటిలో క్రిమిసంహారకాలు, కెమికల్స్ ఉపయోగించకపోవడం వల్ల, కేవలం ఎరువులు నీరు ఉపయోగించడం వల్ల వాతావరణం కాలుష్యం కాకుండా నివారించవచ్చు. నేలసారవంతశాతం (Fertility) పెంచవచ్చు మరియు శ్రమతక్కువ.

**15. సేంద్రియపు పంటలకు సమాజములో అధిక మద్దతు ధర లబిస్తుంది.**

**16. చౌకగా లభ్యం :**

కొన్ని ఆహారపదార్థాలు చాలా ఖరీదైనవి, ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ మనికు అనుకూలమైన దరలకే అందుబాటులో ఉంటాయి. కిచెన్ గార్డెన్‌లో పెంచడం తాజా కూరగాయాలు, పండ్లు పొందగలము. ఇవి వివిధ రకాల జబ్బులను నివారిస్తాయి మరియు డబ్బు ఆదా చేయవచ్చు.

■ ఈ కమతంలో పండించిన కూరగాయలు TSIRD లో పనిచేస్తున్న సిబ్బందితోపాటు శిక్షణలకు హాజరవుతున్న వారందరికి అమ్మడం జరుగుతుంది.

సహజప్రక్రియల ద్వారా, మనకు స్థానికంగా అందుబాటులోవుండే వనరులను వాడుతూ, రైతులందరూ, సామూహిక చర్యలు చేపట్టి, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకుంటూ, ఆదాయాన్ని అభివృద్ధిచేసుకోవచ్చు. ఈనాడు దేశ వ్యాప్తంగా వ్యవసాయ పనుల్లో పురుషుల కంటే మహిళలే విత్తనము నాటినప్పటి నుండి కోత వరకు ఎక్కువ రోజులు పని చేస్తున్నారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం మరింత పెంచడం ద్వారా చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం దాకా సహజ వ్యవసాయం విజయవంతం అవుతుందనడంలో సందేహంలేదు.

కె. యాదయ్య
విభాగ అధిపతి.
సహజవనరుల యాజమాన్య కేంద్రం
టి.ఎస్.ఐ.ఆర్.డి





# ప్లాస్టిక్‌ని నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

పర్యావరణాన్ని రక్షించుకునే విషయంలో నేడు మానవుడు పూర్తిగా విఫలం అయ్యాడు. మానవుడు భూగోళాన్ని అనేక విధాలుగా నాశనం చేస్తున్నాడు. అందులో ఒకటి ప్లాస్టిక్ వాడకం. మనం సాధారణంగా భావించే ప్లాస్టిక్ వాడకం వల్ల ఎంత నష్టం సంభవిస్తోందో ఇప్పుడు చూద్దాం. కొన్ని నిమిషాలు లేదా గంటల పాటు మనం వాడే ప్లాస్టిక్ బ్యాగులు క్షీణించటానికి సుమారు 100 సంవత్సరాలు పడుతుందని అంచనా. ప్లాస్టిక్‌తో తయ్యారైన బాటిల్స్, బ్యాగులు, కవర్లు, వివిధ పదార్థాలు నిల్వ చేసుకోవటానికి వాడే డబ్బాలు, ఒకటేమిటి? ఎన్నో విధాలుగా మన జీవితంలో ప్లాస్టిక్‌ని విచ్ఛలవిడిగా వాడుతూనే ఉన్నాం. మనం వాడే ప్లాస్టిక్ ఉత్పత్తులలో కేవలం 1% మాత్రమే రీసైకిల్ అవుతున్నాయి. మిగిలిన 99% ఉపరితల నీటితో చేరి సముద్రాలలో కలుస్తున్నాయి. సముద్రంలో ఉండే చేపలు, తాబేలు ఇంకా ఇతర జీవులు వీటిని ఆహారమని భ్రమపడి తింటున్నాయి. ఫలితంగా మృత్యువాత పడుతున్నాయి.

మానవుడు తినగా మిగిలిన ఆహారాన్ని విచ్ఛలవిడిగా పారవేయటం వలన పశువులు అవి తిని తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్నాయి. పారవేసిన ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాల వలన డ్రైనేజీలు బ్లాక్ అవ్వటమే కాక వివిధ సమస్యలను సృష్టిస్తున్నాయి. పర్యవసానంగా భూగోళానికి, మానవజాతికి, ముఖ్యంగా భావితరాల వారికి ఎంత నష్టం సంభవిస్తుందో ఒక్కసారి ఆలోచించండి. అందుకే తక్షణమే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌కి బదులు స్టీల్ లేదా ఇతర వాటర్ బాటిల్స్‌ని వాడుదాం పేపర్ బ్యాగులనే వాడదాం. వస్తువులను నిల్వ చేసుకోవటానికి బదులు స్టీల్ లేదా పింగాణీ లేదా మట్టి వస్తువులే వాడదాం.

ఇందులో భాగంగా టి.ఎస్.ఐ.ఆర్.డి. సంస్థ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించింది. తప్పనిసరి పరిస్థితుల్లో సంస్థ ఆవరణలోకి ప్లాస్టిక్ బ్యాగులను తెచ్చినట్టయితే వాటిని సెక్యురిటీ వద్దే ఉంచి లోనికి రావలసిందిగా ఆదేశించింది. అదే విధంగా టి.ఎస్.ఐ.ఆర్.డి. నందుగల క్యాంటిన్‌లో డిస్పోసబుల్ గ్లాస్‌లకు బదులుగా సెరామిక్ కప్పులు మరియు మట్టి టీ కప్పులను మరియు స్టీల్ ప్లేట్‌లు, స్టీల్ గ్లాసులు వాడుతున్నారు. క్యాంపస్ వ్యర్థాలను వేయటానికి సంస్థలోనే GHMC వారి చెత్త కుండీలను పెట్టింది. క్యాంపస్‌లో ఉన్న చెత్తను సేకరించుటకు రిక్షాలను ఏర్పాటు చేసింది. ప్లాస్టిక్ ఫోల్డర్స్‌కి బదులుగా పేపరుతో తయ్యారైన ఎల్.ఫోల్డర్స్ ఫైల్ రాపర్స్ సర్టిఫికెట్స్ కవర్లు మరియు పేపర్ కవరులను ఉపయోగిస్తోంది. ప్లాస్టిక్ బ్యానర్స్, ఫ్లెక్సిలను నిషేధించింది. ప్లాస్టిక్ కవర్లను నిషేధించింది. క్యాంపస్‌లో, తరగతి గదుల్లో ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులు ప్రవేశ పెట్టింది. గతంలో వృధాగ పడివున్న ప్లాస్టిక్ బాటిల్స్‌తో విశ్రాంతి మందిరాన్ని నిర్మించింది. ఇవేకాక స్వచ్ఛ క్యాంపస్‌గా నిలవటానికి తనవంతు కృషి చేస్తోంది. రండి మనం కూడా స్వచ్ఛతలో పాలు పంచుకుందాం. ప్లాస్టిక్‌ని నిషేదిద్దాం. స్వచ్ఛ భారత్‌ను నిర్మించటానికి తోడ్పడదాం....

ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు
జాయింట్ డైరెక్టర్, టి.ఎస్.ఐ.ఆర్.డి.



# భూమి యొక్క ఆరోగ్యాన్ని గుర్తించే పరీక్షలు - కార్డులు

ఈ యొక్క పథకాన్ని 2015వ సం॥ ఫిబ్రవరి 19వ తేదీ నాడు భారత ప్రధాని గౌ॥ నరేంద్ర మోడీ గారు, దేశ వ్యాప్తంగా ఉన్న 14 కోట్ల రైతుల శ్రేయస్సు కొరకు ప్రవేశపెట్టడం జరిగింది.

**భూమి ఆరోగ్యాన్ని గుర్తించే కార్డు అంటే ఏమిటి?**

ఈ యొక్క కార్డు భూమి యొక్క ఆరోగ్యాన్ని పూర్తిగా పరీక్షించి అందులోని లోటు పాట్లను గుర్తిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే రైతు భూమి యొక్క గుణ గణాలు అనగా భూమి రకము, పనిచేయు విధానము, నీరు మరియు వివిధ పోషకాల విలువల స్థాయి మరియు భౌతిక లక్షణాలను విశదపరచి అందులో గల లోటు పాట్లను సరిచేయు విధానాలను కూడా సూచిస్తుంది. తద్వారా రైతు తన భూమిలోని లోపాలను సవరించుకొని, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే వీలు కలుగజేస్తుంది. జబ్బు పడ్డ మనిషికి రక్త పరీక్ష ఎంత అవసరమో రైతు పొలంలోని లోపాలను గుర్తించడానికి మట్టి పరీక్ష అంతే అవసరం.

**ఈ కార్డు రైతుకు ఎలా ఉపయోగపడుతుంది?**

- ఈ యొక్క కార్డు ద్వారా రైతు తాను సాగు చేయదలుచుకున్న భూమి యొక్క సాగు వివరాలను రిపోర్టు రూపంలో పొందవచ్చు.
- క్రమ పద్ధతిలో భూమి మరియు పంటల అజమాయిషీ చేయవచ్చు.
- రైతులు తమ భూమి యొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి నిపుణుల సలహాలు పొందవచ్చు.
- క్రమ పద్ధతిలో నిర్వహించే యాజమాన్య పద్ధతుల ద్వారా రైతు తన భూమి యొక్క దీర్ఘకాలిక చరిత్ర మరియు వివరాలు సేకరించుకోవచ్చు. తద్వారా అనువైన పంటలు సాగు చేయవచ్చు.
- రైతులు తమకు అందుబాటులో గల వనరులతో భూసారాన్ని పెంచుకోవడం తద్వారా అధిక దిగుబడి సాధించడం.
- పంటల వారీగా భూమి గుణాన్ని బట్టి సిఫారసు చేసిన, అవసరమైన పోషకాల వివరాలు తెలుసుకోవడం
- వెరసి రైతు యొక్క పెట్టుబడి మరియు వృధా ఖర్చు గణనీయంగా తగ్గించడం తద్వారా నికరాదాయాన్ని పెంచే ప్రయత్నం చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**మట్టి పరీక్షా పద్ధతి**

దేశంలోని వివిధ ప్రాంతాలలో గల ఆయా భూ పరీక్షా కేంద్రాలులో భూమి నమూనాలను పరీక్షించిన తరువాత వాటి

యొక్క సమాచారాన్ని నిపుణుల కమిటీ పరిశీలించి భూమి యొక్క బలాలు, బలహీనతలు తగు సూచనలు, సలహాలు అంజేయడం జరుగుతుంది.

**మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్ష మరియు సాంకేతిక విశ్లేషణ**

మట్టి పరీక్ష అనేది భూమి యొక్క వనరుల యాజమాన్యానికి అతి ముఖ్యమైన అంశము. సేకరించే ప్రతి మట్టి నమూనా సంబంధిత మొత్తం ప్రాంతానికి ప్రతినిధిగా ఉండాలి. కాబట్టి వీలైనన్ని ఎక్కువ నమూనాలను సేకరిస్తే ఉప నమూనాల ద్వారా కోరుకున్న నమూనా పొందవచ్చు. సాధారణంగా ప్రతి రెండు హెక్టార్లకు ఒక నమూనా చొప్పున పరక్షించవలసి ఉంటుంది.

**నమూనా సేకరణకు అవసరమైన వస్తువులు**

1. పార లేదా అగర్
2. కర్ని
3. కోర్
4. నమూనా సంచులు
5. ప్లాస్టిక్ ట్రే లేదా బకెట్టు

**మట్టి నమూనాల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు**

- మట్టి నమూనాలను పొలములో వీలైనంత వరకు ఎటువంటి పంటలు లేని సమయంలో (బంజరు) తీసుకోవలయును
- ఒకవేళ పంట ఉన్నసమయంలో తీయవలసి వస్తే రెండు సాళ్ళ మధ్యలో తీయాలి.
- పొలంలోని పలు ప్రాంతాలలో జిగ్ జాగ్ పద్ధతిలో నమూనాల సేకరణ వలన సజాతీయమైన నమూనా పొందవచ్చు.
- ఒకే రకంగా కనిపించి ఒకే దిగుబడినిచ్చే ఒకే యాజమాన్య



పద్ధతులు అవసరమయ్యే భూములను ఒక గ్రూపులుగా చేసి నమూనాలు సేకరించవచ్చు.
- వివిధ రకాల రంగులు, ఎత్తు పల్లాలు, మురుగు నీటి వసతి, గతంలోని యాజమాన్య పద్ధతులైన ఎరువుల వాడకం, పంటల మార్పిడి మొదలైన భూముల నుండి వేర్వేరు నమూనాలు సేకరించడం.
- పొలంలోని చెమ్మ గల ప్రాంతాలు, గట్లకు సమీపంలో చెట్ల క్రింద, ఎరువు కుప్పల దగ్గర మరియు పంటకాలువల దగ్గర నమూనాలు సేకరించకుండుట
- భూమిపై పొరలో వేర్లు గల పంటలకైతే 15 సెంటీ మీటర్ల లోతు వరకు అలాగే భూమి లోపలి పొరలలో వేర్లు గల పంటకు 30 సెంటీ మీటర్ల లోతు వరకు నమూనాలు సేకరించాలి.
- సంబంధిత రైతు సమక్షంలోనే నమూనాలను సేకరించాలి. ఎందుకంటే పొలం, భూమి పరిస్థితి అతనికి బాగా తెలుసు కాబట్టి.

**మట్టి నమూనాలు సేకరించు విధానాలు**

1. మట్టి నమూనాలు సేకరించేటప్పుడు రైతు యొక్క అనుభవంతో పొలాన్నంతటిని కనుచూపుతో గమనించి ఒకే విధమైన భూమి భాగాలను వివిధ యూనిట్లుగా







విభజించుకోవాలి.

2. నమూనా సేకరించు ప్రదేశము నందు భూమిపై గల చెత్తా చెదారాలను తొలగించుకోవాలి.
3. "ఆగర్"ను నాగలి లోతుకు అనగా 15 సెంటీ మీటర్ల లోతు వరకు త్రవ్వి మట్టి నమూనా సేకరించాలి.



4. ఈ విధంగా మొత్తం భూమి నుండి 10 నుండి 12 నమూనాలు సేకరించి ఒక బకెట్టులో నిలువ ఉంచాలి.
5. ఆగర్ పరికరము లేకపోతే చలిక పారతో **"V"** ఆకారంలో 15 సెంటీ మీటర్ల లోతుకు త్రవ్వి నమూనాలు సేకరించవచ్చు.
6. ఇందు కోసం ఒక మందపు మట్టి పొరను **"V"**ఆకారంలో గుంత పై నుండి క్రింది వరకు త్రవ్వి నమూనా సేకరించాలి. (క్రింది పటములో చూపిన విధంగా)




7. ఇలా సేకరించుకున్న మట్టి నమూనాలను బాగుగా కలిపి అందులో ఉన్న వేర్లు, రాళ్ళు ఇతర అనవసరపు వ్యర్థాలను తీసి వేయాలి.
8. మొత్తం మట్టి నమూనాను 1/2 కేజీ నుండి 1 కేజీ బరువు తూగేటట్లు సమానంగా కలిపి ఉంచుకోవాలి.
9. ఇలా చేయడం కోసం మొత్తం మట్టిని క్రిందపోసి చతురస్రాకారంలో పరిచి దానిని 4 భాగాలుగా విడగొట్టి ఎదురెదురు భాగాలను కలుపుకుంటూ నమూనాను తయారు చేసుకోవాలి.
10. ఇలా తయారు చేసుకున్న నమూనాను ఒక శుభ్రమైన పాలిథీన్ లేదా గుడ్డ సంచిలోకి తీసుకోవాలి.
11. ఆ యొక్క సంచిపై రైతు పేరు, గ్రామము, పొలము సర్వే నంబరు, గతంలో వేసిన పైర్ల వివరములు, ప్రస్తుత పంట, వేయబోవే పంట, నమూనా సేకరించిన వ్యక్తి పేరు మరియు నమూనా సేకరించిన తేది మొ॥ వివరములతో ఒక "ట్యాగ్" ను సంచికి అతికించాలి.

**మట్టి నమూనాలు ఎంత లోతులో తీయాలి?**

1. గడ్డి పెంపకం కోసం సాగుచేసే భూములలో 2 ఇంచులు లేదా 5 సెంటీ మీటర్లు
2. వరి, వేరుశెనగ, కొర్రసద్ద, రాగి లాంటి పై పొరలో వేర్లు గల పంటలు సాగు చేయు భూములలో 6 ఇంచులు లేదా 15 సెంటీ మీటర్లు
3. లోతైన వేర్లు గల ప్రత్తి, చెరకు, అరటి, ట్యాపియోక, కూరగాయలు మొ॥ పంటల సాగు చేయు భూములలో 9 ఇంచులు లేదా 22 సెంటీ మీటర్లు
4. బహు వార్షిక పంటలు, పండ్ల తోటలు సాగుచేయు భూములలో 12 నుండి 36 ఇంచులు లేదా 30 నుండి 90 సెంటీ మీటర్లు

ఇలా సేకరించుకున్న మట్టి నమూనాను అందుబాటులో గల సంచార లేదా స్థిర మట్టి పరీక్షా కేంద్రాలకు అందజేసి పరీక్ష యొక్క వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే వారు చేసే సిఫారసుల ననుసరించి తదనుగుణంగా వివిధ పంటలు సాగుచేసి అనవసరపు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని తక్కువ ఖర్చుతో అధిక ఫలసాయం పొందవచ్చు.


**జి. జయపాల రెడ్డి**
డిప్యూటి డైరెక్టర్ (ట్రైనింగ్స్)
టి.ఎస్.ఐ.ఆర్.డి




# ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ

మనిషి అవసరాలు పెరుగుతూ వస్తున్నాయి. మారుతూ వస్తున్నాయి కూడా ఈ క్రమంలో మన అందుబాటులోకి గతంలో పోలిస్తే కొత్త కొత్త పదార్థాలు, కొత్త పరికరాలు వచ్చి మన వినియోగ పంథా మారింది. కాని దానితో పాటు మనం వాడి పారవేసే వ్యర్థాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఎంతవరకు పెరిగినాయంటే ఈనాడు భారతదేశంలో రోజుకు సుమారు ఒక లక్ష మెట్రిక్ టన్నుల మేరకు వివిధ రకాల ఘన వ్యర్థ పదార్థాలు అంటే "చెత్త" ఉత్పత్తి అవుతోంది. ప్రపంచంలో అత్యధికంగా చెత్త ఉత్పత్తి చేసే దేశాలలో మనమున్నాము. ఇప్పటికే కొన్ని చిన్న దేశాలు చెత్తలో మునిగి ఉన్నాయని ఐక్యరాజ్య సమితి వారు వ్యాఖ్యానించినారు.

ఈ చెత్త వలన మానవ సమూహాలకు కలుగుతోన్న అనర్థాలను ప్రతి పౌరుడూ గుర్తించాలి.

- మన పరిసరాల దృశ్యము పాడవుతుంది. దుర్వాసన కూడా వ్యాపిస్తుంది.
- కొన్ని రకాల వ్యర్థాల వల్ల వాతావరణానికి హాని కలుగుతుంది.
- పరోక్షంగా మీథేన్ లాంటి వాయువుల ఉత్పత్తి భూమి వేడెక్కడానికి దోహదపడుతుంది.
- తమ దేశంలో అదనపు డంప్ యార్డులను నెలకొల్పడానికి స్థలము లేనందున సింగపూర్ ప్రభుత్వం సముద్రగర్భంలో వాటిని సురక్షితరీతిలో నెలకోల్పే ప్రయత్నం చేస్తోంది.
- ప్రత్యక్షంగా, పరోక్షంగా అనారోగ్యానికి దారి తీస్తుంది.
- ప్లాస్టిక్ లాంటి వ్యర్థాలను విచ్చలవిడిగా విసర్జించటం వలన పశువులు, చేపలు వాటిని తిని తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి. పశుసంపద, చేపలు క్షీణిస్తే దాని ప్రభావం మన పైనే కదా
- ప్లాస్టిక్ వ్యర్థాలను తిని లక్షల సంఖ్యలో సముద్రజీవులు చనిపోతున్నాయి. దాంతో జీవ వైవిధ్యానికి ముప్పుకలుగుతోంది.

మరి ఈ అనర్థాలను నివారించేందుకు నియంత్రణ చేసేందుకు మనకున్న మార్గాలేమిటి? గత రెండు దశాబ్దాలుగా సుప్రీంకోర్టు జారీ చేసిన వివిధ ఆదేశాలతోను, భారత ప్రభుత్వం వివిధ దశలలో చేసిన కసరత్తుతో ఒక సమగ్ర రూపంలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణా నిబంధనలు 2016 అమలులోకి వచ్చినాయి.

గ్రామీణ ప్రాంతలలో వ్యర్థాల నిర్వహణకు అమలులో ఉన్న వ్యవస్థలోని ముఖ్యదశలు 1. గృహస్థాయి చెత్తను ఒక పద్ధతి ప్రకారము వేరు చేయటం. 2. ఇంటింటి నుండి చెత్తను



సేకరించటం. 3. పంచాయితీ స్థాయిలోని కేంద్రీకృత చెత్త నిల్వకేంద్రాలకు తరలించటం. 4.అనువైన సాంకేతిక పద్ధతి ప్రకారం చెత్తను ప్రాసెస్ చేయటం.

ఈ వ్యవస్థీకృత వ్యర్థ నిర్వహణ ఫల ప్రదమవటానికి సంస్థలు, అధికారు ప్రధానంగా చూసుకొనవలసిన అంశాలేవంటే చెత్త సేకరణ లోటుపాట్లు లేకుండా సక్రమమైన రీతిలో జరగటం, సేకరించబడిన చెత్తను సక్రమంగా తరలించటం, తమ పరిస్థితికి అనువైన సాంకేతిక పద్ధతుల ప్రకారం చెత్త ప్రాసెసింగ్ జరుగటం, వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలకు అంతరాయము కలుగకుండా ఉండేందుకు తగినంత సిబ్బంది, పరికరాలు, వాహనాలు యంత్ర సామగ్రి అందుబాటులో ఉండటం లాంటివి.

కాని వ్యర్థరహిత తెలంగాణా రాష్ట్రము నిర్మించాలంటే కేవలము సంస్థాగత కృషి మాత్రమే చాలదు. పౌరులు, కుటుంబాల అవగాహన, నిబద్ధత కూడా చాలా ముఖ్యము.

ఆలోచిస్తే ప్రతినిత్యం మనము కొనుగోలు లేదా వినియోగానికి సంబంధించి తీసికొనే ప్రతి నిర్ణయం పై ఆ తరువాత తయారయ్యే చెత్త పరిమాణం ఆధారపడి ఉంటుందని మనకర్థమవుతుంది. మనలో ప్రతి ఒక్కరు వివిధ రకాలైన వస్తువులను వాడిన తరువాత కదా చెత్త ఉత్పన్నమయేది!

మనందరి కృషి వల్ల ఉత్పన్నమయే చెత్త పరిమాణమే తగ్గితే అంతమేరకు వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ పై పడే భారము తగ్గుతుంది. దాంతో పాటు ఖర్చుకూడా తగ్గుతుంది.

**దీనికి మనమంతా ఏమేమి చెయ్యవచ్చో చూద్దాం.**

మొట్టమొదటగా మనదైనందిన కార్యకలాపాల్లో 3 ఆర్‌ల సూత్రాన్ని పాటిద్దాం అంటే Reduce, Reuse మరియు Recycle సూత్రమన్నమాట.

- రెడ్యూస్ అంటే తగ్గించు ఒక వస్తువును కొనే ముందు దాన్ని తప్పని సరిగా కొనాలా లేక వాయిదా వేయవచ్చా లేక తాత్కాలికంగా అరువుతెచ్చుకొని వాడవచ్చా అని ఆలోచించడం ద్వారా మొదటి దశలోనే వ్యర్థాల ఉత్పన్నానికి ఆస్కారము తగ్గించటం
- రీయూజ్ అంటే తిరిగి వాడటం ఏదైనా వస్తువు ఒకసారి వాడిన తరువాత పారవేయకుండా తిరిగి దాన్నే వాడటం లేదా ఇతర విధంగా వాడటం.
- రీసైకిల్ అంటే పునరుత్పత్తి చేయటం ఏదైనా వస్తువు వాడిన తరువాత ప్రస్తుత స్థితిలో దానిని వాడలేనపుడు దాన్ని రీసైక్లింగ్ సంస్థల ద్వారా కొత్త వస్తువుల తయారీకి ఉపయోగించడం.

ఇప్పుడు ఈ మూడు ఆర్‌ల సూత్రాన్ని ఎలా పాటించవచ్చు అనేదానికి కొన్ని ఉదాహరణలు చూద్దాం.

- వాడిన కాగితం రెండో వైపును కూడా వాడటం
- పేపర్ రుమాళ్ళను వాడకుండా గుడ్డ రుమాళ్ళను వాడటం
- పేపర్ కవర్లను మళ్ళీ వాడటం
- ప్యాకేజింగ్ తక్కువగా ఉన్న వస్తువులు కొనడం
- దైనందిన జీవితానికి తరచూ అవసరమైన ముఖ్యమైన వస్తువులు చిన్న చిన్న పరిమాణములో కాకుండా కొంత పెద్ద పరిమాణంలో కొనడం
- తిరిగి ఉపయోగించగల డబ్బాలలో ఉన్న పదార్థాలనే కొనటం – ఆ డబ్బాలను వివిధ ఇతర ఉపయోగాలకు వాడటం
- దీర్ఘకాలపు మన్నిక కలిగిన వస్తువులను కొనటం
- మనము కొన్న పరికరాలను, పనిముట్ల వాడకం సరిగా ఉండేటట్టు చూసుకోవడం
- మనకవసరం లేని వస్తువులను అమ్మేయటం లేదా



దానమివ్వటం

- హెూటళ్ళ నుండి తీసికొనే పార్సెల్లు ప్లాస్టిక్ బ్యాగులలో కాకుండా కనీసం పేపర్ కవర్లలో ఉండేటట్లు చూడటం
- ఆహారం వృధా అవకుండా చూడటం
- సాధ్యమైనంతవరకు సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాలకు మన స్వంత సంచినే తీసికొని వెళ్ళడం. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను తిరస్కరించడం
- మన అవసరాల కొనుగోళ్ళలో రీసైకిల్ గావించబడిన వస్తువులను కొనడం–తద్వారా చెత్తనియంత్రణకు తోడ్పడే రీసైక్లింగ్ ప్రకియను ప్రోత్సహించినట్లవుతుంది.
- ఇంట్లో కాని, బయటగాని చెత్త నిర్ణీత డస్ట్‌బిన్ లేదా పబ్లిక్ చెత్తకుండీలలోనే వేయాలి. ఎక్కడంటే అక్కడ పారేయ కూడదు చెత్త సేకరణ సిబ్బందికి / చెత్తసేకరణ కేంద్రాలలో అందచేయాలి.
- చెత్తలోని రకాలపై అవగాహన కలిగి ఉత్పత్తి స్థానంలోనే (అంటే మన ఇళ్ళలోనే) వేరు చేసి చెత్తసేకరణ సిబ్బందికి అందచేయటం అనేది చాలా ముఖ్యమైన అంశం. అంతేకాదు చెత్తను ప్లాస్టిక్ బ్యాగులలో ఉంచి బ్యాగులను కట్టుకట్టి ఇవ్వకూడదు.

ఇవి పాటించకపోతే పారిశుధ్య సిబ్బందికి అదనపు పని కల్పించిన వారమౌతాము. మన గృహాలలో ఉత్పన్నమయ్యే చెత్తను మూడు రకాలుగా విభజించవచ్చు.

**1. తడి చెత్త –** కుళ్ళిపోయే స్వభావము కల వ్యర్థాలు ఈ కోవలోకి వస్తాయి. అందుకే వీటిని జీవశైథిల్య వ్యర్థాలు లేదా బయోడిగ్రేడబుల్ వ్యర్థాలంటాము. తడి చెత్తకు ఉదాహరణాలు – వంటింట్లో ఉత్పన్నమయే చెత్త (ఆహారము, కాయగూరలు, పండ్లు, పూలు, ఆకులు) గ్రుడ్లు, మాంసము, ఎముకలు, ఉద్యానవనంలోని జీవ సంబంధిత చెత్త ఇలాటి వాటికి సంబంధించినవి.

**2. పొడి చెత్త –** కుళ్ళిపోయే స్వభావము లేని వ్యర్థాలు లేదా కుళ్ళిపోవడానికి చాలా కాలము పట్టే వ్యర్థాలు (అంటే కొన్ని సంవత్సరాల నుండి వందలాది సంవత్సరాల వరకు) ఈ కోవలోకి వస్తాయి. వీటినే బయోడిగ్రేడబుల్ లేదా జీవశైథిల్యం కాని వ్యర్థాలంటాము. పొడి చెత్తకు ఉదాహరణాలు– అట్ట డబ్బాలు, అట్ట పేకలు కాగితాలు, ప్లాస్టిక్‌తో చేసిన వస్తువులు, ప్లాస్టిక్ బాటిల్స్, పాల కవర్లు, నూనె కవర్లు, గ్లాస్ వస్తువులు, మినరల్ వాటర్ బాటిల్స్, లోహ సంబందిత ముక్కలు, మూతలు టూత్ పేస్ట్ ట్యూబులు, టూత్ బ్రష్‌లు ఇలాంటివి.

**3. ప్రమాదకర వ్యర్థాలు –** బల్బులు, విరిగిన అద్దాలు వాడిన బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పెయింట్ డబ్బాలు గ్రీజ్ క్యాన్లు, బ్లేడులు,సూదులు, సిరంజిలు, వాడిన శ్యానిటరీ న్యాపికిన్‌లు, పిల్లల డయాపర్లు.



సాధారణంగా వివిధ రకాల వ్యర్థాలను నింపటానికి వేర్వేరు రంగులుకల డబ్బాలు / బిన్‌లను వాడటం జరుగుతుంది. అంటే

1. ఆకుపచ్చరంగు బిన్‌లో తడిచెత్త
2. నీలి రంగుబిన్‌లో పొడిచెత్త
3. ఎర్రటి రంగుబిన్‌లో ప్రమాదకరమైన చెత్త.

కొన్ని రకాల వ్యర్థాలను సంబంధిత బిన్‌లలో వేసేముందు ఈ క్రింది జాగ్రత్తలు తీసికొంటే పారిశుధ్య సిబ్బందికి ఉపయోగకారిగా ఉంటుంది.

- ప్లాస్టిక్ పాల కవర్ల లోపల కడగటం
- వాడిన శ్యానిటరీ న్యాప్‌కిన్లు, పిల్లల డయాపర్లును పేపర్ కవర్లలోకాని పేపర్‌ప్యాకింగులో గాని సరిగా ఉంచటం.

**ప్లాస్టిక్ వ్యర్థాలు –** ఇక్కడ మనం ప్లాస్టిక్ వ్యర్థాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరముంది. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం అత్యధికంగా పెరుగుతోంది. ఇది వాతావరణం పైనా ,జీవవైవిధ్యం పైనా, పశుసంపద పైనా, సముద్రజీవులపైనా, మత్స్యసంపద పైనా అధికస్థాయిలో దుష్పలితాలు చూపిస్తోంది. పరోక్షంగా మానవుల ఆరోగ్యము పైన కూడా ప్రభావము చూపిస్తోంది. కాబట్టి ప్రతి పౌరుడూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ముఖ్యంగా ప్లాస్టిక్ క్యారీబ్యాగులను ప్లాస్టిక్ మినరల్ వాటర్ బాటిల్లను దూరముంచాలి. వాటి స్థానంలో బయోడిగ్రేడబుల్ పేపర్ కవర్, గుడ్డ సంచీల వాడకం స్వంత వాటర్ బాటిళ్ళలో నీరు నింపుకోవటం లాంటి ప్రత్యామ్నాయాలను వాడాలి.

**కంపోస్టింగ్ –** వ్యర్థ నిర్వహణ కార్యక్రమాల్లో పాటించవలసిన ఒక ముఖ్యసూత్రమేమిటంటే సాధ్యమైనంతవరకు వ్యర్థ నిర్వహణ ప్రక్రియ వ్యర్థాల ఉత్పత్తి స్థానములోనే జరగటం. దీన్నే సబ్‌సిడి యారిటీ సూత్రమని వ్యవహరిస్తారు.

ఈ దృక్పధముతో చూస్తే మన గ్రామీణ ప్రాంతాలలో గృహస్థాయిలో సామాజిక స్థాయిలో మంచి పరిణామములో ఉత్పన్నమయే జీవసంబంధిత అంటే బయోడిగ్రేడబుల్ తడి చెత్తను అందరూ గృహస్థాయిలోనే కంపోస్టింగ్ పద్దతి ద్వారా నిర్వహించుకొంటే పెక్కు ప్రయోజనాలు కలుగుతాయి.

ఈ తడి చెత్త నిర్వహణకు అన్నిటికంటే అనువైన పద్ధతి కంపోస్టింగు. ఎటువంటి రసాయనాలు వాడనవసరం లేకుండా సులభముగా ఒక నిర్ణీత పద్దతి ప్రకారము ఇంట్లోనే




నిర్వహించుకోగల ఈ ప్రక్రియలో తడి చెత్త సూక్ష్మజీవుల ద్వారా శైథిల్యమై భూసారానికి అవసరమైన ఎరువుగా మారుతుంది. క్రిములను వాడి చేపట్టే కంపోస్టింగును వెర్మికంపోస్టింగ్ అని అంటారు.

- ఈ ప్రక్రియ ద్వారా ఇళ్ళలో, గ్రామాల్లో దుర్వాసనను నివారించవచ్చు.
- గ్రామాల్లో గృహస్థాయిలోను సామాజిక స్థాయిలో ఈ ప్రక్రియ నిర్వహిస్తే సంబంధిత గ్రామ పంచాయితీ పై చెత్త నిర్వహణ బాధ్యత గణనీయంగా తగ్గటమే కాకుండా చెత్త నిర్వహణా వ్యవస్థ ఖర్చు కూడా తగ్గుతుంది.

అనవసర పదార్థ సేకరణను తగ్గించటం, పదార్థాలను మరలావాడటం, రీసైకిల్ గావించటం అనే సూత్రాన్ని ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం పాటిస్తూ కంపోస్టింగుకు అనువుకాని జీవసంబంధేతర వ్యర్థాలను పద్దతి ప్రకారము వ్యర్థ నిర్వహణా కేంద్రానికి తరలించాలి. ఈనాడు పొడి చెత్తను వాడి ఇంధనాన్ని విద్యుచ్ఛక్తిని కూడా ఉత్పత్తి చేస్తున్నారు. ప్లాస్టిక్ చెత్తను రోడ్ల నిర్మాణంలో, భవన నిర్మాణంలో కూడా ఉపయోగిస్తున్నారు. వ్యర్థాల నిర్వహణకు ఒక అద్భుతమైన ఉదాహరణ స్వీడెన్ దేశం. ఈ దేశంలో ఉత్పన్నమయే చెత్తను సంపూర్ణంగా వాడి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లాంటి ఇతర ప్రయోజనాలు పొందుతోంది. అంతేకాకుండా రీసైక్లింగ్‌కు అవసరమైన చెత్తను ఇతర దేశాల నుండి కూడా దిగుమతి చేసుకొంటోంది.

మనమందరము అన్ని రకాల చెత్త ఉత్పత్తిని తగ్గిస్తూ చెత్తరహిత తెలంగాణా కోసం కృషి చేద్దాం.

**ఎ.నాగేశ్వర రావు**
విభాగ అధిపతి
నీరు మరియు పారిశుధ్య కేంద్రం,
టి.ఎస్.ఐ.ఆర్.డి

# గ్రామీణ పేదరక నిర్మూలనా సంస్థ (*SERP*) మానవాభివృద్ధి విభాగం, ప్రవర్తనలో మార్పు కొరకు చిన్న సంఘాల 2వ సమావేశము

గత రెండు దశాబ్దాలుగా నిరుపేద మరియు పేద కుటుంబాల మహిళలను సంఘటితం చేసి, పంఘాలుగా చేసి పొదుపులు, అప్పుల ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, వారి కుటుంబాల ఆదాయం పెంచడం ద్వారా గ్రామీణులు పేదరిక నిర్మూలనలో పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ప్రముఖ పాత్ర పోషించింది. పేద కుటుంబాల ఆదాయం పెరిగినప్పటికీ అట్టడుగు వర్గాలైన షెడ్యూల్డ్ కులములు, తెగలు, మహిళా ఆధారిత కుటుంబాలు మరియు వికలాంగుల కుటుంబాలు మానవాభివృద్ధి సూచికలకు ఇప్పటికీ దూరంగానే వున్నాయి. దీనికి కారణం పెరిగిన ఆధాయాలతో పాటు ఖర్చుకూడా పెరగడం. ఎక్కువ ఖర్చు అనారోగ్యముపై మరియు ఇతర వ్యసనాల కొరకు ఖర్చు చేస్తున్నారు. దీనికి కారణం గ్రామీణ మహిళలకు ఆరోగ్యం-పోషణపై సరైన అవగాహన లేకపోవడం. ఒకవేళ అవగాహన వున్నా వారి ప్రవర్తనలో మార్పు లేకపోవడం వలన ఆరోగ్యం, పోషణ విద్య, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత, మహిళలపై జరిగే వివక్షత మొదలగు అంశాలపై సరిగ్గా స్పందించకపోవడం మరియు అమలు చేయకపోవడం. ఎన్నో పథకాల ద్వారా ఆర్థిక వెసులుబాటు/ఆర్థిక వనరులను అందుబాటులోకి తెచ్చిననూ, ఇంకా పేద కుటుంబాల వారు నిజమైన మానావాభివృద్ధి సాధించలేక పోతున్నారు. అందుకే వారికి పైన తెలిపిన అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడమే కాకుండా వారి ఆలోచనా మరియు ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చి సుస్థిర మానావాభివృద్ధి లక్ష్యంగా నిర్దేశించుకొని పేదరిక నిర్మూలనా సంస్థ చిన్న సంఘాల 2వ సమావేశము అనే అంశాన్ని కొత్తగా అమలులోకి తెచ్చింది.

సంఘ సభ్యులలో ఆరోగ్యం ,పౌష్టికాహారం అసమానతల నిర్మూలన అనే అంశాలపై అవగాహన కల్పించడానికి మరియు వారి ప్రవర్తన అలవాట్లలో మార్పు కొరకు సంఘాలు, గ్రామ సంఘాల వేదికగా పేదరిక నిర్మూలనతో పాటు ఆరోగ్యవంతమైన కుటుంబాలుగా తీర్చిదిద్దుటకు పెట్టుకున్న లక్ష్యాలను సాధించడం చిన్న సంఘాల 2వ సమావేశము ముఖ్య ఉద్దేశ్యము. ప్రస్తుతం అమలులో ఉన్న నెలవారి మొదటి సమావేశాలలో కేవలం సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు అనగా పొదుపులు, అప్పులు తిరిగి చెల్లింపులు మరియు పుస్తక నిర్వాహన మొ॥ అంశాలు. దీనికి అదనంగా ప్రతీ నెల విధిగా స్వయం సహాయక సంఘాలు రెంవ సమావేశాన్ని కేవలం మానవాభివృద్ధి అంశాలైన ఆరోగ్యం, పౌష్టికాహారం, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య మరియు జెండర్ విషయాలపై చర్చించాలి. ఇందుకు 18 వివిధ రకాల చర్చించే అంశాలను నిర్ణయించి



ప్రతీ నెల ఒక అంశంపై చర్చ జరిగేలా జిల్లా స్థాయి, మండల మరియు గ్రామ స్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సంఘ సభ్యుల పూర్తి భాగసామ్యం ద్వారా ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ, రాబోయే కాలంలో మంచి ఆహారపు అలవాట్లు సామాజిక ప్రవర్తనలో మార్పు ద్వారా సమాజంలో మంచి మార్పు తేవడం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని ఈ చిన్న సంఘాల 2వ సమావేశాల ప్రయత్నం.



**చిన్న సంఘము 2వ సమావేశములో సభ్యులతో చర్చించు వివిధ శిక్షణ పద్ధతులు :-**

ఆటలు, పాటలు, లఘు చిత్రాల ప్రదర్శన, క్విజ్, ప్రదర్శనలు రోల్‌ప్లే, నాటకాలు, పోస్టర్స్, స్టిక్కర్స్ మొదలగున్నవి.

**చిన్న సంఘము 2వ సమావేశము చర్చించవలసిన అంశాలు**

**పౌష్టికాహారము :**

1. జీవనోపాధులకు పౌష్టికాహారము మరియు పరిశుభ్రతకు గల సంబంధము
2. సమతుల ఆహారం (ఆరోగ్యలక్ష్మి)
3. పోషకాలు నష్టపోకుండా వంట చేయు విధానము
4. ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యత




5. కిచెన్, గార్డెన్ (పెరటి తోటలు)

**ఆరోగ్యము :**

6. తల్లి బిడ్డల సంరక్షణ
7. కాన్పు ప్రణాళిక
8. మొట్ట మొదటి 1000 రోజులు ఆవశ్యకత
9. టీకాలు
10. కుటుంబ నియంత్రణ
11. రక్తహీనత

**పారిశుధ్యము :**

12. ఘన పదార్థాల నిర్వాహణ
13. వ్యక్తి గత పరిశుభ్రత మరియు రుతుస్రావము
14. చేతులు కడుక్కోవడము

**లింగ వివక్షత :**

15. లింగ వివక్షత – సమాజంలో ఉన్న కట్టుబాట్లు
16. అందరికి విద్య – ఆడపిల్లల విద్య
17. జెండర్ – న్యాయ సలహాలు
18. వల్నరబిలిటిని తగ్గించడము (వికలాంగులు, అనాధలు, వితంతువులు, ఒంటరి స్త్రీలు)

**మానవాభివృద్ధి విభాగం, అండగా ఉన్న జెండర్ :-**

నేను కంసాలి సుజాత, భర్త సంతోష్ చారి. వయస్సు 28 సంవత్సరాలు, గ్రామము జోగిపేట్, మండలము ఆందోల్, మెదక్ జిల్లా 2006లో సాంప్రదాయబద్దంగా పెద్దల సమక్షంలో ఆడంబరంగా మా వివాహం జరిగింది. మాకు ఒక కుమారుడు (9 సంవత్సరాలు), ఒక కూతురు (7 సంవత్సరాలు) ఉన్నారు. మాది ఉమ్మడి కుటుంబం మా అత్తగారి ఇంటిలో నలుగురు అన్నదమ్ములలో నా భర్త చిన్నవాడు. మా వివాహం జరిగిన 6 నెలల వరకు అందరము కలిసి మెలసి సంతోషంగానే ఉన్నాము. ఆ తరువాత తరచుగా మా కుటుంబంలో అత్త బావలతో గొడవలు జరిగేవి. గొడవులు భరించలేక మేము వేరే కాపురము పెట్టినాము. కష్టపడి స్వతంగా ఇల్లు కట్టుకున్నాము. మా పిల్లలను మంచిగా చదివిస్తూ చాలా సంతోషంగా ఉన్నాము. 2012 డిసెంబర్ నెలలో నా భర్తకు రోడ్డు ప్రమాదము జరిగింది. ఎంతో కష్టపడి ఖర్చులను లెక్కచేయక హాస్పిటల్‌లో చికిత్స చేయించాను. మేము హాస్పిటల్‌లో ఉన్నప్పుడు మా ముగ్గురు



బావలు, అత్తగారు, మామగార్లు వచ్చారు. హాస్పటల్ కోసం డబ్బులు తీసుకొస్తామని మా ఇంటి తాళంచెవి ఇవ్వమని అడిగి తీసుకెళ్లారు. కొన్ని రోజుల తరువాత నా భర్త చికిత్స పొందుతూ మరణించారు. అనంతరము నా కుటుంబము మళ్లి కష్టాల్లో పడింది. నా భర్త మరణించిన తరువాత చూడగా నా బంగారు నగలు 15 తులాలు, నా ఇంటి పట్టా కాగితాలు. ప్లాట్‌కాగితాలు మా ఇంట్లో లేవు. మా అత్త మామలు, బావలు తీసుకెళ్లినారు. మా బంగారు నగలు, ఇంటి కాగితాలు ఇవ్వండి అని ఇడిగితే మా వద్ద లేవని అన్నారు. నేను గట్టిగా ఇడిగితే మా వద్ద ఏమీ లేవు నీవు ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరించారు. నన్ను మానసికంగా, శరీరకంగా చాలా భాదలు పెట్టారు. నా భర్త హాస్పిటల్ నందు ఉన్నప్పుడు కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు. కాని ఖర్చు పెట్టినామని అందరికి చెప్పేవారు. నా పిల్లలను, నా భర్త ఉపయోగించిన మోటారు బండిని వారే తీసుకుని నన్ను వెళ్లిపొమ్మని బెదిరించారు.

ఇలాంటి సందర్భములో నేను మెదక్ జిల్లా జెండర్ మహిళా సమాఖ్య రంగారెడ్డి ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని సందర్శించినాను. నా సమస్యను తెలియజేస్తూ పిర్యాదు చేశాను. జిల్లా జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు నా సమస్యను పరిశీలించి మా చుట్టు ప్రక్కల వారికి విచారించి, మా అత్తమామలు మరియు బావలకు నోటీసు పంపి కౌన్సింగ్ కొరకు పిలిపించారు. దాదాపుగా 6 సార్లు విచారణకు పిలిచి కౌన్సిలింగ్ చేసి నా తరపున జిల్లా జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు ఉన్నారన్న విషయాన్ని తెలిపినారు. మా అత్త మామ, ముగ్గురు బావలు రాజీ పడేలాకౌన్సిలింగ్ చేసి నా 15 తులాల బంగారు నగలు, ఇంటి కాగితాలు, ప్లాటు కాగితాలు నాకు ఇప్పించినారు.



అలాగే నా భర్త పేరున వచ్చిన ఇన్స్యూరెన్స్ డబ్బుల్లో నాకు రూ. 4,00,000/- మా అత్తగారికి రూ. 4,00,000/- ఇప్పించినారు. మా ఇంటిని నా కుమారుని పేరున మరియు మా ఇంటి స్థలంను నా కూతురు పేరున రాయించి ఇచ్చినారు. నేను వేరే ఎక్కడ వెళ్ళినానాకు న్యాయం జరిగేది కాదు. నాకు తక్కువ సమయంలో నా సమస్యను ఉచితంగా పరిష్కరించినారు. అలాగే నాకు వితంతు పించను కూడా మంజూరు అయ్యేలా చేసినారు.

మెదక్ జిల్లా మహిళా సంఘాలు/సమాఖ్యల ద్వారా ఉచిత కౌన్సిలింగ్ సెంటర్లు పెట్టి జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు ఆపదలో ఉన్న నా లాంటి బాధితులకి ఉచితంగా సేవలు అందిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నాను. సమాజంలో అనేక మంది మహిళలకు జెండర్ కార్యక్రమాలు/సోషల్ యాక్షన్ కమిటీ సేవలు ఎంతో అవసరమని భావిస్తున్నాను.

## సభ్యురాలి వ్యక్తిగత సమగ్ర సమాచారము :-

జిల్లా :- సిద్దిపేట
మండలం :- కొండపాక
గ్రామం :- లకుడారం

- సభ్యురాలి పూర్తి పేరు :- మంకని బాలామణి
- భర్త పేరు :- మంకని నర్సయ్య
- వయస్సు :- 50 సం,, రాలు
- చదువు :- లేదు (సంతకం వచ్చు)
- కులం :- ఎస్.సి
- వృత్తి :- వ్యవసాయము
- పిల్లలు :- ' 4 '

**♦ స్వయం సహాయక సంఘ సమాచారము**

స్వయం సహాయక సంఘం పేరు :- సాయి బాబా
సంఘ స్థాపితం :- 06/05/2000
బ్యాంకు అకౌంట్ నెం :- 1077421739
బ్యాంకు :- ఏ.పి.జి.వి.బి. కుకునూర్ పల్లి

- ♦ లకుడారం గ్రామం లోని మొదటి గ్రామ సంఘం లో గల సుగుణ స్వయం సహాయక సంఘములో మంకని బాలామణి 2000 సం. నుండి కొనసాగుచున్నారు.
- ♦ మా గ్రూప్‌లో ప్రతి సభ్యురాలు నెలకు 100/- రూపాయలు చొప్పున పొదుపు చేయటం జరుగుతుంది.
- ♦ ప్రస్తుతం నేను సంఘములో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు తప్పనిసరి పొదుపులు రెగ్యులర్‌గా పొదుపు చేస్తున్నాను.
- ♦ నేను చిన్న సంఘం అంతర్గత అప్పులతో పాటు, గ్రామ సంఘం అప్పులు తీసుకుంటున్నాను మరియు బ్యాంకు లింకేజి ద్వారా మంజూరు చేసినటువంటి లోను కూడా మా అవసరాల అనుగుణంగా తీసుకొంటున్నాను.
- ♦ చిన్న సంఘములో సభ్యురాలును కాక మునుపు నేను చిన్న, చిన్న అవసారాలకు మా భర్త నుండి డబ్బులు తీసునేది. అప్పుడు ఆయన చాలా వుసుక్కుంటూ, నాకు డబ్బులు ఇచ్చేవారు.
- ♦ కాని స్వయం సహాయక సంఘములో చేరిన తర్వాత ధైర్యం తో పాటు బలం, నమ్మకం, ఐక్యత నాలో ఆత్మస్థైర్యాన్ని పెంపోదించాయి.



- ♦ మా గ్రామములో ఎల్.పి.జి. గ్రూప్ గా ఏర్పాటు చేసుకొని మొత్తం సభ్యులము 15 మంది ఏకైమై అన్ని మేకలు ఒక దెగ్గర ఉండుటకు గ్రామములో మేకల రక్షణ కోసం మేకల షెడ్ ను నిర్మించుకోవటం జరిగింది
- ♦ మా ఎల్.పి.జి గ్రూప్ కు ఎస్.సి, ఎస్.పి లోన్ క్రింద నాకు మంజూరు అయినటువంటి రూ. 50000/- లతో గ్రూప్ తో 8 మేకలు కొనుక్కోవడం జరిగింది.
- ♦ వాటి అన్నింటికీ ఇన్సురెన్సు చేయించుకున్నాము మరియు టాగ్‌లు కూడా వేయించినాము.
- ♦ మేపు తర్వాత సాయంత్రం మేకలకు రోజు వంద గ్రాముల చొప్పున దాణ పెట్టడము ద్వారా ఎనిమిది నెలల్లోనే 22 కిలోల బరువు పెరగడం జరిగింది.
- ♦ పుట్టిన మేకల పిల్లలను కూడా అమ్మడం ద్వారా ఒక్క దాని ఖరీదు 5500/- రూ,, వరకు మాకు ధర వచ్చింది.
- ♦ కావున ఎల్.పి.జి. గ్రూప్ ద్వారా మేము ఆర్ధికంగా ఎదిగినము. మా పిల్లలను చదివించుకుంటున్నాను.
- ♦ ఈ ఎల్.పి.జి. గ్రూప్ ద్వారా మంచి పలితాలు వచ్చాయని ఆశిస్తున్నాను..
- ♦ ఎవరికీ ఎన్ని మేకలు ఉన్నాయి.
- ♦ ఇప్పటి వరకు (26) అన్ని మేకలు బాగానే ఉన్నాయి.

**- రవి పూరేటి**
జూనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటీవ్
సెర్ప్ తెలంగాణ






# పసిడి టిఫిన్ బాక్స్‌తో పాటు, ఇంకా ఏమున్నాయి మ్యూజియంలో?

**ఏడవ నిజాం మిర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ మునిమనమడు నవాబ్ నజఫ్ అలీఖాన్‌తో ఇంటర్వ్యూ**

పురానీహవేలీ, మసరత్‌మహల్‌లోని నిజాం మ్యూజియంలో చోరీ కేసును దక్షిణ మండల, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఛేదించారు. మ్యూజియంలో ఈ మధ్య కాలంలో ఇద్దరు యువకులు చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే. దీనిపై టాస్క్‌ఫోర్స్, దక్షిణ మండల పోలీసులు సంయుక్తంగా విచారణ చేపట్టి,ఇద్దరు నిందితులను అరెస్టు చేసి చోరీకి గురైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు.

**నిజాం తరువాత టిఫిన్ బాక్స్‌ని వాడింది వారే..**

ఎట్టికేలకు చోరీకి గురైన విలువైన చారిత్రక వస్తువులను రికవరీ చేసినందుకు ఏడవ నిజాం మిర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ మునిమనమడు నవాబ్ నజఫ్ అలీఖాన్ హైదరాబాద్ సిటీ పోలీసులకు కృతజ్ఞతలు చెప్పారు.

"అనేకమంది ప్రముఖులు ఇచ్చిన బహుమతులు మ్యూజియంలో ఉన్నప్పటికీ నిజాం నిత్యం వాడిన టిఫిన్ బాక్స్ మాత్రం చోరీకి గురవడం మా కుటుంబాన్ని తీవ్రమనస్తాపానికి గురి చేసింది. నిజాం మాత్రమే వాడిని ఆ టిఫిన్ బాక్స్‌ని ఆయన వారసులు ఎవరూ ఇంత వరకు వాడలేదు. కానీ నిందితులు దానిలో లంచ్, టిఫిన్, డిన్నర్ చేశారని పోలీసులు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో అసలు మ్యూజియం ఎలా ఏర్పాటయింది? దొంగలు ఎత్తుకెళ్లిన బంగారు టిఫిన్ బాక్స్,కప్పుసాసర్ తో నిజాంకు ఉన్న అనుబంధం ఏంటీ తదితర విశేషాలను, నిజాం మునిమనవడు, నవాబ్ నజఫ్ అలీఖాన్ ఇలా వివరించారు.

"మా తాతగారికి అత్యంత ప్రీతిపాత్రమైన వస్తువులు దొంగతనానికి గురిఅవ్వడం మా కుటుంబాన్ని తీవ్రంగా బాధించింది. హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ గారి నాయకత్వంలో పోలీసులు ఈ కేసును ఛేధించి, పోయిన విలువైన వస్తువులను తిరిగి స్వాధీనం చేసుకున్నందుకు ధన్యవాధాలు.

**అవన్నీ బహుమతులు**

ఏడవ నిజాం మిర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ సిల్వర్ జూబ్లీ వేడుకలు 1936లో జరిగాయి. ఆ సమయంలో పబ్లిక్ గార్డెన్‌లోని జూబ్లీహాలులో సామంతులు, నవాబులు,ఇతరదేశాల ప్రతినిధులు ఆయనకు ఎన్నో జ్ఞాపికలు, విలువైన బహుమతులను అందించారు. తనకు లభించిన బహుమతులు, కళాఖండాలు జనం చూడటం కోసం ప్రదర్శించాలని నిజాం అనుకున్నారు. ఆయన ఇష్టానికి అనుగుణంగా ప్రజలకు నిజాం పాలన, సంస్కృతి, సంప్రదాయాలు తెలిసేలా మ్యూజియం ఆవిర్భవించింది.




**రూ.కోట్ల విలువైన చారిత్రక వస్తువులు**

నిజాం మ్యూజియం చార్మినార్ సమీపంలోని పురానీహవేలిలో ఉంది. గతంలో ఇది నిజాంల ప్యాలెస్‌గా ఉండేది. అనంతరం నిజాం ట్రస్టు ఆధ్వర్యంలో 2000 ఫిబ్రవరి 18న మ్యూజియంగా మార్చారు. అక్కడ నిజాంకు చెందిన వస్తువుల విలువ సుమారు రూ.400 కోట్లు ఉండవచ్చు. పురావస్తు శాఖ నిపుణులతో అంచనా వేయిస్తే ఖచ్చితమైన సమాచారం తెలుస్తుంది.

**నిజాంకు ఇష్టమైనవి...**

మ్యూజియంలో ఉన్న ప్రతీ వస్తువుతో నిజాంకు అనుబంధం ఉంది. ఫలానా వస్తువే ఇష్టమైనది అని చెప్పడానికి లేదు. నిజాం వినియోగించిన దుస్తులతో పాటు పలురకాల సెంట్లు, పాదరక్షలు, టోపీలు, బ్యాగులు ఉన్నాయి. సిక్కులు, రోమన్ కాథలిక్కులు, ఇతర మతస్తులు నిజాంకు బహుకరించిన బంగారు, వెండి కళాఖండాలు ఉన్నాయి. నిజాంకు వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినప్పుడు బంగారు తాపీలు, డబ్బాలు బహుకరించారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల భవనం, మొజంజాహీ మార్కెట్, నాంపల్లి రైల్వేస్టేషన్, హైకోర్టు భవనం, ఉస్మానియా ఆస్పత్రి, నిలోఫర్ ఆస్పత్రి తదితర కట్టడాల నమూనాలను వెండితో తయారు చేయించి, ఆయనకు బహుమతులుగా వాటిని అందజేశారు. ఇవి సుమారు 500 వరకు ఉంటాయి.

**బంగారు టిపిన్ బాక్స్‌తో అనుబంధం (బాక్స్)**

నిజాం వ్యక్తిగతంగా వాడే, వస్తువుల్లో ప్రధానమైనది. టిఫెన్ బాక్స్, దీనిని పూర్తిగా బంగారంతో చేసి, వజ్ర వైడూర్యాలు పొందు పరిచారు. 2కిలోల బరువు ఉంటుంది. అలాగే కప్పు,సాసర్, బంగారు స్పూన్.వీటిని నిజాం నిత్యం వాడేవారు. టిఫిన్ బాక్స్‌లో ఆహారం తీసుకెళ్లేవారు.

నిత్యం నిజాం వాడిన వాటిల్లో ముఖ్యమైనది మేడమీదకు వెళ్లే లిఫ్ట్ ఒకటి. గిలకబావిపై చెక్కతో చేసిన చక్రంలా ఉండే లిఫ్టును పైకి, కిందకు వచ్చేలా తాళ్లతో లాగే మ్యానువల్ లిఫ్టును తయారు చేశారు. నిజాం ఆ లిఫ్టులో మస్రత్‌మహల్ పైఅంతస్తుకు వెళ్లి వచ్చేవారు. 150 ఏళ్లనాటి ఈ లిఫ్ట్ కూడా మ్యూజియంలో ఉంది.

నిజాం దుస్తులు భద్రపరుచుకోవడానికి టేకుతో రూపొందించిన అతిపెద్ద అల్మారా కూడా విశిష్టమనదే, ఇదివిశాలంగా ఉండి, సుమారు 140 అరలు ఉన్నాయి. నిజాం ఎక్కువగా వాడిన రోల్స్ రాయ్స్, జాగ్వర్ మార్క్ కార్‌లు ఇప్పటికీ, ఫలక్‌నుమా ప్యాలెస్ వెనుక భాగంలో ఉన్నాయి.





### ప్రజలకు దగ్గరగా

ఆ రోజుల్లో ప్రపంచ కుబేరుల్లో ఒక్కడిగా పేర్గాంచిన నిజాం సామాన్య ప్రజలకు దగ్గరగా, ఆడంబరాలకు దూరంగా కింగ్‌కోఠీలో జీవించారు. ఒక సారి నిమ్స్ ఆసుపత్రిలో రోగులను చూడడానికి వెళ్లినపుడు ఒక పేదవాడు తీవ్రమైన మోకాలి నెప్పి తో బాధపడటం గమనించాడు. దానికి ఇక్కడ చికిత్సచేసే పరికరాలు లేవని పుణేకి పంపించాలని అప్పటి డాక్టర్ రంగారెడ్డి నిజాంకి వివరించారు. వెంటనే చికిత్సకు అవరమైన ఆధునిక పరికరాలను రప్పించి పేదలకు వైద్యం అందేలా చేశారు. నిమ్స్‌ని ఒక్క రూపాయి లీజుకే ప్రభుత్వానికి అప్పచెప్పారు.

వందల ఏళ్ల క్రితం నాటి విలువైన వస్తువులు నిజాం మ్యూజియంలో ఉంటున్నాయనే విషయం అందరికీ తెలుసు.



ట్రస్ట్ నిర్వాహకులు సరైన భద్రత కల్పించక పోవడం, అంతులేని నిర్లక్ష్యం వల్ల ఈ చోరీ జరిగింది. పోలీసు కమిషనర్‌కి ఫర్యాదు చేశాం. మ్యూజియంలో అడుగు పెడితే, శిధిలావస్తలో ఉన్న చెక్కమెట్లు దర్శనమిస్తాయి...దీని బట్టే అర్ధమవుతుంది ఇక్కడి నిర్లక్ష్యం." అని ముగించారు నజఫ్ అలీఖాన్ .

### హైదరాబాద్ ఘన చరిత్రకు ఆనవాళ్లు..

ఏడో నిజాం మీర్ ఉస్మాన్‌అలీఖాన్ పాతికేళ్ల వయస్సులో 1911 ఆగస్టు 29న దక్కన్ సింహాసనాన్ని అధిష్టించారు. 1911 నుంచి 1948 సెప్టెంబరు 17 వరకు, దక్కన్ సంస్థానాన్ని ఆయన పాలించారు. 1937 నాటికి తన పాలన 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవాలు నిర్వహించినపుడు దేశ, విదేశీ రాజకీయ ప్రముఖులు, దక్కన సంస్థానంలోని జాగీర్‌దారులు, సామంతులు, అతిథులతో పాటు సాధారణ జనం హాజరయి ఆయనకు విలువైన, అరుదైన కళాఖండాలను బహుమతులుగా ఇచ్చారు. వాటినే మ్యూజియంలో ఉంచారు. హైదరాబాద్ నగర చారిత్రక ఆనవాళ్ళు ఇక్కడున్నాయి. బంగారపు పూతతో చేసిన సింహాసనం, అత్తరు కోసం అత్యద్భుతంగా చెక్కిన వెండి సీసాలు, నిజాంకు భద్రాచలం పాల్వంచరాజులు బహుకరించిన సిల్వర్ అత్తర్, మైసూర్ రాజులు ఇచ్చిన ఏనుగు దంతాలతో చేసిన చార్మినార్, ఫ్రాన్సులో తయారైన టీకప్పులు, లండన్‌లో చేసిన కాఫీసెట్, బస్రా పట్టణం అతిపెద్ద సైజులోని ముత్యంతో చేసిన వాకింగ్ స్టిక్.. ఇలా ఇక్కడ ఉన్న ప్రతీ వస్తువుకు ఏదో ఒక ప్రత్యేకత ఉంది. దక్కన్ చరిత్రను కళ్లకు కట్టినట్లు విశదీకరిస్తుంటాయి. ఈ మ్యూజియం 1750లో రెండో నిజాం.. అలీఖాన్ నిర్మించిన మస్రత్ మహల్ భవన సముదాయంలో ఉంది.

శ్యాంమోహన్



# టి.ఎస్.ఐ.ఆర్.డి లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

స్వాతంత్ర్యసమరయోధుడు, మాజీ శాసన సభ్యుడు, మాజీ మంత్రి మరియు మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 103వ జయంతి ఉత్సవాన్ని టి.ఎస్.ఐ.ఆర్.డి. సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బాపూజీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ జాయింట్ డైరెక్టర్ శ్రీ బి.నరేంద్రనాథ్ రావు గారు మాట్లాడుతూ శ్రీ బాపూజీ గారు వివిధ హోదాలలో తెలంగాణా రాష్ట్రానికి అందించిన సేవలను గుర్తుచేస్తూ వారు 1941-42 ప్రాంతంలో మహాత్మాగాంధీతో పాటు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని అలాగే నిజాం పరిపాలనకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందని, 1952 నుంచి 1969 వరకు మరియు 2008 నుంచి 2012 వరకు జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. జీవిత చరమాంకము వరకు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడటం జరిగింది.

సంస్థ పరిపాలనాధికారి శ్రీ జి. ఆంజనేయులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహోన్నత వ్యక్తులు తెలంగాణ రాష్ట్రానికి చెందడం ఎంతో గర్వకారణమని, గతంలో 2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఇటువంటి వ్యక్తులను స్మరించుకునే అవకాశం లేకపోయిందని ప్రస్తుతం కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాత్రమే తెలంగాణ ప్రాంతానికి చెందిన ఇటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకునే అవకాశం కలిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంస్థ విభాగాధిపతులు శ్రీ బి. శేషాద్రి, శ్రీ జి.జయపాల రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# పెయింటింగ్స్ అమ్మి, పల్లెల వైపు అడుగులు

శంకర్ కాటేకర్ సన్నకారు రైతు. వర్షాధారం మీద పత్తి పండిస్తున్నాడు. సకాలంలో వానలు లేక పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేది కాదు. అలాంటి సమయంలో సర్కారు ఆ ప్రాంతంలో కొన్ని బావులు మంజూరు చేసింది. అలా శంకర్ పొలంలో కూడా ఒకబావిని తవ్వితే, అతడి అదృష్టం బాగుండి పది అడుగులకే నీళ్లు పడ్డాయి. అలా రెండేళ్లు సాగునీరుకి లోటు లేకుండా సాగు చేసుకోసాగాడు. ఆ తరువాత బావి ఎండి పోయి, మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. మరి కొంచెం తవ్వితే నీరొస్తుందని అధికారుల చుట్టూ తిరిగాడు. వారు పట్టించుకొలేదు. అంతకు మించి తవ్వడానికి రూల్స్ ఒప్పుకోవన్నారు. తెలిసిన బంధువుల దగ్గర అప్పులు చేసి 10 అడుగుల వరకు తవ్వాడు కానీ నీళ్లు పడలేదు, పంటలు పండక నష్టం వచ్చింది. అప్పులిచ్చిన వారు వెంట పడ్డారు. అవమానాలు తట్టుకోలేక ఆత్మహత్యచేసుకున్నాడు. కొంతకాలానికి, నష్ట పరిహారంగా, మహారాష్ట్ర ప్రభుత్వం తొలివిడతగా నలభైవేలను ఆ రైతు భార్య అంజన చేతిలో పెట్టింది. ఆ డబ్బుతో ఆమె బావిని బాగుచేసుకొని సాగు చేస్తోంది.

'ఆ నలభై వేలను సర్కారు ముందే ఇస్తే బావిబాగుపడేది,నా భర్త దక్కేవాడు కదా?' అని అమాయకంగా అడుగుతుంది అంజన.

ఇలాంటి కథనాలతో మొదలవుతుంది ' విడోస్ ఆఫ్ విదర్భ' అనేపుస్తకం. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలోని రైతు కుటుంబాల జీవన చిత్రం ఇది.

స్వతంత్రపరిశోధకురాలు, రచయిత్రి నీలిమ దీనిని రాసింది. విదర్భకు తెలంగాణకు మధ్య కేవలం సరిహద్దు రేఖ తప్ప రైతుల సమస్యలు మామూలే. తెలంగాణలో సాగు సమస్యలు, రైతుల స్థితిగతుల మీద అధ్యయనం చేయడానికి హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆమె చెప్పిన విశేషాలు...

**రైతన్నల వైపు దృష్టి..**

“ దేశానికి అన్నం పెట్టే రైతు బలవంతంగా ప్రాణం తీసుకునే దాకా వెళ్లాడంటే ఎంత దారుణమైన పరిస్థితులున్నట్టు! అలాంటి వారి కోసం విధానాలు రూపొందించే ప్రభుత్వ యంత్రాంగానికి అసలు కారణాలు తెలుసా? ఆత్మహత్యల వెనుకున్న వాస్తవా లేంటీ?

ఇలాంటివే మీడియాలో బ్యానర్లు గా రావాలి. వీటి గురించి ప్రత్యేక కథనాలు రావాలి. కానీ వాస్తవం దీనికి విరుద్ధంగా ఉంది. ఇలాంటి నిజాన్ని రాయాలంటే పత్రికల పాలసీకి భిన్నంగా



నడవాలి. అందుకే పనిచేస్తున్న మీడియాసంస్థకు రాజీనామా చేయాలనుకున్నాను. కానీ ఉద్యోగం మానేసి, పూర్తిగా రైతుల ఆత్మహత్యల రీసెర్చ్ చేయాలంటే, మరో ఆదాయ మార్గం కావాలి, అందుకే కుంచె పట్టాను."

**పెయింటింగ్స్ ఆదాయంతో పరిశోధన..**

నీలిమ తైలవర్ణ సొగసు తెలిసిన చిత్రకారిణి. ఉపనిషత్‌ల చెప్పే సారాన్ని ఆమె వర్ణ చిత్రాల్లో అద్భుతంగా చూపిస్తారు. 'దేశవిదేశాల్లో పెయింటింగ్ ఎగ్జిబిషన్స్ పెట్టుంటాను. చాలా మంది వాటిని కొంటారు. నా రీసెర్చ్‌ల కోసం ఖర్చుపెట్టడానికి అలా వచ్చిన ఆదాయం ఉపయోగించుకోవాలని డిసైడ్ అయ్యాను. దీనికి ముందు మన దేశ వ్యవసాయ సమస్యలు, నష్టాలు మీద వచ్చిన పుస్తకాలు, పరిశోధనలన్నిటినీ చదివి అవగాహన పెంచుకున్నాను. రీసర్చ్‌నంతా పాఠంలా, గణాంకాలతో చెబితే ప్రజలకు అర్థం కాదు. అందుకే, వాటిని కథలుగా, నవలల రూపంలో మలిచాను. అలా రాసిన తొలి పుస్తకం "రివర్‌స్టోన్స్". రైతుల ఆత్మహత్యలను, వ్యవసాయాన్ని ప్రభుత్వ పాలసీలు ఎంత నిర్లక్ష్యం చేశాయో ఈ పుస్తకంలో చెప్పాను.

"నా రెండవ పుస్తకం "డెత్ ఆఫ్ ఎ మనీలెండర్" 2009లో వచ్చింది. పల్లెల్లో పేదరికాన్ని పట్టించుకోకుండా వదిలేసిన మెయిన్ స్ట్రీం జర్నలిజం మీద రాసిన పుస్తకమది. మూడో పుస్తకం "షూస్ ఆఫ్ ది డెడ్" పల్లెల్లో, నగరంలోని యువతరం మధ్య ఉండే వ్యత్యాసాన్ని. దానికి కారణమైన వ్యవస్థకు దర్పణం పట్టే ప్రయత్నం చేశాను."

" అప్పుల బాధలు, బాధ్యతలను వదిలేసి ఆత్మహత్యతో రైతులు సాంత్వన పొందితే వాటన్నిటినీ నెరవేరుస్తున్నది చనిపోయిన రైతుల భార్యలు, తల్లులే. రైతు చేసిన అప్పులు తీర్చి, పిల్లలకు చదువులు చెప్పించి, పెళ్లిళ్లు చేసి జీవనాన్ని వెళ్లదీస్తున్నారు. అలాంటి వాళ్ల బతుకు పోరాటాన్ని కేస్‌స్టడీస్‌గా మలిచి ఇటీవల "విడోస్ ఆఫ్ విదర్భ"గా పుస్తకం రాశాను. ఇది రాయడానికి నాలుగేళ్లు పట్టింది. ముందు వంద కేస్‌స్టడీస్ తీసుకున్నా, అందులోంచి పద్దెనిమిది ఎంచుకొన్నాను. ఆ పద్దెనిమిది మంది మహిళల బతుకుల్లో వైవిధ్యం ఉంది. ఒక్కొక్కరూ ఒక్కోరకంగా జీవితాన్ని లీడ్ చేస్తు, ఎక్కడా ఆత్మగౌరవాన్ని కోల్పోకుండా ధైర్యంగా నిలబడ్డారు. వాళ్లను చూస్తే.. వాళ్ల కథలు వింటే చాలా స్ఫూర్తివంతంగా ఉంటుంది. వాళ్లకున్నంత ఆత్మవిశ్వాసం నగరాల్లో ఉద్యోగాలు చేసే ఆధునిక స్త్రీలకు కూడా ఉండదని పిస్తుంది. అతి సామాన్య స్త్రీలు. వారికి చదువు లేదు.. బయటి ప్రపంచం తెలియదు. ఆర్థిక అండలేని వాళ్లు. అయినా వాళ్లు జీవతాన్ని నెట్టుకొస్తున్నారు. వాళ్ల భర్తలు లాగే వారు కూడా బలవన్మరణాలు పాలైతే వారి బిడ్డల పరిస్థితేంటి ?" అంటూ తన 'విడోస్ ఆఫ్ విదర్భ' లోని అంశాలను వివరించింది నీలిమ.

**విదర్భ ప్రాంతాన్నే ఎందుకు ఎంచుకున్నారు ?**

"దేశవ్యాప్తంగా గత రెండు దశాబ్దాలలో 3లక్షలకు

పైగా రైతులు ఆత్మహత్యలు జరిగాయి. వీటిలో మహారాష్ట్రలోనే అరవై వేలకు పైగా జరిగాయి. విదర్భ ప్రాంతంలో ఎక్కువ జరిగాయి. అందుకే నా పరిశోధన ఇక్కడ నుండి మొదలు పెట్టాను." అంటారామె.

" రైతుల ఆత్మహత్యల ప్రభావం పరోక్షంగా కొన్ని తరాల మీద ఉంటుంది. అమరావతి జిల్లా, అష్టగావ్ లో జ్యోతి బంబర్ ఒక రైతు భార్య. 2007లో ఆమె భర్త వ్యవసాయం కోసం అప్పులు చేసి,పంట నష్టం రావడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. జ్యోతి తమకుపొలాన్ని పండించే స్తోమతు లేక రైతుకూలీగా మారింది. ఆమెకి ముగ్గురు పిల్లలు. వారిని పెంచలేక ఒక బిడ్డను బంధువుల దగ్గర ఉంచింది. ఆ కుర్రాడు దాదాపు అక్కడ వెట్టి చాకిరీ చేస్తూ, చదువుకుంటున్నాడు. అప్యాయంగా చూసుకున్న తండ్రి లేని లోటు ఆ బిడ్డ పై తీవ్ర మానసిక ప్రభావం చూపింది. ఎపుడు కలిసినా ఆ కుర్రాడు తీవ్ర వేదనలో , తన తండ్రిలా రైతుగా మార కూడదని అనుకుంటాడు." ఒక రైతు ఆత్మహత్య ఒక తరం పై ఎలాంటి ప్రభావం చూపిస్తోందో ఈ రైతుబిడ్డ కథనం లో చెప్పారు నీలిమ.

**ఆదిలాబాద్ నుండి అధ్యయనం**

ప్రస్తుతం తెలంగాణ రైతు సమస్యలు, వలసల గురించీ, చేనేత కార్మికుల అవస్థలు, అధ్యయనం చేయడానికి సిద్ధపడుతున్నారు నీలిమ.

"తెలంగాణలోనూ రైతుల ఆత్మహత్యలు భయం కలిగిస్తున్నాయి. ఈ సమస్యలను సర్కారీ కోణం నుండి చూస్తే ఒకలా, స్వతంత్రపరిశోధక రాలిగా చూస్తే మరోలా కనిపిస్తాయి. నేను ఎవరి ఫండింగ్‌తో పరిశోధన చేయడం లేదు కాబట్టి నిజాలు రికార్డు చేస్తాను. క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకున్నపుడే, అసలు వాస్తవాలు తెలుస్తాయి. కొన్ని సమస్యలతో రైతు ఆత్మహత్య చేసుకోవచ్చు. కానీ భర్తను కోల్పోయిన ఆ భార్య వంద సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఆమె పేరున భూమి ఉండదు. బ్యాంకులు ఆమెకు రుణాలివ్వవు, విత్తనాలు, ఎరువుల కోసం వెతుక్కోవాలి. వ్యవసాయంలో భర్తకు ఉన్న అనుభవం ఆమెకు ఉండదు, ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటూ ఎలా జీవనాన్నిసాగిస్తుంది? అనే దిశగా నా పరిశోధన సాగుతుంది. ముందుగా ఆదిలాబాద్ జిల్లా నుండి మొదలు పెడతాను." అంది, కోట నీలిమ.

"వందకు పైగా గ్రామాలు తిరిగి, రైతుల భార్యలను కలిశాక తెలుసుకున్న అంశాలివి.

1, భర్త చేసిన తప్పులు తాము చేయకుండా వ్యవసాయంలో జాగ్రత్తలు తీసుకుంటు,. సాగు పై ఆదాయాన్ని అప్పులు మింగేయకుండా చూసుకుంటున్నారు.

2, ఒక పేదరైతు ఆత్మహత్య వరకు వెళ్తున్నాడంటే ఎంత బలమైన కారణాలు ఉంటాయో తెలిసింది.

3, ఈ రోజు ఒక ముద్ద నోట్లో పెట్టుకుంటూ, రేపటి తిండి కోసం ఆలోచించే రైతుల జీవితం అర్ధం చేసుకోవాలంటే క్షేత్ర పర్యటనలోనే తెలుస్తుంది.

4, కష్టపడి పంటపండించే రైతుకు ఆత్మగౌరవం ఉంటుంది. అప్పుఇచ్చిన వాడు గట్టిగా అడిగితే తట్టుకోలేడు. ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి, వేరే చోటుకు పారిపోవాలని అనుకోరు. భూమిని నమ్ముకొని బతుకుతాడు, ఎందుకంటే రైతంటే నమ్మకం, రైతంటే నిజాయితీ... " అని ముగించారు నీలిమ.

కె. మాలతి.







# తెలంగాణ పల్లెల్లో 'ప్రాజెక్ట్ రెక్కలు'

గ్రామీణ ప్రాంతాల్లో సరైన సమయంలో వైద్య సహాయం అందక ఎంతోమంది గ్రామీణులు చనిపోతూ వుంటారు. ఇలాంటి మరణాలు మనల్ని ఆలోచనలో పడేస్తూ వుంటాయి. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ని ఇలాగే ఒక గర్భిణి మరణం ఆలోచనలో పడవేసింది. వికారాబాద్ జిల్లాలోని ఒక గ్రామంలో ఓ నిండు గర్భిణికి సమయానికి వైద్య సేవ అందకపోవడంతో మరణించింది. ఆమె మరణం కలెక్టర్ గారిని కదిలించింది. సరైన సమయానికి ఏఎన్ఎం (ఆక్సిలరీ నర్స్ మిడ్ వైఫరీ) సేవలు ఆమెకు అందినట్టయితే ఆ మరణం సంభవించేది కాదు. అయితే ఏఎన్ఎం కార్యకర్తలు పలు గ్రామాలకు వెళ్ళి వైద్య సేవలు అందించడానికి వాహన సదుపాయం లేని పరిస్థితి. రహదారులు వున్న గ్రామాలతోపాటు, రహదారులు లేని గ్రామాలకు వెళ్ళాలన్నా ఏఎన్ఎం కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రతి ఆరోగ్య సబ్ సెంటర్, ఏఎన్ఎం కార్యకర్తలు ఐదు వేల మందికి వైద్య సేవలు అందించాలి. ప్రతిరోజూ పదిహేను కిలోమీటర్లకు పైగా పర్యటించాలి. దీని కోసం వీరు బస్సులు లేదా షేర్ ఆటోల మీద ఆధారపడాల్సిన పరిస్థితి. ఏఎన్ఎం కార్యకర్తలకు సరైన వాహన సదుపాయం లేకపోవడం వల్ల గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్య సదుపాయాలు అందడం లేదని గతంలో వికారాబాద్ జిల్లా పాలనాధికారిగా పని చేసిన దివ్యా దేవరాజన్ గ్రహించారు. (ఇపుడామె ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్) ఇతర అధికారులతో చర్చించి ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని కనుక్కొన్నారు.

**సకాలంలో వైద్య సేవలు**

ఆ ఆలోచనే "ప్రాజెక్టు రెక్కలు" ఏఎన్ఎంలకు వాహనాలు అందించడం, వైద్య సేవలను గ్రామీణులకు చేరువ చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 'ప్రాజెక్టు రెక్కలు' పథకంలో భాగంగా మొదట మోటర్ సైకిల్ నడపటం వచ్చిన పదిమందికి వాహనాలు అందించారు. ఆ వాహనాల మీద ఏఎన్ఎంలు సులభంగా గ్రామాలకు చేరుకుంటూ వుండటంతో గ్రామీణులకు వైద్య సేవలు అందించడం సులభమైంది.

ఈ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు రావడంతో కలెక్టర్ గారు మరో ముందడుగు వేశారు. వికారాబాద్ జిల్లా తొలి వార్షికోత్సవంలో డ్రైవింగ్ లైసెన్స్ వున్న 101 మంది ఏఎన్ఎంలకు మోటర్ బైక్‌లు అందించారు. వీటిలో వాక్సినేషన్ కిట్లూ, ఇతర సామాగ్రి పెట్టుకునే సదుపాయం కూడా కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత కలెక్టర్ సయ్యద్ ఒమర్ జలీల్ కొనసాగిస్తున్నారు.

**తక్కువ ధరకు వాహనాలు**

ఏఎన్ఎంలకు మోటర్ సైకిళ్ళు చాలా తక్కువ ధరకే లభించే అవకాశం కలిగింది. కలెక్టర్ నిధుల నుంచి ఒక్కో వాహనానికి పదివేల రూపాయలు అందించారు. ప్రజారోగ్య శాఖ కూడా మరో పదివేల రూపాయలను అందించడానికి ముందుకు వచ్చింది. వాహనాలు సరఫరా చేస్తున్న సంస్థ



వాహనం ధరలో ఐదు వేల రూపాయలు తగ్గించడానికి అంగీకరించింది. దాంతో ప్రతి ఏఎన్ఎంకి వాహనం ధరలో పాతిక వేల రూపాయల వరకూ తగ్గింది. మిగతా మొత్తాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రుణంగా అందించడంతో ఏఎన్ఎంలకు వాహనాలు అందడం చాలా సులభమైంది. వికారాబాద్ జిల్లాలో విజయం సాధించిన ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే మెదక్, యాదాద్రి, భువనగిరి, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు ఈ పథకాన్ని పరిశీలించి, వారి జిల్లాల్లోనూ అమలు చేయాలన్న ఆసక్తిని వ్యక్తం చేశారు.

ఏఎన్ఎంల స్పందన

**1, పల్లె ప్రజలకు సేవ**

"మారు మూల పల్లెలకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం ఉండదు. కాలినడకన వెళ్లాల్సి వచ్చేది,ఇలాంటి పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్య సేవలు అందించ లేక పోయేవాళ్లం. ఇపుడు కలెక్టర్ గారు మాకు వాహన సౌకర్యం కల్పించడం వల్ల ఎక్కువ గ్రామాలు కవర్ చేయగలుగుతున్నాం. తక్కువ ధరకే బైకులు ఇవ్వడం వల్ల మారు ఆర్థికంగా భారం అనిపించ లేదు." షబానా. శివారెడ్డి పేట.

**1, రోజుకు మూడు గ్రామాలు**

"గతంలో గ్రామాలకు చేరుకోవాలంటే ఆటోల మీద,బస్సుల మీద ఆధారపడేవారం. చాలా సమయం వృధా అయ్యేది. మాకు ప్రభుత్వం బైకులు ఇవ్వడం వల్ల సకాలంలో మారు మూల గ్రామాలకు చేరుకొని సేవలు అందిస్తున్నాం. రోజుకు రెండు మూడు గ్రామాలు తిరిగే అవకాశం కలిగింది. అందరం ఎలాంటి సమస్యలు లేకుండా విధులు నిర్వర్తిస్తున్నాం.' రాజకుమారి,గన్నారం(రెడ్ వెహికల్)

కుసుమ పూర్ణిమ







# టి.ఎస్.ఐ.ఆర్.డి లో మహాత్మగాంధీ జన్మదిన వేడుకలు

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఐ.ఆర్.డి) లో మహాత్మ గాంధీ 149వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. టి.ఎస్.ఐ.ఆర్.డి ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్ వారు మాట్లాడుతూ గాంధీజీ దేశానికి చేసిన సేవ గురించి మరియు గాంధీజీ ఆశయాల గురించి మనం మన పిల్లలకు మరియు రాబోయే తరాల వారికి తెలియజేయాన్నారు. పరిశుభ్రతకు గాంధీజీ ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇచ్చేవారని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని సంపూర్ణంగా అమలు చేయడం ద్వారా గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. అదే విధంగా టి.ఎస్.ఐ.ఆర్.డి తలపెట్టిన ప్లాస్టిక్ నిషేదం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని, మనం పని చేస్తున్న కార్యలయాన్ని, ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మంచి ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య పనిచేయుటకు వీలు కల్పించుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా సంపూర్ణ పారిశుధ్యం సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు గాంధీజీని ఆదర్శంగా తీసుకుని పని చేయాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమానంతటికీ టి.ఎస్.ఐ.ఆర్.డి జాయింట్ డైరెక్టర్ శ్రీ బి. నరేంద్రనాథ్ రావు అధ్యక్షత వహించగా పరిపాలనాధికారి శ్రీ జి.ఆంజనేయులు సెంటర్ హెడ్స్, శ్రీ బి.శేషాద్రి, శ్రీ కె.యాదయ్య, శ్రీ ఎస్. రామకృష్ణ, శ్రీ ఎ.నాగేశ్వరరావుతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఇతర ఔట్ సోర్సింగ్ సిబ్బంది పిల్లలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు




**ఈ–నామ్ :–**

రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాసాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 2016 ఏప్రిల్14న ప్రధాని నారేంద్రమోడి రైతుల కోసం ఈ–నామ్ పేరిట జాతీయ వ్యవసాయ మార్కెట్‌ను ఈ–ట్రేడింగ్ ప్లాట్‌ఫారం మీదకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ 8 రాష్ట్రాల్లో ప్రాథమికంగా 21 మండలాలను ఏర్పాటు చేసి ఈ మండలాల్లో గోధుమాలు, గింజధాన్యాలు, నూనె గింజలు బంగాళదుంపలు, ఉల్లిపాయలు మసాల దానుసులతో పాటు 25 పంటలకు సంబంధించిన క్రయవిక్రయాలు జరుగుతాయి. ఇందుకోసం హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, రాజస్థాన్ ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మొదలగు రాష్ట్రాలు ఎంపిక చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళిక ప్రకారం మరోకొన్ని మండలాలను ప్రారంభించాని యోచిస్తుంది. ప్రభుత్వం ఈ పథకం ముఖ్యంగా రైతులకు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఈ ప్లాట్‌ఫారంలు ఎంతో పారదర్శకంగా ఉండటంతో పాటు తగిన భద్రత కలిగిస్తుంది. అలాగే రైతులు తమ ఉత్పత్తులు గరిష్ట ధరలకు విక్రయించుకునేందుకు అవకాశం ఉంది. ఈ పథకాన్ని ఆన్‌లైన్ పోర్టల్ మాధ్యమంలో త్వరలో నిర్వహించనున్నారు. ప్రతి దానికి వివిధ రాష్ట్రాల్లో మండలాలను అనుసంధానం చేయనున్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉచితంగా అన్ని రాష్ట్రాలకు అందజేసున్నారు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాలకు రైతులు వారంలోని ఏడు రోజుల్లో 24 గంటలు పనిచేసే హెల్ప్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చు.

**శ్యామ్‌ప్రసాద్ రూర్బన్ మిషన్ :–**

ప్రధాన మంత్రి నరేంద్రమోడి 2016 ఫిబ్రవరి 21వ తేదిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నేషనల్ మిషన్‌ను ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నంద్‌గావ్ జిల్లా కురుబిత్ గ్రామంలో ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పట్టణాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేస్తున్నట్లు నల్లెలను




స్మార్ట్ విలేజిలుగా అభివృద్ధి చేయడం తద్వారా పల్లెల నుంచి వలసలు నిరోధించడం రూర్బన్ మిషన్ వల్ల దేశంలో ఆకర్షనీయమైన గ్రామాలు ఏర్పడుతాయి. ఈ పథకం క్రింద చేపట్టే కస్టర్స్ కార్యకలాపాలకు కేంద్రాలవుతాయి. ఈ పథకం గ్రామీణ జీవనశైలిని మెరుగుపరుస్తుంది. ఈ పథకం క్రింద వచ్చే మూడేళ్ళలో దేశంలో 300 గ్రామాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం వల్ల గ్రామంలో మెరుగైన సదుపాయాలు లభిస్తాయి.. ఉపాధి దొరుకుతుంది.

**ఫార్మాజన్ సముధాన్ పథకం :–**

ఔషధరంగంలో మందుల కొనుగోలు ధరల విషయం లో వినియోగదారులు ఎదురుకొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించడం కోసం కేంద్రప్రభుత్వం ఈ ఫార్మాజన్ సముధాన్ పథకాన్ని కేంద్ర రసాయన ఎరువుల శాఖ 2015 మార్చి 12న ప్రారంభింమచి మందుల ధరలు వాటి లభ్యతలకు సంబం



ధించిన వినియోగదారుల ఆన్‌లైన్ ద్వారా పిర్యాదు చేయడం ఈ పథకం యొక్క విధానం కేంద్ర ప్రభుత్వానికి చెందిన నేషనల్ ఫార్మాసిటికల్ ప్రెసింగ్ అథారిటీ (జాతీయ ఔషధ ధరల సంస్థ

ఎన్‌పిపిఏ) ఈ పథకాన్ని రూపొంధించింది. ఔషధ ధరలు నియంత్రణ ఉత్తర్వు-2013 క్రింద ఈ పథకాన్ని అమలు చేస్తున్న వినియోగదారుల ప్రయోజనాలు పరిరక్షణకు ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. మందులను అధిక ధరలకు అమ్మడం, కొన్ని మందులు దొరకకపోవడం కొన్నింటి కొరత ఏర్పడును. ఎన్‌పిపిఏ అనుమతి లేకుండా కొత్త మందులను, అడిగిన మందులను ఇవ్వడానికి దుకాణదారులు సరైనకారణం చెప్పకుండా నిరాకరించడం వంటి సమస్యలు వచ్చినప్పుడు వినియోగ దారులు ఈ పథకం ఆన్‌లైన్‌లో ఎన్‌పిపిఏకు పిర్యాదు చేయవచ్చు ఫిర్యాదు అందిన 48 గంటలలోపు, ఎన్‌పిపిఏ ఫిర్యాతుపై అగిన చర్య తీసుకుంటుంది. ఈ పథకం ముఖ్యంగా కృత్రిమ ఔషధాల మందులు అధిక ధరలకు అమ్మడం వంటి విధానాల నివారణకు సహాయపడుతుంది.

## మిషన్ ఇంద్రధనుష్ :

మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం ద్వారా రెండేళ్ళలోపు చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు 7 రకాల వ్యాధులు నుండి రక్షణ




కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చుక్కల మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. కోరింత దగ్గు, ధనుర్వాతం, పోలాయో, క్షయ, తట్టు, హైపటైటిస్ బి లాంటి ప్రాణాంతక వ్యాధులపై టీకాలు సమరానికి ఇంద్రధనుష్ పేరుతో నామకరణం చేసింది. ఈ పథకం ద్వారా 2014 నుంచి 2019 నాటికి టీకాలు పొందుతున్న బాలల శాతాన్ని 65 శాతం నుండి 90 శాతానికి పెంచడంతో పాటు శిశు మరణాలను మూడింతంలో రెండింటికి తగ్గించాలన్న లక్ష్యంగా ఈ కార్యక్రమం ద్వారా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## నయిరోషిణి :

ముస్లిం మైనారిటీ మహిళలకు సాధికారత కల్పించడం లక్ష్యంగా నయిరోషిణి పథకం కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. భారతదేశంలో మైనారిటీల్లో ముస్లింలదే మెజారిటీ దేశంలో దాదాపు 13.88 కోట్ల మంది ముస్లింలు వున్నారు. ఈ పథకం ద్వారా ముస్లిం మహిళలకు ఆరోగ్యం, ప్రభుత్వ



కార్యకలాపాలు, బ్యాంకులు వంటి ఆర్థిక కార్యకలాపాలు పట్ల అవగాహన కల్పించడం, రాజకీయ రంగంలో మెలుకువలు నేర్పించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొదించడం తద్వారా వారికి సాధికారత కల్పించడం ఈ పథకం క్రింత చేపడతారు. ఇందుకోసం కొంత మందిని బృందాలుగా ఏర్పాటు చేసి వారికి ఈ అంశాలలో శిక్షణ ఇస్తారు.

కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వీరికి శిక్షణ ఇస్తుంది. ఇందుకోసం మంత్రిత్వ శాఖ కొన్ని సంస్థలను ఎంపిక చేస్తుంది. ఈ సంస్థల ప్రకారం నమోదయిన సొసైటీలు లాభాపేక్ష లేని కంపెనీల చట్టం క్రింద నమోదయిన ప్రవేటు కంపెనీల గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు వున్నత విద్యాసంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు చెందిన శిక్షణా సంస్థలు, మహిళా స్వయం సహాయక బృందాలు మొదలైన వాటిని ఎంపిక చేస్తారు. ఎంపిక చేసిన సంస్థలే ఆయా బృందాలన్నీ ఈ చోటుకు వెళ్ళి అక్కడే శిక్షణ ఇవ్వాల్సి వుంటుంది. ఇందుకు అవసరమైన ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వ శాఖ చేస్తుంది. శిక్షణలో భాగంగా ఈ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీ మహిళల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరిస్తాయి. ఆరోగ్యం, చౌకాదుకాణాలు, గృహ నిర్మాణం, స్వయం వుపాధి, న్యాయపరమైన హక్కులు వంటి విషయాలపై వారికి అవగాహన కల్పిస్తారు.

## నిరాంచల్ :-

- వ్యవహారాల క్యాబినేట్ కమిటీ(సిసిఇఎ) 2015 అక్టోబర్ 15వ తేదిన ప్రపంచ బ్యాంక్ సహాయం అమలు పరిచే నిరాంచల్ జాతీయ వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్‌కు అమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి 2142.30 కోట్లు రూపాయలు జాతీయ స్థానాలను, రాష్ట్రాల స్థాయి ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిసా, రాజస్థాన్ తెలంగాణలో అమలు పరుస్తున్నారు.
- మొత్తం వ్యయంలో 1071.15 కోట్లు రూపాయలు






ప్రభుత్వం భరిస్తుంది. మిగతా 50 శాతం మొత్తాన్ని ప్రపంచ బ్యాంక్ రుణంగా అందజేస్తుంది.

ప్రతి ఒక్క వ్యవసాయ భూమికి నీటి పారుదల వసతులతో పాటు ప్రతి ఒక్క నీటి చుక్కను అధిక దిగుబడి సాధించడం లక్ష్యంగా ప్రారంభించిన ప్రధాన మంత్రి, కృషి సించాయ్ యోజన భాగం ఈ ప్రాజెక్ట్‌గా చేపడుతున్నారు.

ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య లక్ష్యాలు :-

- వాటర్ షెడ్ వర్షాధారిత, వ్యవసాయ నిర్వహణలో వ్యవస్థ మార్పులకు నాంది పలకడం.
- ఈ రెండు విభాగాలను మరింత సమన్వయం సాధించడంతో పాటు నిర్ధారిత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన వ్యవస్థల ఏర్పాటు.
- ప్రాజెక్ట్ మద్దతు ఉపసంహరించిన తరువాత కూడా వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ విధానాలను స్థిరంగా ఉండేందుకు అవసరమైనప్పుడు రచించడం.
- సమ్మిళిత స్థానిక భాగస్వామ్యం ద్వారా మార్కెట్ అనుసంధానం కూడా కల్గించడం రైతుల జీవితాలను ఆధాయాలను కూడా చక్కని మార్పు తీసుకురావడం కృషి నిరాకార ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యంలో ఒక్కటి.
- భూగర్భ జల వనరుల రీచార్జింగ్ ద్వారా ఉపరితల జల వనరులపై ఒత్తిడి తగ్గించి వర్షాధార వ్యవసాయ భూముల్లో ఉత్పదకతలు పెంచేందుకు, పాల ఉత్పత్తి పెంచేందుకు. ప్రాజెక్ట్ అమలు ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలను ఒక చక్రం తీసుకున్న పంటలు సాంద్రత పెంచేందుకు ఈ ప్రాజెక్ట్ సహాయకరీతి విలువైంది.

## సేతు భారతం ప్రాజెక్ట్ :-

✓ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి 2016 మార్చి 4వ తేదిన సేతు భారతం ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. రైల్వే ఒవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలను నిర్మించడం ద్వారా 2019 నాటికి దేశంలో జాతీయ రహదారులపై రైల్వే క్రాసింగులన్నవి లేకుండా చేయడమే ఈ సేతు భారతం ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్ క్రింద దేశ వ్యాప్తంగా 208 రైల్వే వంతెనలు నిర్మించాలని గుర్తించారు. ఇందుకోసం దాదాపు 10,200 కోట్లు ఖర్చు చేయనున్నారు.

✓ ప్రస్తుతం గుర్తించిన 208 రైల్వే బ్రిడ్జిలలో ఆంధ్రప్రదేశ్‌లో 33, పశ్చిమబెంగాల్‌లో 22, బీహార్‌లో 20, కర్ణాటకలో 17, మహారాష్ట్రలో 12, అసోంలో 10, హర్యానాలో 10, రాజస్థాన్‌లో 5, హిమాచల్ ప్రదేశ్‌లో 5, కేరళలో 4, ఉత్తరాఖండ్‌లో 2, ఉన్నాయి.

✓ వీటిలో 64 వంతెనలు నిర్మాణానికి ప్రస్తుల ఆర్థిక సంవత్సరంలో 5600 కోట్లు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా, దేశ వ్యాప్తంగా ఉన్న వంతెనలలో 1500 వంతెనలు 50-60 సంవత్సరాలు వాటివని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గుర్తించింది. వాటినన్నింటిని కూల గొట్టి కొత్త వంతెనలు నిర్మించుకొని ప్రణాళికలు రచించింది. ఇందుకు రూ.30,000 కోట్లు అవసరమని అంచనా వేసింది.

✓ కాగా రహదారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు మదింపు చేయడం కోసం ఇండియన్ బ్రిడ్జి మేనేజ్‌మెంట్ సిస్టిమ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. నోయిడాలోని ఇండియన్ అకాడమీ ఆఫ్ హైవే ఇంజనీర్ దీనిని ఏర్పాటు చేస్తారు.

✓ ఇండియన్ బ్రిడ్జి మేనేజ్‌మెంట్ సిస్టిమ్ కింద కేంద్ర ప్రభుత్వం మొబైల్ ఇన్‌స్పెక్షన్ యూనిట్లను ఏర్పాటు చేస్తుంది. ఈ యూనిట్లు దేశ వ్యాప్తంగా ఉన్న వంతెనలు పరిస్థితిని సమీక్షిస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం 11, కన్సల్టెన్సీ సంస్థలను కూడా నియమించింది. 2016 జూన్ నాటికి ఈ మొబైల్ యూనిట్లు మొదటి దఫా తనిఖీని పూర్తి చేస్తాయి.

## స్టాండప్ ఇండియా :-

- ప్రధాని నరేంద్ర మోడి 2016 ఏప్రిల్ 5వ తేదిన దళిత నేత బాబు జగజ్జీవన్‌రామ్ పద్దతిని పురస్కరించుకొని

నోయిడా స్టాండప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీలు మహిళల ఔత్సహింప పారిశ్రామిక ధోరణులు ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

**అమలు బాధ్యత :-**

- భారత చిన్న తరహా పరిశ్రమ అభివృద్ధి బ్యాంక్ దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ దేశ వ్యాప్తంగా అన్ని రుణాల్లో కృషి చేస్తున్న సంస్థలు ఈ కార్యక్రమం నిర్వహణ కృషి నిర్వహిస్తాయి.
- సిడ్బితో పాటు వ్యవసాయ గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంక్ ఈ కార్యక్రమం నిర్వహణ కోసం స్టాడప్ కనెక్ట్ సెంటర్లను నిర్వహిస్తారు. సమాజంలో అభివృద్ధికి నోచుకోని వర్గాలకు బ్యాంక్ రుణాలు అందేలా చేయడం ద్వారా వ్యవస్థీకృత పరపతి రంగాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం దీని లక్ష్యమని స్కీమ్ ప్రతిపాధించింది.

**ప్రధానాంశాలు :-**

- తేలికపాటి యాప్‌లు అందించడం ద్వారా ప్రజల్లో ఔతత్సాహిక పారిశ్రామికదారులకు ప్రోత్సాహం.
- వ్యవసాయేతర కార్యక్రమాల కింద వ్యాపారాలు చేపట్టే ఎస్.పి.ఎస్.టి. లు మహిళలకు 10 లక్షలు నుంచి కోటి రూపాయల వరకు తేలికపాటి షరతులపై రుణాలు అందించడం.
- దేశంలోని భిన్న ప్రాంతాల్లో పని చేస్తున్న 1.25 లక్షల బ్యాంక్ శాఖల ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక దారులున్నారు
- దేశంలోని ప్రతి ఒక్క బ్యాంక్ శాఖ ఒక ఎస్.సి లేదా ఎస్టీ రూ గ్రహితకు ఇంకా కనీసం ఒక మహిళకు రుణం అందేలా చూడటం దీని లక్ష్యం.

## ప్రధాన మంత్రి ఖనిజక్షేత్ర కళ్యాణ్ యోజన :-

- గనుల కార్యకలాపాల వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితులైన ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి, ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన-2015 సెప్టెంబర్ 17న ప్రారంభించింది.
- మైనింగ్ కార్యకలాపాల వల్ల ప్రభావితులైన ప్రజల సంక్షేమం పథకం ప్రధాన లక్ష్యం. ఇందుకోసం జిల్లా ఖనిజ పౌండేషన్‌లు నిధులను ఖర్చు చేస్తారు.
- గనుల కార్యకలాపాల వల్ల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం-2015 కింద డి.ఎం.ఎస్‌లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది వీటిని దేశ వ్యాప్తంగా గనులు కార్యకలాపాలు కొనసాగుతున్న అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేశారు.

**పి.ఎం.కె.కె.కె.వై. అమలులో డి.ఎం.ఎఫ్‌లు ఎంత:**

- 2015 సెప్టెంబర్ 17 నాటి కేంద్ర ప్రభుత్వ, నోటిఫికేషన్



ప్రకారం పి.ఎం.కె.కె.కె.వై.ల అమలు కోసం డి.ఎం.ఎఫ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. గనుల తవ్వకాలు జరిపే వారి వద్ద నుండి నిధులు సేకరించడం ద్వారా అవి ఆయా కార్యక్రమాలను అమలు జరుపుతారు.
- 1957 ఎం.ఎం.డి.ఆర్ చట్టంలోని 20వ సెక్షన్ కింద పి.ఎం.కె.కె.కె.వై. అమలుకు మార్గదర్శకులుగా కేంద్రం రూపొంధించింది

**పి.ఎం.కె.కె.కె.వై. ప్రధాన లక్ష్యం :**

- గనుల కార్యకలపాలు కొనసాగే ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ ప్రాజెక్టులు కార్యక్రమాలను అమలు పరుస్తారు. ప్రస్తుతం అమలులో వున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలతో పాటు వీటిని అమలు జరుపుతారు.
- గనుల తవ్వకాలు కొనసాగే మరియు కొనసాగిన తరువాత కాలంలో జరిగే ప్రభావాలను కనీస స్థాయికి తగ్గించడం దీని ముఖ్యోద్దేశ్యం.
- ముఖ్యంగా గనులున్న జిల్లాల్లో వాతావరణం ప్రజల ఆరోగ్యం ప్రజల సామాజిక ఆర్థిక రంగాలపై కలిగే ప్రభావం వంటి వాటిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తారు. గనుల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు దీర్ఘకాలం పాటు సుస్థిర జీవనబృతులు కల్పించడం ద్వారా వారి జీవితాలను మరింత నాణ్యమవడానికి దోమదపడటం.

**ఎం. ప్రదీప్ కుమార్**
రిసెర్చ్ అసోసియేట్,
టిఎస్ఐఆర్డి






# గ్రామ రెవెన్యూ అధికారులు గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన అంశాలు

ఏదేశంలో అయినా పరిపాలనను అర్థం చేసుకోవాలంటే అక్కడ వున్న గ్రామస్థాయి వ్యవస్థయొక్క నిర్మాణం, నిర్వహణ స్వభావము ముఖ్యమైనవి. గ్రామవ్యవస్థపైనే దేశనిర్మాణం ఆధారపడి ఉంటుంది. మనదేంలో బ్రిటిష్ పాలకులు తమ ముఖ్య ఆదాయ వనరుగా గ్రామాలలో రెవెన్యూ విధించి,సక్రమంగా అమలు చేసి,పటిష్ఠమైన పద్ధతుల ద్వారా ఆదాయ సేకరణ చేయుటకు గ్రామ రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేసారు.

తెలంగాణ రాష్ట్రము ఆవిర్భవించకముందు గ్రామ రెవెన్యూ వ్యవస్థనందు వతందారీపద్ధతి (వంశపారంపర్యంగా) అమలులో ఉండేది. ఈవ్యవస్థనందు ప్రతీగ్రామానికి పట్వారి, మౌల్విపటేలు, పోలీసుపటేలు అనే అధికారులు ఉండేవారు. గ్రామ లెక్కలు తయారు చేయుట పట్వారి యొక్క భాధ్యత. మౌల్విపటేలు పన్నులు వసూలు చేయడం, పోలీసుపటేలు శాంతి భద్రతల పరిరక్షించడం వంటి విధులు నిర్వర్తించేవారుఈ వతందారీ పద్ధతిని 1978 సంవత్సరములో రద్దుచేయడమైనది. గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను ఏర్పాటు చేసి 1984 సంవత్సరము వరకు అమలు చేసారు.

1984 సంవత్సరములో శాశ్వత ప్రాతిపధికన 5నుండి 10 గ్రామాలకు ఒక గ్రామ సహాయకుని నియమించారు. ఈ వ్యవస్థ కూడా రెవెన్యూ యంత్రాంగమునకు ఉపయోగకరముగా లేదని 1990 సంవత్సరములో రద్దుపరచి గ్రామ పరిపాలనా అధికారులను నియమించారు. 2002 సంవత్సరములో ఈవ్యవస్థకూడా రద్దుపరచి పంచాయతీరాజ్ విధులు, రెవెన్యూ విధులు గ్రామంలో ఒకే అధికారి నిర్వహించ వలెనని పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తీసుకువచ్చారు.

గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పటిష్ఠంగా ఉంచని ఎడల, సాగు చేయుచున్న భూమి, నీటి తీరువా, పంటల సాగు మొదలైనవి తెలుసుకొనుట అత్యంత కష్టమని భావించి 2007 సంవత్సరములో గ్రామస్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించారు.

గ్రామ రెవెన్యూ అధికారులు తమ విధి నిర్వహణలో కొన్ని ముఖ్యమైన అంశాలను గుర్తుంచు కొనుట ద్వారా వారి పరిపాలన వీలుగాను, సులభముగాను ఉంటుంది. అవి

**1. కాలములు – సీజనులు**

అ. ఫసలీ సంవత్సరము జులై 1వ తేదితో ప్రారంభమైన 12 నెలల కాలమునకు ఫసలీ అంటారు. (జులై 1వ తేది నుండి మరుసటి సంవత్సరము జున్ 30 వతేదీ వరకు)

ఆ. ఫసలీ సంవత్సర మునకు, క్యాలండరు సంవత్సరమునకు మధ్య వ్యత్యాసము 590 సంవత్సరములు. ప్రస్తుతము 1428వ ఫసలీ జరుగుచున్నది.

ఇ. ఆర్థిక సంవత్సరము ఏప్రియల్ 1వ తేది నుండి మరుసటి సంవత్సరము మార్చి 31వ తేదీ వరకు గల కాలము.

ఈ. ఖరీఫ సీజను (సార్వా) జున్ 1వ తేదీ నుండి మరుసటి సంవత్సరము సెప్టెంబరు 30 మధ్య నాటిన పంట.

ఉ. ఖరీఫ పంటల నమోదు జులై 1వ తేదినుండి పహాణీ నందు నమోదు ప్రారంభించాలి, ఆక్రమణల, సర్వేరాళ్ళ తనిఖీ వివరాలను నమోదు చేయాలి.

ఉ. రబీ సీజను (దాళ్వా) – అక్టోబరు 1వ తేదీ నుండి మార్చి 31 వ తేదీ మధ్య నాటిన పంట. ఏప్రియల్, మే నెలలలో నాటి (విత్తి) జున్ మాసంలోగా కోయబడినచో రబీ పంటగా నమోదుచేయాలి. జున్ మాసాంతములో కోయబడినచో ఫసలీ యొక్క మరుసటి సంవత్సరము ఖరీఫ్ పంటగా నమోదుచేయాలి.

ఊ. రబీ పంటల నమోదు అక్టోబరు 1వ తేదినుండి పహాణీ నందు నమోదు ప్రారంభించాలి,చెట్ల వివరాలు, ప్రభుత్వ భూముల వినియోగం మొదలైనవి నమోదు చేయాలి.

**2. భూముల వర్గీకరణ**

1. మాగాణీభూమి (తరి) ప్రభుత్వ నీటివనరుల నండి నీటి సౌకర్యం పొందుతూ రైతులు సాగుచేసుకనే పల్లం భూమి (wet)

2. మెట్టభూమి (ఖుష్కి) ప్రభుత్వ నీటివనరుల నండి నీటి

సౌకర్యంలేని రైతులు సాగుచేసుకనే మెరకభూమి (Dry)

3. పోరంబోకుభూమి ప్రజల ఉపయోగార్థం కేటాయించబడిన ప్రభుత్వభూమి (చెరువులు, కాలువలు, రహదారులు, కాలిబాటలు, స్మశానాలు, పచ్చికబయళ్ళు మొదలైనవి)
4. మిగులుభూమి (Surplus) భూగరిష్ఠ పరిమితి ప్రకారం గరిష్ఠ పరిమితి దాటియున్న భూమిని, భూయజమానుల వద్దనుండి ప్రభుత్వము స్వాధీనం చేసుకొన్న భూమి.
5. ఇస్తిఫాభూమి (Relinquished) పట్టాదారు తనకుగల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వం వారికి ఇచ్చిన భూమి.
6. కేటాయించిన భూమి భూమి లేని పేదవారికి సాగు చేసుకొనుటకు, నివాసము నిమిత్తము ప్రభుత్వము షరతులతో పట్టాపై భూమిని అనుభవించుటకు ఇచ్చినది.
7. తిరిగి తీసికున్న భూమి భూమి లేని పేదవారికి సాగు చేసుకొనుటకు, నివాసము నిమిత్తము ప్రభుత్వ ముషరతులతో పట్టాపై భూమిని మంజూరు చేస్తారు, ఆ షరతులను ఉల్లంఘించిన ఎడల ప్రభుత్వము వారు ఆ భూమిని తిరిగి తీసు కొనినది.
8. సేకరించిన భూమి ప్రజా ప్రయోజనాల కొరకు పభుత్వము వారు భూమిని రైతుల వద్దనుండి, యజమానుల వద్ద నుండి భూసేకరణచట్ట ప్రకారము సేకరించిన భూమి.
9. మార్పు చేసిన భూమి ప్రజా ప్రయోజనాల కొరకు ప్రభుత్వము వారు ఒక ప్రభుత్వశాఖకు చెందిన భూమిని మరియొక ప్రభుత్వశాఖకు బదిలీ చేయబడినది.
10. భూ బదలాయింపు అన్యాక్రాంత నిబంధనలకు లోబడి, ప్రభుత్వ భూమిని స్థానిక సంస్థలకు, ఫ్యాక్టరీలకు, కంపెనీలకు, రిజిష్టరు సొసైటీలకు అనుభవించుటకు బదలాయింపు చేయబడిన భూమి.
11. కౌలుభూమి సాగు నిమిత్తము, నివేశన నిమిత్తము షరతులకు లోబడి నిర్ణీత కాలమునకు కేటాయించబడిన భూమి.
12. ఆక్రమణభూమి ఆక్రమణకు గురియైన ప్రభుత్వభూమి.
13. గ్రామకంఠం నివేశన నిమిత్తము, దేవాలయములు మొదలైన వాటికి ఉపయోగించే ప్రదేశము.
14. బేవార్సు ఆస్థి వారసులులేకుండా చనిపోయిన వ్యక్తియొక్క ఆస్థి ప్రభుత్వ పరం అయితే ఆ ఆస్థిని బేవార్సు ఆస్థిగా వ్యవహరిస్తారు.
15. వ్యవసాయేతర భూమిా పరిశ్రమలు, పార్కులు మొదలైన వ్యవసాయేతర పనులకు ఉపయోగించే భూమి.

**3. భూములు వ్యక్తుల మధ్య ఉండే సంబంధము**

**1. పట్టాదారులు –**

అ) బ్రిటిష్ కాలమునందు భూములయొక్క సర్వే మరియు సెటిల్మెంటు చేయడం జరిగినది. అప్పుడు భూమిపై హక్కులు కలుగచేస్తూ రైత్వారీపట్టా పొందిన వ్యక్తులు/ అతని వారసులు/చట్టప్రకారం భూమి బదిలీ పొందిన వ్యక్తులు.

ఆ) ప్రభుత్వభూమిని సాగుచేసుకొనుటకు మంజూరు కాబడి డి.ఫారంపట్టా పొందిన వ్యక్తులు/ అతని వారసులు.

**2. కౌలు/లీజు దారులు –**

అ) ప్రభుత్వభూమిని షరతులకు లోబడి నిర్ణీతకాలమునకు అనుభవంచు నిమిత్తము ప్రభుత్వమునుండి అనుమతి పొందిన వ్యక్తులు.

ఆ) సాగు నిమిత్తము, నిర్ణీత కాలమునకు పట్టాదారుని అనుమతితో రైత్వారీభూమిని అనుభవించే వ్యక్తులు.

**3. ఆక్రమణదారులు –**

ప్రభుత్వమునుండి ఏరకమైన అనుమతి లేకుండా, ప్రభుత్వభూమిని అక్రమముగా అనుభవించే వ్యక్తులు.

**4. లబ్దిదారులు –**

ప్రభుత్వ పథకాలద్వారా ప్రయోజనము పొందేవ్యక్తులు (భూమి/ఆర్ధికసహాయము/గొర్రెలు వృత్తి పరికరములు మొదలైనవి).

**5. నీటివినియోగదారులు –**

భూమిని సాగుచేసుకొనుటకు ప్రభుత్వ జలవనరుల నుండి నీటిని వినియోగించుకొను వ్యవసాయదారులు.

**6. చెట్టు పట్టాదారులు –**

ప్రభుత్వభూమిలో ఫలసాయమునిచ్చే చెట్లు పెంచుకొని, ఆఫలసాయమును అనుభవింటకు ప్రభుత్వము నుండి అనుమతి పొందిన వ్యక్తులు.

**7. భూకబ్జాదారులు –**

భూములపై ఏవిధమైన హక్కులు లేకుండా ప్రభుత్వ, ప్రభుత్వేతర భూమిని దురుద్దేశముతో ఆక్రమించుకుని, సాగుచేసుకొనుట, లీజుకు యిచ్చుట, గృహనిర్మాణం చేసి నివసంచుట/అద్దెకియిచ్చుట వంటి నేరాలకు పాల్పడే వ్యక్తులు.

**8. శివాయిజమాదారులు –**

అభ్యంతర కరముగాని ప్రభుత్వభూమిని ఒక సంవత్సర కాలముపైగా అనుభవంచుచూ పట్టాకొరకై దరఖాస్తు చేసుకొన్న ఆక్రమణదారులు.

**– ఎస్. శ్రీపద్మావతి**
టిఎస్ఐఆర్డి



# ఆర్థిక ప్రగతి కోసం పలు పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం

2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ గ్రామీణ జనాభా 213.95 లక్షలు. మొత్తం రాష్ట్ర జనాభాలో గ్రామీణులు 61.12 శాతం. తెలంగాణ జనాభా 350.05 లక్షలు. గ్రామీణ ఆర్థిక ప్రగతి కోసం గ్రామీణాభివృద్ధి శాఖ అనేక పథకాలను అమలు చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తున్నాయి. ఎంజీఎన్ఆర్ఈజీఎస్, వాటర్ షెడ్ డెవలప్ మెంట్, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు విజయవంతంగా అమలవు తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనే అధిక జనాభా ఉంటుంది. వివిధ వృత్తుల్లో జీవనం సాగిస్తుంది. ఇటీవలి కాలంలో కొన్ని వృత్తులు అంతరించిపోవడం, సాంకేతికత అందుబాటులోకి రావడంతో అత్యధికులు ఉపాధి కోల్పోతున్నారు. అలాంటి వారి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఉపాధి కల్పన పథకాలను అందుబాటులోకి తేవడం జరుగుతంది. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడం. ప్రతి కుటుంబం ప్రయోజనం పొందడం లక్ష్యంగా కార్యాచరణ అమలవుతుంది. వ్యూహాత్మక కార్యాచరణతో గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. వ్యవసాయం. గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రయోజనాలను ఆశించి అమలు జరుపుతున్న పథకాలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయి. గ్రామీణ ఆర్థిక ప్రగతి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించుకుంది. ప్రణాళికల వికేంద్రీకణ ద్వారా ప్రతి పేదకుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం చేర్చే విధంగా కార్యాచరణ రూపొందించుకుంది. ప్రజల ఆశలు, కలలు నెరవేర్చడానికి మరింత దగ్గరైన పథకాలకు రూపకల్పన చేసింది. ప్రణాళికా విధానంలోనే అనేక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రజలు ఆకర్షితులైన ప్రయోజనం పొందాలనే ఆలోచనతో ప్రజాస్వామిక వికేంద్రీకరణ సూత్రానికి పదును పెట్టింది. విధానాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరాలని సంకల్పించింది. అధికారులు ఆ దిశగా ముందుకు సాగడానికి మార్గనిర్దేశం చేసింది. గ్రామాలు, గ్రామీణ ప్రజలు, వాటి అవసరాలు, అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, ఉపాధి కల్పన మార్గలు, ఉత్పదన పెంపు ఆలోచనలకు అనుగుణంగా గ్రామ జ్యోతి కార్యక్రమం, మన ఊరు మన ప్రణాళిక కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమాలను రూపొందించ డానికి అధికార యంత్రాంగాన్నంతటిని కదిలించింది. గ్రామాల వారిగా పర్యటనలు జరిపించింది. గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుత విధానాలకు భిన్నంగా గ్రామాల అవసరాలు ప్రాతిపథికగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యాచరణ రూపొందించడం జరిగింది. ప్రణాళిక రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం

సానుకూల ఫలితాలను ఇచ్చింది. ఆర్థిక సామాజిక మార్పిడి దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. గ్రామాల్లో మౌలిక వనరుల కల్పన అత్యంత ప్రధానం అని గుర్తించి చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల పెంపు మరో ప్రధానమైన అంశాంగా గుర్తించి పథకాలను రూపొందించింది. బలహీన వర్గాల అభ్యున్నతితోనే గ్రామీణాభివృద్ధి సాధించేందుకు కార్యాచరణ అమలు జరుపుతుంది. పేదలకు ఆర్థిక తోడ్పాటు, వృత్తిదారులకు ప్రోత్సాహకాలు, ఉపాధి కల్పనకు మెరుగైన అవకాశాలు, వ్యవసాయ రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహ కాలు కల్పించింది. నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలను అందుబాటులోకి తెచ్చింది. మహిళల ఆర్థిక స్వావలంబన పథకాలను చేరువ చేయగలిగింది. భారత రాజ్యాంగంలోని 73వ అధికరణ సవరణ ప్రయోజనాలను గ్రామీణులు పొందే విధంగా పొందే విధంగా చర్యలు చేపట్టింది. గ్రామాలకు నేరుగా కేంద్ర నిధులు చేరుకోవడంతో అభివృద్ధి కార్యక్రమాల వేగం పెరిగింది. మౌలిక సదుపాయాలు అత్యంత వేగంగా అందుబాటులోకి తేగలిగారు. గ్రామీణ పేదలకు ప్రభుత్వ సేవలను సత్వరం అందుబాటులోకి తేవడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన గ్రామ జ్యోతి కార్యక్రమం ఎంతగానో దోహదపడింది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేయ గలిగింది. వివిధ శాఖల పరిదిలో అమలయ్యే కార్యక్రమాల ను ఒకే గొడుకు కిందికి తేగలిగింది. దీంతో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో మౌలిక వసతులు మెరుగుపడు తున్నాయి. గ్రామీణ అభివృద్ధి పథకాలను అన్నింటిని సమూహంగా అమలు జరపడానికి గ్రామ జ్యోతి కార్యక్రమం



ఊతమిచ్చింది. పథకాల అమలు, నిధుల వ్యయం ఈ పథకం పరిదిలోనే జరిగే విధంగా ప్రణాళికలు అమలు జరుపుతుంది. అన్ని శాఖలు గ్రామాల్లో చేపట్టే కార్యక్రమాలను గ్రామజ్యోతి ప్రణాళికలో భాగంగానే అమలు చేయవలసి రావడంతో పర్యవేక్షణ లోపాలను నివారించగలిగింది. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం, గ్రామీణ ప్రజల సృజనాత్మకతను వెలికి తీయడం, వారి అవసరాలు గుర్తించడం, అందుకు అనుగుణంగా కార్యచరణ అమలు జరపడంతో గ్రామాల్లో అభివృద్ధి వేగం పుంజుకుంది. తెలంగాణలోని అన్ని గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాయి. వందల కోట్ల వ్యయంతో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, సాగునీరు. అంతర్గత రోడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, పారిశు ద్యం, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, వృత్తుల పునరుద్ధరణ, మహిళల ఆర్థిక స్వావలంబన తదితర రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించగలిగారు. ప్రభుత్వ చర్యలతో పారదర్శకత, జవాబుదారితనంతో గ్రామీణ ప్రజా ప్రాతినిధ్య సంస్థలు పని చేసే విధానం బలపడింది. స్థానిక పాలన బలపడింది.







జవాబుదారీతనం ఏర్పడింది. గ్రామ అవసరాలను గ్రామ సభ నిర్ణయించే స్దాయికి చేరుకుంది. పనులను గ్రామీణ ప్రజలు పర్యవేక్షించే సాధికారతను తేగలిగింది. జోవనోపాధి, దారిద్ర్య నిర్మూలన, సామాజిక భద్రత, ప్రజా సంక్షేమ రంగాల్లతో మెరుగైన ఫలితాలను రాబట్టగలుగుతున్నారు. షెడ్యూల్డు కులాలు, తెగల అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆశాజనకమైన ఫలితాలను ఇస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో గృహ నిర్మాణం, ఆదాయం పెంపు పథకాల అమలు, మౌలిక వనరుల వృద్ధి కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నాయి. గిరిజన గ్రామాలకు రోడ్లు, విద్యుత్, రక్షిత మంచినీరు, బస్సు సౌకర్యాలు, విద్య, వైద్యం అందుబాటులోకి వస్తున్నాయి. నైపుణ్య శిక్షణతో గిరిజన యువకులు ఉపాధి పొందుతున్నారు. ఆశ్రమ పాఠశాలలతో మెరుగైన విద్యకు చేరువ కాగలుగుతున్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం బారీ మొత్తంలో నిధులు ఖర్చు చేయడంతో వారి జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయి. మెరుగైన జీవనానికి అలవాటు పడుతున్నారు. దాదాపు 8696 గ్రామ పంచాయతీ లకు ప్రణాళికలను రూపొందించి వాటిని అమలు జరపడంతో గ్రామాల స్వరూపమే మారిపోయింది. దాదాపు 1,54,896 పనులను గ్రామాల్లో చేపట్టి పూర్తి చేయడంతో గ్రామ జ్యోతి పథకం విజయవంతమైందని అదికారులు పేర్కొంటున్నారు.



వివిధ పథకాల కింద అనేక పనులను వందల కోట్ల వ్యయంతో చేపట్టామని తెలియచేశారు. గ్రామాల్లో నూటికినూరు శాతం శానిటేషన్, నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేయడం, మూడేళ్ల కాలంలో 40 వేల మొక్కలను తెలంగాణకు హరితహరం కార్యక్రమంలో నాటడం లాంటి కార్యక్రమాలు దాదాపు ఆశించిన మేరకు అమలు జరిపామనే సంతృప్తిని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు వందకు వంద శాతం ఇమ్యూనైజేషన్ చేయడం, ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిపిందచడం, గ్రామాల్లో రోగాల బారిన పడుతున్న వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడం, అక్షరాస్యతను పెంపొందించడం, ప్రతి చిన్నారిని బడికి పంపించడం, అందరికి పని కల్పించడం లాంటి కార్యక్రమాలు విజయవంతం గా అమలవుతున్నాయని గ్రామీణాభివృద్ధి అధికారులు గణాంకాలతో పేర్కొంటున్నారు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగా జనాబా ప్రతిపధికన నిధులను అందుబాటులోకి తేవడంతో వందల కోట్ల విలువైన అబివృద్ధి పనులు గ్రామాల్జో జరుగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంగాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగానే కార్యక్రమాలను రూపొందించి అమలు జరపడంతో గ్రామాల స్వరూపం పూర్తిగా మారిపోతుంది. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ. 25000 కోట్లు ఖర్చు చేయడానికి ముందుకు రావడంతో పనులు చేపట్టడానికి నిధుల కొరతంటూ లేకుండా పోయింది. మానవ వనరుల వృద్ధిలో భాగంగా రక్షితమంచినీరు, పరిశుభ్రత, ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, మౌలిక వనరుల కల్పన, సహజ వనరుల యాజమాన్య పద్దతులు, వ్యవసాయం, సామాజిక భద్రత, దారిద్ర్య నిర్మూలన పైన ప్రధానంగా దృష్టి కేంద్రీకరించడం జరిగింది.

– శంకర్ పంతంగి
సీనియర్ జర్నలిస్టు





# ఆదర్శగ్రామంగా కొనాయపల్లి పిబి

మెదక్ జిల్లాలోని తూప్రాన్ మండలంలో మరో ఆదర్శగ్రామంగా కొనాయపల్లి పిబి. గత 48 రోజులుగా పట్టువిడవకుండా చిన్న, పెద్దా తేడా లేకుండా గ్రామస్తులు అందరూ గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరంగా రోజు రెండు గంటలు శ్రమదానం చేయడంతో స్వచ్ఛతకు మారుపేరుగా మారింది. దశాబ్దాలుగా కనిపించంచని అభివృద్ధి గ్రామస్తులు చెయ్యి చెయ్యి కలిపి సంఘటితంగా చేసిన కృషితో కేవలం 48 రోజులలోనే పరిశుభ్రతకు చిహ్నంగా, అభివృద్ధికి నమునాగా మారిన తీరు తో మెదక్ జిల్లా కలెక్టర్. శ్రీ.ధర్మారెడ్డి గారి దృష్టిని ఆకర్షించడమే కాక ఆక్టోబర్ 2, 2018 జాతిపిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని ప్రధాన కార్యస్థానం మెదక్ లో కాకుండా చిన్న పల్లెటూరు అయిన కొనాయపల్లి పిబి లో జిల్లాస్థాయి యంత్రాంగంతో పాటు కలిసి పాల్గొని ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగింది. స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభమై 4 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా పరిపూర్ణ స్వచ్ఛ భారత్ అనే కలను సాకారం చెయ్యడానికి ఈ సంవత్సరం గత సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు "స్వచ్ఛతా హి సేవ" అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎక్కడైతే స్వచ్ఛత కోసం ప్రజలు పెద్దఎత్తున శ్రమదానంలో పాల్గొంటారో ఆ గ్రామాలకు ప్రోత్సాహకము గా బహుమతులు అందజేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించడం జరిగింది. ఈ క్రమంలో కార్యక్రమం రాకముందే గత 48 రోజులుగా నిరంతరంగా స్వచ్ఛతకు అందరూ గ్రామస్తులు మహిళలుతో సహ శ్రమదానంలో పాల్గొంటున్నందుకు జిల్లా స్థాయిలో కొనాయపల్లి పిబి కి మొదటి బహుమతి దక్కింది. జిల్లా కలెక్టర్ గారు గ్రామస్థులకు అక్కడే గ్రామస్తుల సమక్షంలో జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఇదే స్థాయిలో స్వచ్ఛత కోసం శ్రమదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాతర్పల్లి గ్రామానికి (తూప్రాన్ మండలం) జిల్లా స్థాయి లో రెండవ స్థానం దక్కించుకుని ఆ గ్రామస్థులు కలెక్టర్ గారి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకోవడం జరిగింది.



కొనాయపల్లి పిబి గ్రామం స్వచ్ఛత తో పాటు గ్రామం లోపల బయట విరివిగా మొక్కలు నాటి రోజు నుండి మహిళలు నీరు పోస్తూ సంరక్షిస్తున్నారు. గత నెల రోజుల క్రితమే మద్యపాన నిషేదం అమలు పరుచుకొని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఏడు కమిటీ లను వేసుకొని సమగ్ర గ్రామ అభివృద్ధి కి బాటలు వేసుకుంటున్నారు. సుమారు 120 మంది యువత, మహిళలు, గ్రామస్థులు అందరూ కలిసి అభివృద్ధిలో పాల్గొంటూ నూతన సంప్రదాయానికి బాటలు వేస్తు ఆదర్శగ్రామంగా మారిన కొనాయపల్లి పిబి గ్రామస్తులు అభినందనియులు. జాతిపిత మహాత్మాగాంది కలలు కన్న గ్రామాలకు ప్రతిరూపం కొనాయపల్లి పిబి అని ఆ గ్రామాన్ని చూసిన ఎవరైనా చెప్పక తప్పదు.

**- గొల్ల బాగయ్య**
జిల్లా శిక్షణా మేనేజర్
జిల్లా ప్రజా పరిషత్, మెదక్



# నైపుణ్యాంతో యువతకు బంగారు భవిత

వ్యవసాయ విస్తరణ సేవా రంగంలో నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలు మరియు వివిధ ఆదాయ మార్గాలపై అవగాహన కల్పించే దిశగా 25 రోజుల పాటు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస, జగిత్యాలలో వ్యవసాయ విస్తరణ సేవలు అందించడంపై నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 25 జూలై నుండి 18 ఆగస్టు 2018 వరకు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమానికి 20 మంది ఇంటర్మీడియెట్ మరియు పి.జి. వరకు చదివిన నిరుద్యోగ యువత ఈ శిక్షణలో పాల్గొనడం జరిగింది.

ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమానికి 25 రోజుల పాటు యువత వేర్వేరు గ్రామాల నుండి పరిశోధనచ స్థానానికి వచ్చి తరగతులకు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉద్దేశించిన బోధనా అంశాలు యువతకు స్వయం ఉపాధి మార్గాలను నిర్దేశించేవిగా నాపుణులతో చర్చించి తయారు చేయడం జరిగింది. ఈ శిక్షణా తరగతులు 60% ప్రయోగాత్మకంగా, 40% తరగతి గదిలో అంశాలను బోధించడం జరిగింది.

వ్యవసాయ విస్తరణ సేవలు అందించే దిశగా నైపుణ్యాభివృద్ధి సాధించడానికి యువతకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో శిక్షణ అందించడం జరిగింది. ఈశిక్షణా కార్యక్రమంలో భాగంగా యువతకు వ్యవసాయ యాంత్రికీ కరణలో వరి నాటు యంత్రాలు, కలుపు తీసే యంత్రాలు, పంట కోసే యంత్రాలు మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, సేంద్రీయ సాగు పద్ధతులు పంటల్లో పోషక లోపాలు, వాటి లక్షణాలు మరియు వాటి నివారణ పద్ధతులు, గ్రామీణ విత్తనోత్పత్తికి, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక తులనం(పి.ఆర్.ఎ.) పద్ధతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యత సమగ్ర కీలక యాజమాన్య పద్ధతులు, మొబైల్ ఫోన్‌లు మరియు ఇంటర్నెట్ ద్వారా వ్యవసాయ సమాచార సేకరణ, మొబైల్ అనువర్తనాలు అన్నపూర్ణ కృషి ప్రసారసేవ, ప్లాంటిక్స్, నాపంట, శిక్షణా ప్రాముఖ్యత, శిక్షణా పద్ధతులు, వ్యవసాయ రంగంలోని అవకాశాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, మార్కెట్ లింకేజెస్, డిమాండ్ మరియు సప్లై చేసీ యాజమాన్యం అనే పలు అంశాల మీద శిక్షణ అందించడం జరిగింది.

క్షేత్ర సందర్శనలో భాగంగా వివిధ పంటలను పరిశీలించి పంటల్లో చీడపీడలు వాటి నివారణ చర్యల మీద అవగాహన






పొందారు. ఎక్స్‌పోజర్ విసిట్‌లో భాగంగా అంకాపూర్ గ్రామాన్ని సందర్శించి అక్కడ గల మార్కెటింగ్ సదుపాయాలు సంఘాల ఏర్పాటు, ఆధునిక పద్ధతిలో పంట సాగును అవలంభించడం అను విషయాలను తెలుసుకున్నారు. ఫామ్ పాండ్స్ నిర్మాణము అంతర పంటల సాగు, సేంద్రీయ సాగు పద్ధతులను గమనించారు. వరంగల్ లోని ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీని సందర్శించి అక్కడ కోఆపరేటివ్ బ్యాంక్, విత్తన శుద్ధి కర్మాగారం పత్తి జిన్నింగ్ మిల్‌ను మరియు సుభాష్‌పాలెకర్ గారు పాటించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, జీవామృతం, అగ్రిఅస్త్రం లాంటి కషాయాల తయారీనివేస్ట్ డికంపోసర్ వాడకం, టెర్రాన్ గార్డెనింగ్‌లోని మెలుకువలను నేర్చుకున్నారు. పౌల్ట్రీఫామ్, డైరీఫామ్, ఫిషరీయూనిట్‌ను సందర్శించి కోళ్ళ పెంపకం, చేపల పెంపకం, పాడి పశువులు, పాల ఉత్పత్తుల మీద అవగాహన పొందారు. హైదరాబాద్‌లోని జీవనియంత్రణ పరిశోధనాశాల, జీవన ఎరువుల ప్రయోగశాల, సమగ్ర వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. పట్టు పురుగుల యూనిట్లను సందర్శించి వాటి హ్యాచింగ్, ఫీడింగ్, మల్బరీ సాగు పద్ధతుల గురించి అవగాహన పొందారు. పలు వ్యవసాయ అనుబంధ రంగాల మీద శిక్షణ పూర్తయిన అనంతరం భారతీయ వ్యవసాయ నైపుణ్యాభివృద్ధి మండలి అధికారులు శిక్షణ పొందిన యువతకు రాత పరీక్ష ఆన్‌లైన్ విధానంలో మరియు మౌళిక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష ఫలితాల్లో హాజరైన యువత ప్రతిభ కనబర్చగా వారికి భారతీయ వ్యవసాయ పైపుణ్య మండలి వారి నుండి సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. పొలాస, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో నైపుణ్యాభివృద్ధి విక్షణలో నేర్చుకున్న అంశాలపై చైతన్యం పొంది వివిధ స్వయం ఉపాధి రంగాలలో అడుగు పెట్టాలనే ఆకాంక్షతో నిరుద్యోగ యువత ఆసక్తితో ఉన్నారు.

**పి.సాద్వి** (విస్తరణ శాస్త్రవేత్త),
డా॥ ఆర్.ఉమారెడ్డి(సహపరిశోధన సంచాలకులు)
ఎన్.నవత(సేద్య విభాగ శాస్త్రవేత్త),
బి.మాధవి(సేద్య విభాగ శాస్త్రవేత్త)
(ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,పొలాస,జగిత్యాల)









# తెలంగాణకు స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ్ - 2018 అవార్డులు

- **స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ్-2018 సర్వేలో తెలంగాణ పెద్దపల్లి జిల్లా దేశంలో మొదటిస్థానం, జగిత్యాల 12, కరీంనగర్ 22వ ర్యాంకులతో ఉత్తమ ప్రగతికి శ్రీకారం చుట్టాయి.**
- **ముందు స్వచ్ఛ విద్యాలయ రాష్ట్ర పురస్కారాలు పొందిన కరీంనగర్ జిల్లా.... ప్రగతి సాధనలో ఒక అడుగు పరిశుభ్రత వైపు... స్వచ్ఛ భారత్ కోసం నిలిచింది.**

గ్రామాలు భారతదేశపు అంతరాత్మకు ప్రతీకలు. భారతీయ సంస్కృతి సనాతన సంప్రదాయాలకు గ్రామీణ భారతదేశం పట్టు కొమ్మలు. నాడు పల్లేల్లో ఇంటికి వెళితే కాళ్ళకు నీళ్ళిచ్చి మంచి చెడ్డా మాట్లాడే వారు కల్మషములేని "స్వచ్ఛమైన" ప్రేమ-అనురాగాలు పంచేవారు. నేడు పల్లెల్లో కూడా బూట్లు, కాళ్లకు చెప్పులు ధరించే భోజనాలు చేస్తున్నారు. ప్లాస్టిక్ బ్రష్‌తో దిన చర్య మొదలు ప్లాస్టిక్ గ్లాస్/సీసాలో నీరు-టీ సేవిస్తూ కల్తీ ఆహార పదార్థాలతో పాలిథిన్ సంచులతో పల్లెలలో "పర్యావరణం" చెత్త, చెదారం, ఘన, ద్రవ వ్యర్థాలతో ఆరోగ్య, భారతావని అభివృద్ధి పథంలో వెనుకబడింది. పర్యావరణంలో సమతుల్యత దెబ్బతింటుంది.

గ్రామీణ ప్రాంతాలలో పరిపూర్ణ నిరంతర అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం అనేక కార్యక్రమాలతో పాటు " స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)" కేంద్ర ప్రాయోజిత పథకంతో బహిరంగ మలవిసర్జన రహిత, ఘన, ద్రవ వ్యార్థాల సక్రమ నిర్వహణ, పాఠశాల, అంగన్‌వాడిలలో, అన్ని ప్రభుత్వ కార్యలయాలలో పారిశుద్ర్యం, వ్యక్తిగత పరిశుభ్రత మరుగు దొడ్లు, మురికి నీరు నిర్వహణ-ఇంకుడు గుంతలు మొ॥లగు పలు పనులు నిర్వహించడం జరిగినది. 2 అక్టోబర్- 2019 మహాత్మ గాంధీ జయంతి నాటికి ఎస్.బి.ఎమ్ (జి) గ్రామాలలో స్వచ్ఛత, సుస్థిరత సాధనకు ప్రజల భాగసామ్యంతో, సమన్వయంతో విశేషంగా కృషి జరుగుతుంది.

తేది 1 ఆగస్టు నుండి 31 ఆగస్టు 2018 వరకు స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్) లక్ష్యాలు ఏ మేరకు చేరాయి క్షేత్రస్థాయి ప్రగతి వివరాలు, గ్రామాలలో పరిమాణాత్మక, గుణాత్మకమైన పరిశీలన చేసే లక్ష్యంతో త్రాగునీరు పారిశుధ్యం మంత్రిత్వశాఖ ఒక స్వతంత్ర్య సర్వే సంస్థ ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకింగ్ ఇవ్వడానికి స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్)-2018ను అమలు చేసి ప్రజాభిప్రాయానికి 35% క్షేత్రస్థాయి ప్రమాణాలు ఎస్.బి.ఎమ్(జి) పరిధిలో ప్రగతి 35% బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ సంస్థల పారిశుద్ధ్యం ప్రత్యక్ష పరిశీలన ద్వారా అంచనా వేయుటకు 30%లతో ఎస్.ఎస్.జి-18 ఆఫ్ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని సర్వే ప్రశ్నలకు సమాదానాలు ఇస్తూ, ప్రత్యక్ష పరిశీలనకు కేంద్ర బృంద సభ్యుల సందర్శన, సామాజిక సమీకరణతో అంచనా వేశారు.

భారతదేశంలో 50 జిల్లాలకు మొదటగా ర్యాంకులు 31ఆగస్టున ఆన్‌లైన్‌లో అభిప్రాయ సేకరణ ఎస్.ఎస్.జి-18 ఆఫ్ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2018 సర్వేలో సెల్‌ఫోన్ ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాదానాలు పంపిన జిల్లాల్లో పెద్దపల్లి జిల్లాలో 76,403 మంది తో గ్రామీణ జనాభా 14%లో భారతదేశంలో మొదటిస్థానం పొంది అందరికి ఆదర్శంగా నిలిచింది. రెండవ స్థానంలో ఝార్ఖండ్ లోని కోడిరామ జిల్లా (14%తో 53,318) పొందినది. పాత కరీంనగర్ జిల్లా 22వ స్థానంలో నిలిచినాయి. మూడు జిల్లాలు అక్టోబర్ 2-2018న

ఉమ్మడి కరీంనగర్ నుండి 3 జిల్లాలు అవార్డులు అందుకోవడం అందరికి ఆనందంగా ఉంది.

దేశంలో రాష్ట్రాల వారిగా గుజరాత్ మొదటి స్థానం, తెలంగాణ 7వ స్థానం, ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో నిలిచాయి. సెప్టెంబర్-2018 మాసంలో చివరి వారం వరకు అవార్డులు పొందిన రాష్ట్రల, జిల్లాల, ర్యాంకుల వివరాలు కార్యక్షేత్ర స్థాయి ప్రగతి, ప్రత్యక్ష పరిశీలన, ప్రజాభిప్రాయం 100% గణన చేసి ప్రకటిస్తారు.

విస్తృత విస్తరణ సమగ్ర సమాచార పథకంలో ఎస్.ఎస్.జి-18, పై శ్రీమతి దేవసేనా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి గారు, కన్సల్‌టెంట్ ఎస్ రాఘవులు, కమ్యూనిటి ఫెసిలిటేటర్స్ అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఆర్.డి.ఓ గారు శ్రీమతి డా॥ శరత్ జగిత్యాల జిల్లా కలెక్టర్ గారు, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి అరుణశ్రీ గారు డి.ఆర్.డి.ఓ స్వశక్తి మహిళల, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అట్లే శ్రీయుత సర్ఫరాజ్ ఆహ్మద్ జిల్లా కలెక్టర్ కరీంనగర్ గారు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ రావు గారు వారి బృంద కన్సల్‌టెంట్ రమేష్, యానిసెఫ్ కిషన్ స్వామి మరియు ఫెసిలిటేటర్స్ ప్రజల భాగసామ్యంతో, ఉద్యోగుల సహకారాలతో ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తూ, గ్రామ సభలు, సామాజిక సమీకరనలు, స్వశక్తి, గ్రామీణ సంఘాల సమావేశాలు, యువత కార్యక్రమాలు పాఠశాలలో, అంగన్‌వాడిలలో, కళాశాలలో విస్తృత ప్రచారం ద్వారా స్వచ్ఛతపై వ్యాప్తికి కృషి చేశారు.

గ్రామాలలో రోడ్ల ముఖ్యకూడళ్ళలో గోడలపై వ్రాతలు, పోస్టర్లు, కరపత్రాలు, మానవహారాలు, క్రీడాపోటీలు, దేవాలయాలు, దర్శనం వేళ్ళల్లో ఎస్.బి.ఎమ్(జి) లక్ష్యాలపై అవగాహన పెంపొంధించి పారిశుద్ధ్యంలో అందరిని భాగసామ్యం చేస్తూ "స్వచ్ఛసంపూర్ణత" సాధన మన అందరి బాధ్యత, పౌర సమాజం తమ ప్రవర్తనలో మార్పులు ఆచరిస్తూ కొనసాగాలని కోరారు.

"స్వచ్ఛ విద్యాలయ రాష్ట్ర పురస్కారాలు" తెలంగాణలో 35 పాఠశాలలకు ప్రకటించగా కరీంనగర్ జిల్లాకు 3 రావటం జరిగినది. అవి

1. సంసద్ ఆదర్శ గ్రామయోజన-ఎస్.ఎ.జి.వై గ్రామము వెన్నంపల్లి జెడ్.పి.హెచ్.ఎస్. వెన్నంపల్లి, కరీంనగర్
2. జెడ్.పి.హెచ్.ఎస్. గంగాధర్ మండలంలోని పాఠశాలకు
3. వి.వి. రావుపేట్ జెడ్.పి.హెచ్.ఎస్.మల్లాపూర్ మం॥ జిల్లా జగిత్యాలకు రావటం జరిగినది.

ఇట్టి పురస్కారాలు సెప్టెంబర్ 5న రవీంద్రభారతిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం రోజు అందజేశారు. కొత్త జిల్లాలలో 2017-18లో 48 పాఠశాలలకు జిల్లాస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు ఆయా జిల్లా కలెక్టర్లు అందజేశారు.





పై పాఠశాలలో పరిశీలన బృందం వారు ప్రతి రోజు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో ఉన్నదీ లేనిది. మధ్యాహ్న భోజనం ముందు, మూత్రశాల మరుగు దొడ్ల సౌకర్యం, వినియోగం, సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం చేతి గోళ్ళ కత్తిరింపు, వ్యక్తిగత పరిశుభ్రత (దుస్తువులు, తల స్నానం జుట్టు మొ॥) పాటిస్తున్న వివరాలు 14 నవంబర్ 2014 నుండి బాల స్వచ్ఛత మాషన్ లక్ష్యాలు అంగన్‌వాడి కేంద్రంలో అమలు, త్రాగునీరు క్లోరినేషన్ విధానము, ప్రతి సంవత్సరము 15వ అక్టోబర్‌ను అంతర్జాతీయ చేతుల పరాశుభ్రత దినోత్సవంగా జరిపిన విధానంలో చేతులను వంట చేసేముందు, భోజనం చేసే ముందు, చిన్న పిల్లలకు తినిపించే ముందు, మలవిసర్జన తరువాత, పిల్లల తల్లులు మలం తీసి కడిగిన తరువాత శ్రామికులు పని ప్రదేశాలలో పని తరువాత




పరిశుభ్రత పాటిస్తున్న తీరు మొదలగు అంశాలను పరిశీలించినారు. బాలికలకు శిక్షణ పొందిన మహిళ ఉపాధ్యాయురాలు కౌమార దశ పిల్లలకు స్త్రీలు, ఋతుస్రావం శుభ్రత, శానీటరీ ప్యాడ్స్ వాడకం, నిర్వాహణ, అట్లే మంచి పోషకాహారంపై అవగాహన కల్పించిన తీరు, అమలు విధానంపై పరిశీలన చేసి పురస్కారాలు ఇవ్వడం జరిగినది అని పెర్కోన్నారు.

పూజ్య బాపూజీ కన్న కలలు, గ్రామ స్వరాజ్యం, సురాజ్యం సాధన కోసం మనమందరం "స్వచ్ఛ్ భారత్" కోసం ఒక చదువుకున్న కొడుకుగా మరుగుదొడ్డి సౌకర్యం లేక మన తల్లి, చెల్లి, భార్య, మన తాత, ఎన్నో కష్టాలు పడుతుంటారు. ఒక్క నిమిషము దయచేసి మానవత దృక్పథంతో మహిళల, వికలాంగుల, ఇబ్బందులను అర్థం చేసుకొందాం... బహిరంగ మలవిసర్జన వలన కలుగు వ్యాధులపై (కలరా, డెంగ్యూ, టైపాయిడ్ అతిసార మొ॥) అవగాహణ రోజువారి కూలీ ఆర్థిక నష్టలపై చైతన్యం పెపొందించడంలో అందరం భాగసామ్యం అవుదాం. స్వచ్ఛభారత్ విషన్(గ్రామీణ్) లక్ష్యాలను పాటిద్దాం.... "స్వచ్ఛత" మానసిక, భౌతిక అంశాలలో పాటిస్తూ ప్రతి పౌరుడు ఒక అడుగు పరిశుభ్రత వైపు కదలాలి అని ఆశిస్తూ....

వినయ పూర్వక నమస్కారములతో....

**కోట సురేందర్ (డి.టి.ఎం.)**

జిల్లా పరిషత్, కరీంనగర్

# ప్రజల ముంగిట్లోకి ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్

India Post
Payments Bank



గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటిదగ్గరే మెరుగైన బ్యాంకింగ్ సేవలను అంధించడానికి భారత తపాలశాఖ శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు ఉత్తరాలు, పార్సల్‌లు మాత్రమే చేరవేసిన పోస్ట్‌మాన్‌లు ఇకపై బ్యాంకింగ్ సేవలు కూడా అందించనున్నారు. 650 తపాలశాఖలలో 3250 యాక్సెస్ పాయింట్లతో ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్(ఐ.పి.పి.బి.) గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోది సెప్టెంబర్ 1న లాంచనంగా ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద బ్యాంకింగ్ వ్యవస్థగా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ అవతరించ నున్నది. అని ప్రధాన మంత్రి ఆశాభావం వ్యంక్తం చేశారు.

**ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ సేవలు :-**

- పోస్ట్‌మాన్ ద్వారా కొత్త రకం బ్యాంకింగ్ చెల్లింపు పద్ధతులను గ్రామీణ మరియు సుదూర ప్రాంత ప్రజలకు అందజేయనుంది.
- ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్(ఐ.పి.పి.బి.) 3 రకాల పొదుపు ఖాతాలను అందుబాటులోకి తెచ్చింది. అవి 1. సాధారణ పొదుపు ఖాత, 2. డిజిటల్ పొదుపు ఖాత, 3. ప్రాథమిక పొదుపు ఖాత
- ఈ పొదుపు ఖాతలన్నింటికీ సంవత్సరానికి 4 శాతం వడ్డి చెల్లించనుంది.
- బ్యాంకులకు సంబంధించి అన్ని రకాల సేవలను ఈ పేమెంట్ బ్యాంక్ అందిస్తుంది. కానీ రుణాలు మాత్రం ఇవ్వదు.
- థర్డ్ పార్టీ సేవలు అయిన భీమా, మ్యూచువల్ ఫండ్ రుణాలు ఇచ్చేందుకు బజాజ్ అలియన్స్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.
- ఖాతాదారుల మరియు చిన్న వ్యాపారుల నుండి రూ. 4లక్షల వరకు డిపాజిట్లను సేకరిస్తుంది.
- పొదుపు ఖాతాలతో పాటు కరెంట్ ఖాతలు, నగదు బదిలీలు, ప్రత్యక్ష నగదు బదిలీలు, బిల్లు, యుటిలిటి చెల్లింపులు, వ్యాపార చెల్లింపులు సైతం అందుబాటులో ఉంటాయి.
- సుకన్య సంమృద్ధి యోజనను విస్తరించడానికి ఈ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఎంతగానో దోహదపడుతుంది.
- నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్.పి.సి.ఐ.) భారత్ బిల్ పేమెంట్ సిస్టంలో ఉన్న పొన్లు, డి.టి.హెచ్ వంటి సుమారు వంద సంస్థలకు బిల్లులు చెల్లించే సదుపాయం ఈ పేమెంట్స్ బ్యాంకులో కలదు.
- ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్(ఐ.పి.పి.బి.) మొబైల్ బ్యాంకింగ్ యాప్, ఏ.టి.ఎం. డెబిట్ కార్డు, ఐ.వి.ఆర్. కార్డులను కూడా ఖాతాదారులకు అందించనుంది.
- వీటితో పాటు ఖాతాదారుడికి క్యూ.ఆర్ కార్డును కూడా అందించనున్నారు. వీటికి బయోమెట్రిక్‌ను దీని వల్ల ఖాతాదారుడు ఎవరైనా కార్డు పోగొట్టుకున్నచో ఇతరులు దానిని ఉపయోగించలేరు.
- పదేళ్ళ వయస్సు దాటిన ఎవరైనా కె.వై.సి. నమోదు చేసుకొని ఆన్‌లైన్‌లో లేదా ఎంపిక చేయబడిన తపాల కార్యలయాలలో పోస్టల్ పేమెంట్ బ్యాంకింగ్ ఖతాలను ప్రారంభించవచ్చు.

ఈ ఏడాది చివరకల్లా 1.55 లక్షల పోస్టాఫీసులకు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్(ఐ.పి.పి.బి.)లకు విస్తరింపజేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక అక్షరాశ్యత దిశగా ప్రభుత్వం ముందుకు తీసుకువెలుతుంది.

**దొడ్డి కుమార్**
జూకల్ గ్రామం
శంషాబాద్, రంగారెడ్డి జిల్లా




# ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (PFMS)

**ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ ప్రస్తుత పరిమితి**

√ కేంద్ర రంగ పథకాల నిధుల సమక్షంలో కేంద్ర బడ్జెట్ వ్యయము రూ.6,66,644 కోట్లు అనగా 30% కేంద్ర వ్యయములో ఆర్థిక సంవత్సరము 2017-18 వరకు అయినది.

√ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల్లో 300 పథకాల పైచిలుకు ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థలో రూ.2.91 లక్షల కోట్లు పైచిలుకు వివిధ పథకాల వ్యయమును (నిధులను నేరుగా లబ్ధిదారులకు (DBT) ద్వారా చెల్లించడమైనది.

√ ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ ద్వారా రూ.34.19 కోట్లు లబ్ధిదారులకు నేరుగా 21.72 లక్షల పథకాల అమలు రిజిస్టరు ఏజన్సీల ద్వారా చెల్లింపులు జరుపబడినవి.

**ప్రజా ఆర్థిక వ్యవస్థ బలోపేతము**

1. ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ పెద్ద బలోపేతమైన ఏకైక సామర్థ్యం గల లబ్ధిదారులకు, విక్రేతలకు వారి యొక్క బ్యాంకు ఖాతాలలో నేరుగా లబ్ధి మొత్తము కోరు బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా జమ చేయడం జరుగుతుంది.
2. ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ కోర్ బ్యాంకింగ్ ద్వారా ఈ క్రింది ప్రభుత్వ ప్రజా రంగ సంస్థలలో సమన్వయ పరచడమైనది.
   ఎ. ప్రభుత్వ ప్రజారంగ బ్యాంకులు
   బి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
   సి. బహుల ప్రైవేటు రంగ బ్యాంకులు
   డి. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా
   ఇ. భారత తపాళ సంస్థ
   ఎఫ్. సహకార బ్యాంకులు

**రిజిస్ట్రేషను ప్రక్రియ**

**స్టెప్-1**

1. ముందుగా అంతర్జాలములో www.pfms.nic.in-website లో అనుసంధానించాలి.
2. రిజిస్ట్రేషన్ ఏజెన్సీని క్లిక్ చేయవలెను
3. సూచించిన సూచనలను జాగ్రత్తగా అన్వయించవలెను
4. ఏజన్సీ యొక్క వివరములకు ఈ క్రింది వివరించిన విధంగా నమోదు చేయవలెను.
   - రిజిస్ట్రేషను గుర్తింపు
   - రాష్ట్రం మరియు కేంద్ర సంస్థ
   - ఏజన్సీ పేరు (ఉ॥ తెలంగాణ స్టేట్ రూరల్ డెవలప్‌మెంట్)
   - జి.ఓ.నెం. మరియు విడుదల చేసిన సంబంధిత డిపార్ట్‌మెంట్ పేరు
   - జి.ఓ. విడుదల చేసిన తేది నమోదు చేయవలెను
   - సంబంధిత రాష్ట్రము యొక్క పేరు నమెదు చేయవలెను.
   - జి.ఎస్.టి.నెం. మరియు Income Tax టాన్ నంబరు
5. సంబంధిత కార్యనిర్వహణ అధికారి లేక సంబంధిత శాఖ అధిపతి పేరు మరియు సంస్థ ఇ-మెయిల్ ఐ.డి. మరియు అధికారి ఇ-మెయిల్ ఐడి ని సంబంధిత విషయములతో పూరించవలెను.
6. సంస్థ లబ్ధి పొందు పథకమును ఎంచుకోవడం (ఉ॥ బేటి బచావో)
7. సంస్థ యొక్క పేరు మరియు ఇతర అనుబంధ సంస్థలను నమోదు చేయడము మరియు సంబంధిత బ్యాంకు ఖాతా వివరములను నమోదు చేయవలెను.
8. పై మొత్తము వివరములను నమోదు చేసి అంగీకరించి సమర్పించవలెను. వెంటనే ఏజన్సీని విజయవంతముగా నమోదు చేయడమైనది అనే సందేశమును చూడవచ్చును.

**స్టెప్-2**

◆ పై నమోదు తరువాత సంబంధిత భారత ప్రభుత్వ నియంత్రణ విభాగము ఆమోదింపబడుతుంది.

◆ సంబంధిత నియంత్రణ విభాగ ఆమోదముతో నమోదు ఏజన్సీకు UID (Unique ID), login ID మరియు పాస్‌వర్డ్ సంబంధిత ఇ-మెయిల్ ఐడికి పంపబడుతుంది.

◆ సంబంధిత నియంత్రణ విభాగము నిధుల విడుదల నేరుగా ఏజన్సీ నమోదు చేసిన బ్యాంకు ఖాతాలోజమ చేయడం జరుగుతుంది.

**అశోక్ కాట్కర్**
అకౌండెంట్. టిఎస్ఐఆర్డి

# బంగారు బతుకమ్మ



తెలంగాణ రాష్ట్ర ప్రజల సాంస్కృతిక, వారసత్వ, సాంప్రదాయాల ప్రతికయే బతుకమ్మ పండుగ. పూలనే దేవతగా పూజించే పూల పండుగయే బతుకమ్మ అశ్వయుజ మాసంలో మహాలయ అమావాస్యనాడు ప్రారంభమై నవమినాడు బతుకమ్మ పండుగ ముగుస్తుంది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తొమ్మిది రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రూపంలో బతుకమ్మను కొలిసి మొక్కుతూ పెళ్లికాని యువతులు మంచి భర్తలను ప్రసాధించమని, పెళ్ళి అయిన పడుచులు కలకాలం ఐదోతనం ప్రసాధించమని గౌరి మాతకు మొక్కి పోయిరా... బతుకమ్మ పోయిరావమ్మ బంగారు బతుకమ్మ పోయిరావమ్మ.... అంటూ సాగనంపుతారు

**పురాణగాథ :-**

పూర్వము దక్షిణ భారతదేశాన్ని చోళచక్రవర్తి ధర్మాంగుడు అనే రాజు పరిపాలిస్తుండేవాడు. అతని భార్య సత్యవతి నూరు నోములు నోచి నూరుగురు బిడ్డలను కన్నది. వారంత రాజ్య సంరక్షణలో శత్రువుల చేతిలో హతులయ్యారు. దినితో ఆ దంపతులు అనేక పూజలు, తపస్సులు చేయగా లక్ష్మీదేవి ప్రత్యక్షమై వరం ఇస్తుంది. ఆమె అనుగ్రహంతో సత్యవతికి లక్ష్మీదేవి బిడ్డగా జన్మిస్తుంది. ఆమెను దీవించిన దేవులందరు "బతుకమ్మ" అనే పేరుతో బతుకును ప్రసాధించే తల్లి అని పిలవసాగారు. శ్రీ మహావిష్ణువు చక్రాంకుడనే పేరుతో జన్మిస్తాడు దర్మాంగుడి ఇంటికి ఇల్లరికం వచ్చి రాజ్యంలోని ప్రజలను కాపాడుతూ ప్రజలంతా సుఖఃసంతోషాలతో జీవిస్తారు. అనే కథ ప్రాచుర్యంలో ఉంది.

**తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలు వాటి ప్రత్యేకతలు :-**

బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు తంగేడు, గునుగు, గుమ్మడి, బంతి, చేమంతి మరియు వివిధ రకాల పూలతో పేర్చి తొమ్మిది ప్రత్యేకమైన పేర్లతో, ప్రత్యేక నైవేధ్యాలతో కొలిసి మొక్కుతారు.

**మొదటి రోజు :-**

మహాలయ అమావాస్య రోజున ప్రారంభం అయిన రోజును "ఎంగిలిపూల బతుకమ్మ" అనే పేరుతో పిలుస్తారు. నువ్వులు, నూకలు, బియ్యం పిండితో తయారు చేసిన నైవేధ్యంను అమ్మవానికి సమర్పిస్తారు.

**రెండవ రోజు :-**

బతుకమ్మ రెండవ రోజును "అటుకుల బతుకమ్మ" అని





పిలుస్తారు. చప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో కూడిన నైవేధ్యంను సమర్పిస్తారు.

**మూడవ రోజు :-**

బతుకమ్మ సంబరాలలో మూడవ రోజును "ముద్దపువ్వు బతుకమ్మ" అని పిలుస్తారు. ముద్దపూలు, పాలు, బెల్లంతో కలిపి నైవేధ్యాన్ని సమర్పిస్తారు.

**నాలుగవ రోజు :-**

బతుకమ్మ పండుగలో భాగంగా నాలుగవ రోజు "నాన బియ్యం బతుకమ్మ" అని పిలుస్తారు. నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేధ్యంగా సమర్పిస్తారు.

**ఐదవ రోజు :-**

బతుకమ్మ ఐదవ రోజను "అట్ల బతుకమ్మ" అని పిలుస్తారు. అట్లను నైవేధ్యంగా సమర్పిస్తారు.

**ఆరవ రోజు :-**

ఈ రోజు బతుకమ్మ అలుక పూనుతుంది. కనుక ఈ రోజు బతుకమ్మకు ఎటువంటి నైవేధ్యం సమర్పించరు. అందుకే ఆరవరోజు "అలిగిన బతుకమ్మ" అని పిలుస్తారు.

**ఏడవ రోజు :-**

ఏడో రోజు "వేపకాయల బతుకమ్మ" అని పిలుస్తారు. బియ్యం పిండితో తయారు చేసిన పిండి వంటలను నైవేధ్యంగా సమర్పిస్తారు.

**ఎనిమిదవ రోజు :-**

బతుకమ్మ పండుగలో భాగంగా ఎనిమిదవ రోజును "వెన్న ముద్దల బతుకమ్మ" అని పిలుస్తారు. నువ్వులు, నెయ్యి, బెల్లం, కలిపిన పదార్థాలతో నైవేధ్యంగా తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.



**తొమ్మిదవ రోజు :-**

బతుకమ్మ సంబరాల చివరి రోజును "సద్దుల బతుకమ్మ" అని పిలుస్తారు. సద్దుల బతుకమ్మ రోజున కొబ్బరి, నువ్వుల అన్నం, పులిహోర, పెరుగుతో వంటకాలు తయారు చేసి నైవేధ్యంగా సమర్పిస్తారు.

తొమ్మిది రోజులపాటు ఒక జాతరలా రాష్ట్రమంతటానే కాక విదేశాలలో కూడా ఆడపడుచులు బతుకమ్మను తీరొక్క రంగుపూలతో, ఆరొక్క పాటలతో ఎంతో సంబరంగా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.

డి. అనురాధ



# పోషకాహారం - దాని ప్రాముఖ్యత

మన భారతదేశ జనాభా ఇప్పటికే 130 కోట్లు సంఖ్యను దాటింది. మానవ వనరులలో ఇంచుమించు 65% మంది యువత ఉన్నట్లు అనేక గణాంకాల ద్వారా తెలుస్తున్నది. మానవ వనరులు ఆరోగ్యవంతముగా, మంచి ఉత్పాదకత శక్తి గలవారుగా తయారు చేయగలిగినట్లైతే రాబోయే కొద్ది సంవత్సరాలలో మన భారతదేశాన్ని ప్రపంచంలోకెల్లా అతి శక్తివంతమైన దేశాలలో ఒక్కటిగా రూపొందించుకోవచ్చు.

పోషకాహార ప్రాముఖ్యత వేదకాలము నుండి విస్తృత ప్రచారములో ఉన్నది. "తగిన పరిమాణములో ఆహారాన్ని తీసుకున్న వ్యక్తి జబ్బులు లేకుండా మానసికంగా చురుకుదనాన్ని పొంది దీర్ఘాయుష్కుడవుతాడు. అతనికి పుట్టిన పిల్లలు ఏ జబ్బు అంగవైకల్యం లేకుండా, ఆరోగ్యంగా పుడతారు. అని మహాభారతంలో వివరించడం జరిగింది.

మన భారతదేశంలో అనేక కార్యక్రమాల ద్వారా ఇంచు మించు ప్రతి ఒక్కరికి ఆహారం అందుబాటులోకి తేగల్గినప్పటికి ఇంకా పోషకాహారలోపం మరియు తద్వారా ఉత్పన్నమయ్యే వ్యాధులు మనల్ని వ్యక్కిరిస్తూనే ఉన్నాయి. ఈ సమస్యను పారదోలాలి అంటే సమాజంలో విస్తృతంగా ఆహారం గురించి అది మన శరీరంలో నిర్వహించే విధుల గురించి వివిధ దశలలో మనుషులు తీసుకోవాల్సిన ఆహారం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

మనం నోటి ద్వారా లోపలికి తీసుకునే పదార్థాలను ఆహారంగా భావించవచ్చును. ఈ ఆహారాన్ని మనం ఎప్పుడు ఆకలి అనిపిస్తే అప్పుడు తీసుకోవడం జరుగుతుంది. ముందుగా ఆహారాన్ని తీసుకోవడం వలన ఆకలి తీరి మానసిక ప్రశాంతతను పొంది తదుపరి ఆహారం జీర్ణప్రక్రియకులోపై కొన్ని రసాయన పదార్థాల రూపంలో విభజించబడతాయి. ఈ రసాయనాలను మనం పోషకాలు అంటాము. ఈ పోషకాలు మన శరీరంలో వివిధ రకాల క్రియలను నిర్వహిస్తూ మనం ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడతాయి.

ముఖ్యమైన పోషకాలు ఏమనగా పిండి పదార్థాములు (కార్బోహైడ్రేట్స్) కొవ్వు పదార్థాలు, మాంసకృత్తులు(ప్రోటీన్స్), విటమిన్లు మరియు ఖనిజ లవణాలు(మినరల్స్) గా గుర్తించ వచ్చును. వీటిలో మన శరీరానికి పిండి పదార్థాలు (మ్యాక్రోన్యూ ట్రీయన్స్) అధిక మోతాదులో అవసరం అవుతాయి. విటమిన్స్ మరియు ఖనిజ లవణాలు మన శరీరానికి అతిస్వల్ప మోతాదులో అవసరమౌతాయి. వీటిని మనం సూక్ష్మపోషకాలు (మైక్రోన్యూట్రియన్స్) అంటాము. మనం ఇప్పుడు ఏ ఆహార



పదార్థాలను తీసుకుంటే ఏ ఏ పోషకాలు మన శరీరానికి అందుతాయో అవి మన శరీరంలో ఏ విధమైన విధులు నిర్వహిస్తాయో తెలుసుకుందాము.

1. ధాన్యాలు (బియ్యం, గోధుమాలు, మొదలగునవి)
2. చిరు ధాన్యాలు (జొన్నలు, రాగులు, సజ్జలు,మొదలగునవి)
3. పప్పుదినుసులు (కందులు, పెసర్లు, శనగలు, మినుములు మొదలగునవి)
4. కూరగాయలు, ఆకుకూరలు, దుంపలు, పండ్లు మొదలగునవి
5. జంతువులు మరియు జలచరాలు ద్వారా పొందే ఆహారం (పాలు, పాలపదార్థాలు, పౌల్ట్రిఉత్పత్తుల ద్వారా పొందె ఆహారము అన్ని రకాలైన మాంసము, సముద్రపు ఉత్పత్తులు, ఆక్వా, చేపలు, రొయ్యలు మొదలగునవి)
6. నూనెలు మరియు క్రొవ్వులు (నూనెలు, క్రొవ్వులు, వెన్న, నెయ్యి, వనస్పతి, మొదలగునవి)
7. చెక్కర, బెల్లం మొదలగునవి



8. సుగంధ ద్రవ్యాలు మరియు మసాలాలు

పైవన్ని మనిషికి ప్రతి రోజు అత్యావశ్యకము అన్ని అభించాలి అంటే తీసుకోవలసిన సమతుల ఆహార పదార్థాలలో ఉండా ల్సినవి

1. పిండి పదార్థాలు
2. క్రొవ్వు పదార్థాలు
3. మాంసకృత్తులు
4. విటమినులు (ఎ.బి.సి.డి.ఇ.కె.)
5. ఐరన్, అయోడిన్

పైవన్ని రోజు తీసుకునే ఆహారంలో ఉండేటట్లు చూసుకోవాలి.

అలాగే ఆహారంతో పాటు ఆరోగ్యం సరిచూసుకోవడం, వ్యాయామము, యోగ, లాంటివి చేస్తే ఆహార వ్యవహార నియమాలు పాటించినట్లైతే సంపూర్ణ ఆరోగ్యము దక్కుతుంది. దీని కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరము ఒక ప్రాముఖ్యమైన నినాదంతో అక్టోబర్ మాసంలో ప్రపంచ పోషకాహార ఉత్సవాలు, పక్షోత్సవాలు, గ్రామ పంచాయతీల ద్వారా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి, ర్యాలీలు తీసి నినాదాల ద్వారా గ్రామస్తులందరికి పోషకాహార ఉపయోగాలు, వాటి వలన కలిగే ప్రయోజనాలు అంగన్‌వాడీల ద్వారా ఆశా వర్కర్‌ల ద్వారా ఐ.సి.డి.ఎస్ పథకం ద్వారా మహిళా సంఘాలు, గ్రామస్తులు యువకుల ద్వారా గ్రామ పంచాయతీలలోని ప్రజలందరికి ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అందరికి పోషకాహారం గురించి వివరించడానికి పోషకాహార మాసోత్సవాలు నిర్వహించు చున్నది.

**– జి.రామేశ్వర్ రావు**

జిల్లా శిక్షణా మేనేజర్, రంగారెడ్డి జిల్లా




# అందరి సౌభాగ్యం కోసం అందరి భాగస్వామ్య ప్రణాళిక

ఈ మధ్య కాలంలో చాలా మంది భాగస్వామ్య ప్రణాళిక గురించి మాట్లాడుతున్నారు. భాగస్వామ్యం అంటె ఏమిటి? ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళిక ఎందుకు చేయాలి? భాగస్వామ్యం ప్రణాళిక తయారీలో ఎవరి భాస్మామ్యం కావాలి అనే విషయాలను మనం ఇప్పుడు చర్చించుకుందాము.

కేంద్రీయ ప్రణాళికల నుండి వికేంద్రీయ ప్రణాళికలకు మారడం అనేది అనేది నేడు అంతర్జాతీయ సహకార విధానములో అధునాతన ప్రక్రియగా ప్రతిబింబిస్తుంది. సుస్థిర అవృద్ధికి వినియోగ దాఁదరుల భాగస్వామ్యం అత్యవసరమని నేటి ఆలోచన. నాడు శిలా శాసనాల వంటి నియమాలు మరియు పద్దతులు కేంద్రాయ ప్రణాళిక రచనా విధానములు అన్నియు నిధులు ఇచ్చే వారి చెప్పు చేతలలో ఉంటాయి. ధాతలు వారికి నచ్చిన కార్యక్రమాలే చేయాలని పట్టుబడుతుంటారు. సహజంగా పథకాల ప్రాధామ్యాలు, అవసరాలు, హద్దులు, షరతులు నిర్ణయించేది కేంద్రీయ స్థానములో అధికారములో ఉన్న వారు మరియు ఉద్యోగులు తమ స్వంత గ్రాహ్యత అవగాహన మేరకు నిర్ధారిత లబ్దిదారులకు ఏది కావాలో నిర్ణయించడం జరుగుతుంది. ఇది ఇచ్చే వారి ఇష్టాయిష్టాలపై ఆధార పడి ఉంటుంది.

**భాగస్వామ్యం అంటె ఏమిటి?**

మేధావుల ఆలోచన ప్రకారము భాగస్వామ్యం అంటె...... ప్రపంచబ్యాంకు ప్రకారం. **"....ప్రాధాన్యత నిర్ణయంలో, విధాన నిర్ణయంలో, నిధుల కేటాయింపులో, మరియు వస్తుసేవలను పొందుటలో అనుభవ దారులు (వాటాదారులు) ప్రభావితం చేసి యాజమాన్యంలో పాలుపంచుకొనుట"**

ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమాల సంస్థ ప్రకారము, **"....ప్రజలు వారి జీవితాలను ప్రభావితం చేయు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు రాజకీయ విషయాలలో తమకు తాము మమేకం కావడం."**

ఆర్థిక మరియు సహకాభివృద్ధి సంస్థ ప్రకారం.**" బయటనుండి నిర్వచించబడిన ఎజండా యొక్క ఆధిపత్యం కంటె, వేరు వేరు వాటాదారులు కలసి, వారి మధ్య సంభాషణల ఆధారంగా చేయు కార్యక్రమం. దీనికి సంప్రదింపులు అవసరమవుతాయి."**

మరో నిర్వచనము ఏమిటంటె **"భాగస్వామ్యం అంటె, ప్రజలందరి భాగస్వామ్యంతో, ప్రజలు మరియు సమూహాలు కలసి సమిష్టి నిర్ణయానికి రావడానికి మధ్య సమాచార పద్దతిగా పనిచేస్తుంది."**

**"భాగస్వామ్యం"** అంటె కేవలం బయటి వారు, ప్రజలు ఏది మంచిదని నమ్ముతారో దానినే తీసుకొమ్మని **"సమాచారం ఇవ్వడం, లేక సలహాలు ఇవ్వడం, సూచించడం, ప్రోత్సహించడం, అవగాహణ కల్పించడం"** మాత్రమే కాదు

వాటాదారులు, దేనిలోనైతే వారి వాటా కలదో దానిలో వారు ప్రత్యక్షంగా గాని వారి ప్రతినిధి ద్వార చెప్పగలిగే పద్ధతినే **"భాగస్వామ్యం"** అంటారు.

**భాగస్వామ్యం ఎందకు?**

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే ప్రభువులు,అంటె పాలించువారు అని అర్ధం. ప్రజలే ప్రభువులు అని చాలామంది రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచార సమయములో వాడుతుంటారు. కాని ప్రజా ప్రతినిధులగా ఎన్నికైన తరువాత ఆ మాటను మర్చిపోయి ప్రజా ప్రతినిధిగా కాకుండా ఒక నియంతా మారి ప్రజల మాటను వినని నాయకులు ఈ రోజులలో చాలామందే ఉన్నారు.

సాధారణంగా ఏ ప్రభుత్వానికైన నిధులు అందేది ప్రజలు పన్నులు చెల్లించడం ద్వారానే అనే విషయము చాలా మందికి తెలుసు. పన్నులు చెల్లించడం ప్రజలు ద్వార దేశ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు అవుతున్నారు అంటె జాతీయ ఆదాయములో ప్రజలకు వాటా ఉంటుందన్న వాస్తవాన్ని ఎవరు కాదనలేరు.

అందుకే ప్రజలు పన్నుల రూపేనా కేంద్ర ప్రభుత్వానికి చెల్లించిన సొమ్మును తిరిగి ప్రజోపయోగం కొరకు రాష్ట్రాలకు పంపిణీ చేయుటకు గాను పంపిణీ విధానమును నిర్ణయించుటకు కొరకు, భారత రాష్ట్రపతి, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి, కేంద్ర ఆర్థిక సంఘమును నియమించాలని రాజ్యాంగములోని 280 అధికరణం సూచిస్తుంది. 73వ రాజ్యాంగ సవరణ ద్వార ఈ అధికరణంలో 3(బి.బి) చేర్చడం ద్వార కేంద్ర ఆర్థిక సంఘం పరిధిలోకి పంచాయతీను కూడా తీసుకు రావడం





వలన 10వ ఆర్థిక సంఘం మొదటిసారిగా పంచాయతీలకు కూడా కేంద్రం సంచిత నిధినుండి వాటాను నిర్ణయించి పంచాయతీల ఆర్థిక స్థితిని మెరుగు పడుటకు కారణమైనది. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు చెల్లించిన సొమ్మును స్థానిక ప్రభుత్వాలైన జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు మరియు గ్రామపంచాయతీలకు రాష్ట్ర సంచిత నిధినుండి పంపిణీ చేయు పద్ధతిని నిర్ణయించుటకు గాను రాష్ట్ర గవర్నరు రాష్ట్ర ఆర్థిక సంఘమును నియమించాలని రాజ్యాంగములోని 243(ఐ) సూచిస్తుంది. కేంద్ర ఆర్థిక సంఘం గాని రాష్ట్ర ఆర్థిక సంఘం గాని పంచాయతీలకు మరియు నగర పాలికలకు నిధులు కేటాయించుటకు సిఫారసు చేయుట ద్వార ప్రజలు చెల్లించిన సొమ్మును ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజాభీష్టం మేరకు నిర్వహించుటకు ప్రజలకు అతిచేరువలో ఉన్న పంచాయతీలకు మరియు నగరపాలికలు అందుబాటులో ఉంచడం జరుగుతుంది. అందుకొరకు ప్రజలకు అతి చేరువలో ఉన్న ప్రభుత్వాలైన పంచాయతీలు కాని నగరపాలికలు గాని ప్రజావసరాలను తీర్చుటకు ఆ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. అలా ఖర్చు చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు జరుగు కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తాయి.

వారసత్వ హక్కు ద్వార వచ్చిన ఆస్తిని ఎలాగైతే వారుసులు తమ ఆస్తిగా భావిస్తారొ అలాగే జాతీయ ఆదాయములో తమవాటా కూడా ఉంటుందని ప్రతి పౌరుడు తెలుసు కొని తమ ఆవాస ప్రాంత అభివృద్ధికి గాని తమ కుటుంభం యొక్క సంక్షేమం కొరకు ప్రణాళిక తయారు చేయు సమయములో తమవారంత కలసి వారి ప్రతిపాదనలను వినిపించాలి. లేకుంటె

పెద్దలు అన్నట్లు మనం మాట్లాడకపోతె ఎదుటి వారు మాట్లాడుతారు అను నానుడి ప్రకారం మన అవసరాలు కొరకు ప్రతిపాదనలు చేయు వారు లేక వేరే వారి ఒత్తిడి లోనై ప్రణాళిక చేయు వారు వారి ప్రతిపాదనలు తీసుకొని వారి అవసరాలు తీర్చేందుకు ప్రణాళిక రచన చేస్తారు. అలాగే మన అవసరాలు తీరడానికి సంవత్సరాలు ఆగాల్సి రావచ్చు.

ప్రపంచబ్యాంకు చెప్పినట్లు ఒక్క ప్రణాళిక తయారు చేసేటపుడు పనులను ప్రాధాన్యీకరణ కొరకు మనం ప్రభావితం చేయుట వలన మన అవసరాలను తీర్చుటకు కావలసిన ప్రతిపాదనలను ప్రణాళికలో పొందిపర్చినంత మాత్రాన మనం భాగస్వామ్యం అయినట్లు కాదు. ఎందుకంటె అవసరాలు తీర్చుకొనుటకు కావలసిన పనులు చేయు సమయములో కూడా మన భాగస్వామ్యం తప్పకుండా ఉండాలి లేకుంటె చేయు పని మన పర్యవేక్షణ లేకుండా చేసినపుడు పనులు చేయువారు లభాపేక్షతో పనులను నాసిరకంగా చేసిన చేయకుండా ఆపేసిన మన అవసరాలు పూర్తిగా తీరవు. పని నాసిరకంగా చేసినచో అది అతి తక్కువ సమయములో చెడిపోయి మరలా అవసరాలు తీరుట కొరకు మనం కొన్ని సంవత్సరాలు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుంది. అంతేకాకుండా చెడి పోయిన పనికి మళ్ళీచేయాలి అంటె అదనపు నిధులు కావాలి దానికి ప్రజలు అదనపు పన్నులు చెల్లించాల్సి వస్తుంది. అందకే "ఇంటి నిర్మాణ సమయంలో మట్టిపనికైన ఇంటి వాడు ఉండాలి" అని మన పూర్వీకులు చెప్పేవారు. అందువలన మనం చెల్లిస్తున్న పన్నులో ప్రతి రూపాయి సద్వినియోగం కావలంటె, ప్రభుత్వం ముఖ్యంగా స్థానిక ప్రభుత్వం అమలు చేయు ప్రతి కార్యక్రమములో ఆ వూరి పౌరుల భాగస్వామ్యం లేకపోతే పారదర్శకత లోపించి నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. అలా జరగడం వలన మనం చెల్లించిన పన్నుల ద్వార అభివృద్ధి అనుకున్నంతా జరగకపోవడానికి కారణం ప్రజల భాగస్వామ్యం లేకపోవడం కూడా ఒక కారణం అవుతుంది అంటె భాగస్వామ్యం అవసరం ఎంత ఉందో మనం అర్థం చేసుకోవాలి. అందుకే పన్ను చెల్లించుటలో ఎలాగైతే మనం భాగస్వాములము అవడం ద్వార దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్ఠికి మనం కారకులం అవుతున్నామో అలాగే మన వూరు సుస్థిర అభివృద్ధికి తద్వార దేశ అభివృద్ధికి కూడా కారకులం కావడానికి మనందరం ప్రణాళిక తయారీ వివిధ దశలలో భాగస్వాములు అవడం తప్పనిసరి అని అందరు గుర్తుంచుకోవాలి. లేకుంటె పొమ్మొకడిది షోకు ఒకడిది అవుతుంది అంతె కాకుండా మన వూరి అభివృద్ధి ఆకాంక్షను మనం విడిచిపెట్టుకోవలసి వస్తుంది.

**భాగస్వామ్యం వలన కలుగు ప్రయోజనాలు.**

భాగస్వామ్యం వలన అవసరాలు తీర్చుకొనుటకు మనకు స్పందించడం అలవాటు అవుతుంది, తద్వార మనం సహాయము కొరుకు అడగం మెదలవుతుంది అంతే కాకుండా ప్రజల తమ అవసరాలను తీర్చడానికి డిమాండు చేయడానికి నాంది పలుకుతారు. దాంతో ఒకరి చూసి మరొకరు ముందుకు రావడంతో జనసమీకరణ కూడా జరుగుతుంది. జనసమీకరణ జరగడం వలన ఆ వూరి నిజమైన అవసరాలు బయటకు వస్తాయి. ఆ అవసరాలనే మనం ప్రాధాన్యీకరణ చేయడంతో నిజమైన అవసరాలను తీర్చుకోవడానికి కావలసిన నిధులను మనం ప్రణాళికలో కేటాయిస్తాము. మనం చెప్పడం వలన ప్రణాళికలో మన అవపరాలను చేర్చడంతోనే ఒక విధమైన స్వంతభావన మనలో మొదలవుతుంది. ఇది నాది అనుకోవడంవలన స్వయం గౌరవము నెలకొంటుంది. మనం చెప్పడం వలన జరుగు పరిణామాలకు మనం సంతోష ఇతరులకు కూడా మనం చేసిన పనిని చెప్పడం వలన వారు కూడా భాగస్వామ్యంను కోరుకుంటారు. దాంతో చేయబోయే పనులు సుస్థిరంగా ఉండడాని మనందరము కృషిచేస్తాము. ఒకరి తరువాత ఒకరు భాగస్వాములు కావడానికి ముందుకు రావడం వలస ఇంకా మంచి నిర్ణయాలు తీసుకోడానికి ఆస్కారం ఏర్పడుతుంది. సమాజంలో అందరూ భాగస్వాములు కావడం వలన సమాజ సాధికారత ఏర్పడుతుంది. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు చేయడం మొదలవుతుంది దాంతో కేంద్రీయ ప్రణాళిక వలన జరిగిన అభివృద్ధి కంటె సత్వర అభివృద్ధి సాదించడానికి వీలవుతుంది. అంతే కాకుండా స్థానికుల అలోచనలను ఇతరులతో పంచుకోవడం మరియు బాద్యతలను పంచుకోవడం వలన స్థానికంగా ఉన్న ఆర్థిక, మానవ మరియు సహజ వనరులను సద్వినియోగం చేసుకొవడానికి వీలు కలుగుతుంది. మనం జోక్యం చేసుకోవడం వల్లనే ప్రణాళికలో మన అవసరాలు



చేర్చారు అనే భావన ద్వార మనపై మనకు విశ్వాసం కల్గేలా చేస్తుంది. ప్రతివారికి విశ్వాసం పెరగడంతో ప్రణాళికల తయారీలో పెద్దమొత్తంలో జనసమీకరణ కావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. వాస్తవాలను నిర్లక్ష్యము చేయడం ద్వార కలుగు నష్టాలను తగ్గించడానికి వీలు కలుగుతుంది. మొదటి నుండి ముఖ్యమైన వారి ప్రమేయంతో ప్రణాళిక రచన సాగడం వలన సత్ఫలితాలను పొందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుంది. సమాజ సభ్యుల మాట వినడానికి అవకాశము కలుగుతుంది. దీని వలన ప్రణాళిక తయారీ పరిజ్ఞాణము మించి అక్కడ ప్రజలకు ఉన్న నైపుణ్యాలను బయటకు తీసుకువస్తుంది.

సమాజంలోని సభ్యులందరిని ఒక వేదిక మీదికి తీసుకురావడానికి పనిచేస్తుంది. ఇది సాధారణంగా అక్కడి సంస్థల లేక సమాజం యొక్క లక్ష్యాలను మరియు ఉద్దేశ్యాలను తెలియజేస్తుంది. ఇది సమాజములోని ప్రతి ఒక్కరి గౌరమును పెంచుతుంది. నిజానికి భాగస్వామ్య ప్రణాళిక ప్రభావవంతంగా తయారు చేయాలి.అంతిమంగా ప్రజలు కోరుకున్న విధంగా పనులు పూర్తిచేస్తారు.

**భాగస్వామ్యం - అవాంతరాలు.**

భాగస్వామ్య ప్రణాళిక విధానము చాలా సమయము తీసుకుంటుంది. ఎందుకంటె దీని మంచిచెడులను వివరించడానికి చాలా సమయం పడుతుంది. అలాగే దాని ఫలితాలను తెలుసుకోవడానికి కూడా చాలా సమయం పడుతుంది. మేధావులు చెప్పిన దానికి సమాజ సభ్యులు అంగీకరించకపోవచ్చు. సమాజం మరియు దాని సభ్యులు చాలా అవగాహణ అవసరమవుతుంది. దురభిప్రాయంతో ఉన్న ఒకే ఒక వ్యక్తి మొత్తం ప్రక్రియను పాడు చేసి శిథిలావస్థకు తీసుకు రావచ్చును. సరైన వ్యక్తులందరిని ఒకే వేదికి మీదికి తీసుకురావడానికి భరోసా ఇవ్వడం చాలా కష్టం. భాగస్వామ్య ప్రక్రియ చేయడానికి చాలా ఓపిక మరియు నిబద్ధత కావాలి. ఈ ప్రక్రియ చాలా క్లిష్టమైనది ఇది సులభంగా అందరికి అర్థంకాదు. ఇది అందరికి అర్థమయ్యేలా చెప్పడం కొరకు చాలా మానవ వనరులను ఉపయోగించవలసి ఉంటుంది, దానికి గాని ఎక్కువ ఖర్చు చేయాల్సి రావచ్చు. అందుకే ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తిచేయుటకు దృఢమైన నాయకత్వం కావాలి. సమాజ సభ్యులు అందరు కలసి మీరు మంచి నిర్ణయం అనుకున్నదానిని ఆమోదించక పోవచ్చును.

భాగస్వామ్య ప్రణాళిక ప్రక్రియలో ఎవరెవరు భాగస్వాములు కావాలి?

- మార్పు చెందాలి అని లక్ష్యంతో ఉన్నవారు
- మార్పు చేయాలని లక్ష్యంగా పెట్టుకుఉన్న సమాజ సభ్యులు
- లక్ష్య సమాజ సభ్యులందరు వారికొరకు మంచి నిర్ణయము తీసుకోగలరు అని సమాజ సభ్యులు ఎదురు చూసే వక్తులు.
- మార్పు మార్గదర్శకులు లేదా మార్పు ప్రతినిధి
- విధాన నిర్ణయం తీసుకొను వారు (గ్రామపంచాయతీ సభ్యులు)
- సమాజములో ప్రభావశీల వ్యక్తులు (ఆ సమాజంలో పెద్ద వారు, దొర, పటేలు, నాయకుడు)
- సమాజంలో మార్పుపూ ఆశక్తి చూపు వ్యక్తులు
- ఆ సంస్థ లేక సమాజం యొక్క సభ్యులు అందరు

పైన పేర్కొన్న వారందరు విధిగా ప్రణాళిక ప్రక్రియలో చురుకుగా భాగస్వాములు అయితే ఆ ప్రణాళిక తయారి మరియు అమలను సమర్థవంతంగా పూర్తిచేయగలుగుతారు తద్వార ఆ సమాజం ఆశించిన ఫలితాలను అందుకొంటారు. ఏది ఏమైనా మనం పన్ను చెల్లించుచున్నాము కాబట్టి, పొమ్ము మనది షోకు ఇంకొకరిది కాకూడదు అంటె ప్రజలందరు విధిగా ప్రణాళిక ప్రక్రియలో భాగస్వాములు అవుతేనే సమాజం ఆశించిన ఫలితాలను అందకుంటుంది.

**శ్రీరాముల శంకరయ్య**
విశ్రాంత డివిజనల్ పంచాయతీ అధికారి
సీనియర్ రిసోర్స్ పర్సన్. టి.యస్.ఐ.ఆర్.డి.




# ఛత్తీస్‌ఘడ్ పంచాయతీరాజ్ ప్రజా ప్రతినిధులకు (సర్పంచ్‌లు) - తెలంగాణాలో స్టడీ కమ్ ఎక్స్‌పోజర్ విజిట్

తెలంగాణలోని మోడల్ గ్రామపంచాయతీలు గ్రామీణ ప్రజానీకానికి అందిస్తున్న సేవలను మరియు సాధించిన పురోగతిని అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, స్వంత వనరుల అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం మొదలగు విషయములకై క్షేత్రస్థాయి సందర్శనకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సర్పంచ్‌లు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టిఎస్ఐఆర్‌డి) కి 160 మంది సర్పంచ్‌లు 4 బ్యాచ్‌లలో రాష్ట్రము సందర్శించుటకు వచ్చుచున్నారు. దానిలోని భాగముగా మొదటిబ్యాచ్ 33 మంది హాజరైనారు. అందులో 14 మంది మహిళా సర్పంచ్‌లు, 9 మంది పురుష సర్పంచ్‌లు. అక్టోబర్ 3 నుండి 7,2018 వరకు సందర్శనలో భాగంగా టిఎస్ఐఆర్‌డికి రావడం జరిగింది.

శిక్షణలోని షెడ్యూలు ప్రకారముగా సంస్థలో మొదటి రోజున నాయకత్వ లక్షణాలు, నాయకునికి కావలసిన ఉండవలసిన గుణాలు మరియు ఛత్తీస్‌ఘడ్ పంచాయతీరాజ్ చట్టం, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం వ్యత్యాసము, పీసా చట్టం విషయములపై క్లుప్తంగా అనుభవజ్ఞులైన శిక్షకులచే విశదీకరించడమైనది. రెండవ, మూడవ రోజులలో దేశంలోనే మోడల్ గ్రామపంచాయతీ అయిన వరంగల్ జిల్లాలో ఉన్న గంగదేవిపల్లిని సందర్శించడమైనది. గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు కమిటీల సభ్యులు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికారు. అచట గ్రామపంచాయతీలో ప్రజల భాగస్వామ్యంతో 21 కమిటీలు ఏర్పాటు చేసుకొని పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన, మద్యపాన నిషేదం, గుట్కా నిషేదం, ప్లాస్టిక్ నివారణ, మంచినీటి సౌకర్యం మొదలగు అన్ని కమిటీలతో అన్ని విషయములు సమగ్రముగా విశదీకరించడమైనది. గ్రామపంచాయతీ గంగదేవిపల్లి ఇన్ని విషయములలో పురోగతి సాధించుటకు ఎదుర్కొనిన ఇబ్బందులను మాజీ సర్పంచ్ మరియు గ్రామపంచాతీ సభ్యులు మరియు ఇతర సభ్యులు తెలియజేసినారు. త్రాగునీరు ప్లాంట్ వద్ద గల ఎనీ టైం వాటర్ స్మార్ట్ కార్డ్ ద్వారా ఒక రూపాయకు 20 లీ॥ నీరు వచ్చునట్లు ఏర్పాటు చేసిన పద్ధతిని వారిని ఆకర్షించినది. సోలార్ ప్లేట్స్ ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద గల మోటార్లు మరియు నీటిని శుద్ధి చేయు ప్లాంటుకుకావలసిన విద్యుత్‌ను ఉపయోగించుకొనుట హర్షదాయకమైన పని. ఛత్తీస్‌ఘడ్ సర్పంచ్‌లను ఈ విషయాలు అమితముగా ఆకర్షించబడినవి. అక్కడ జరుగుచున్న ఉపాధిహామీ పథకం క్రింద సన్నకారు రైతులచే చేపట్టబడిన కూరగాయల తోట, అరటితోటను సర్పంచ్‌లందరు సందర్శించిరి. ఆ రైతులతో






సంభాషించి వారికి వారంనకు వచ్చు ఆదాయము రూ.10,000/- వీరిని ఎంతో ఆశ్చర్యపరచినది. దీనివలన చత్తీస్‌ఘడ్ సర్పంచులందరు తమ తమ గ్రామపంచాయతీలలో రైతులను ప్రోత్సహించి ప్రభుత్వం ఇచ్చునటువంటి సబ్సిడీ ద్వారా కూరగాయల తోటలను పెంపొందించుటకు ప్రోత్సహించుటకు నిర్ణయించుకొనడమైనది. క్షేత్రస్థాయి పనులన్నీ చూసి వరంగల్ పట్టణం నంద గల ప్రసిద్ధి గాంచిన భద్రకాళి అమ్మవారిని సందర్శించి హరిత కాకతీయ హోటల్ లో బస చేయనైనది. రెండవ రోజు హరిత కాకతీయ టూరిజం వారు చూపిన ఆదరణ మరియు మరియు అందించిన బ్రేక్‌ఫాస్ట్ రుచికి చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సర్పంచులందరు సంతోషం వ్యక్తం చేయడం జరిగినది. సుమారు 8.30 గంIIలకు ఉదయం హరిత కాకతీయ నుండి బయలుదేరి మార్గమధ్యములో ముందుగా నిర్ణయించిన కార్యక్రమము ప్రకారం యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయం సందర్శించడమైనది. మండల పరిషత్ అధ్యక్షురాలు మరియు జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యురాలు, అధికారులు సర్పంచ్‌ల బృందాన్ని సాధరంగా



ఆహ్వానించి, మండలంలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మండల పరిషత్ నందు గల అధికారాలు, విధులు, బాధ్యతలు సర్పంచ్‌లకు తెలియజేయడమైనది.

ఛత్తీస్‌ఘడ్ సర్పంచ్‌లు వారి రాష్ట్రంలో గల మండల పరిషత్ (జనపద్ పంచాయతీలో) ఉండే అధికారులు వారి బాధ్యతలను తెలిపినారు. ఛత్తీస్‌ఘడ్ పంచాయతీరాజ్ చట్టంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు జన్‌పధ్ పంచాయతీలో (మండల పరిషత్‌లో) సభ్యులుగా పొందుపరచడమైనది. కాని తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలో సర్పంచ్ మండల పరిషత్‌లో ఆహ్వానితులు మాత్రమే.

ఛత్తీస్‌ఘడ్ సర్పంచ్‌ల కోరిక మేరకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రము సందర్శించడమైనది. అచటి నుండి టిఎస్ఐఆర్‌డి కి రాత్రి 8.00 గంIIల వరకు తిరిగి చేరడమైనది.

5వ రోజు శిక్షణలో భాగంగా శ్రీమతి పౌసమి బసు, ఐ.ఎ.ఎస్, ముఖ్యకార్యనిర్వహణాధికారి, టిఎస్ఐఆర్‌డి సమక్షంలో గ్రూపు ప్రెజెంటేషన్‌లు మరియు ఫీడ్ బ్యాక్ తీసుకునే సమయంలో సర్పంచ్‌లు క్షేత్ర సందర్శనలో తెలుసుకున్న విషయాలపై చక్కగా స్పందించి గ్రామపంచాయతీలలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలన్నింటిని తమ తమ గ్రామపంచాయతీలలో అమలు చేయుటకు నిర్ణయించుకున్నట్లు తెలిపినారు. ముఖ్యకార్యనిర్వహణాధికారి, టిఎస్ఐఆర్‌డి వారితో ఎన్నో ముఖ్యఅంశములపై చర్చించడం జరిగింది. ఈ విధంగా మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమము ముగిసినది.

**బి. లింబగిరిస్వామి**
డిపిఓ (రిటైర్డ్), ఎస్.ఆర్.పి
సిడిపి&ఎ, టిఎస్ఐఆర్‌డి




# నా ఆరోగ్యం నా చేతుల్లో

అవసరమైన సమయాలలో చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం అంటే, వ్యాధులను రాకుండా నిలువరించే టీకా వేసుకోవడం వంటిది. చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం సులభతరమైన, అతి ముఖ్యమైన అతి తక్కువ ఖర్చుతో కూడుకున్న ఆరోగ్య భద్రతా విధానం. ఇంతటి ప్రాముఖ్యత కలినందుకు ప్రతి సంవత్సరం ప్రపంచ చేతుల శుభ్రతా దినోత్సవం అక్టోబర్ 15న జరుపుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించింది.

ప్రపంచ వ్యాప్తంగా 5 సంవత్సరాలు నిండకుండానే, ఏటా సుమారు 1.8 మిలియన్ చిన్నారులు అతిసార మరియు శ్వాస సంభందిత వ్యాధుల కారణంగా చనిపోతున్నారు. భారతదేశంలో సైతం ప్రతిరోజు 1000 మందికి పైగా చిన్నారులు, సులభంగా నివారించగల వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అతిసార, శ్వాసకోశ వ్యాధులు, ఇతర అనేక అంటువ్యాధులకు కారణం కలుషిత నీరు, కలుషిత వాతావరణం, పారిశుధ్య లోపం మరియు వ్యక్తిగత పరిశుభ్రత లోపం, చిన్నపిల్లలు, పాఠశాల విద్యార్ధులు, మహిళలు, వృద్ధులు మరియు ఇతర గ్రామీణ నిరుపేద కుటుంబాలకి చెందిన అనేక మంది ఇటువంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు . కానీ మనం గుర్తించవలసినదేమిటంటే ఈ ప్రాణాంతక వ్యాధులు కొన్ని చిన్న జాగ్రత్తల ద్వారా రాకుండా నిలువరించవచ్చు. ముఖ్యమైన సమయాలలో చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం, ఈ అంటువ్యాధులను నివారించగల ఒక సులభమైన మార్గం.

చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా సుమారు 50% పైగా అతిసార మరియు అనుబంధ వ్యాధులు 20 నుండి 30% శ్వాస సంబంధిత వ్యాధులు ఇంకా అనేక వ్యాధులను నివారించవచ్చు. ఖచ్చితంగా 15 నుంచి 20 సెకన్ల పాటు సోపు చేతిలో వుండే విధంగా మరియు చేతిలోని అన్ని ప్రాంతాలలో సోపు చేరి శుభ్రపరిచే విధంగా చేయడం అతి ముఖ్యమైన చర్యగా ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు వ్యాధుల పై పరిశోధనలు చేసే అనేక సంస్థలు నిర్ధారించాయి.

**ఏయే సమయాలలో సబ్బుతో చేతులు కడుక్కోవాలి.**

- ♦ భోజనం చేసేముందు
- ♦ మల మూత్రవిసర్జన చేసిన తర్వాత
- ♦ ఏదేని తినుబండారాను చేతితో తీసుకునే ముందు మరియు తినే ముందు
- ♦ అనారోగ్యంగా వున్నవారికి సేవ చేసే ముందు మరియు తర్వాత
- ♦ వంట వండే ముందు, కూరగాయలు లేక ఏదేని వంట సామాగ్రి తాకే ముందు

- తుమ్మినా, దగ్గినా, ముక్కులను శుభ్రం చేసిన (ముక్క చీదిన) తర్వాత
- ఆటలాడిన తర్వాత
- ఏదేని వస్తువులను, ఇల్లు, పాఠశాల లేక ఎక్కడైన శుభ్రం చేసిన తర్వాత
- పిల్లల మలం శుభ్రం చేసిన తర్వాత
- ఎదిగిన ఆడపిల్లలైతే శానిటరీ ప్యాడ్ మార్చుకున్న తర్వాత మరియు ప్యాడ్ పడవేసిన (డిస్పోస్) తర్వాత
- ఇంకా అన్ని ముఖ్య సందర్భాలలో చేతులను సబ్బుతో సుభ్రంగా కడుక్కోవాలి.

**చేతులను పరిశుభ్రంగా వుంచుకునే పద్ధతి**

- నీటితో చేతులను తడపాలి
- చేతులకు సబ్బును గానీ, లిక్విడ్‌గానీ రుద్దుకోవాలి.
- రెండు చేతులమధ్య గట్టిగారుద్దుతూ శుభ్రపరచుకోవాలి.
- చేతివెనుక భాగాలను శుభ్రపరచాలి
- చేతి వేళ్ళమధ్యన శుభ్రపరుచుకోవాలి
- గోళ్ళ సందులందు శుభ్రపరుచుకోవాలి
- ప్రతి వేలును శుభ్రపరచాలి
- అరచేతులను బాగా రుద్ది శుభ్రపరచాలి
- మణికట్టుబాగం నుండి చేయిని శుభ్రపరచాలి
- నీటితో సోపుపోయేంతవరకు శుభ్రపరచాలి
- కేవలం ఉతికిన మరియు ఇదివరకు వాడని బట్ట ఉన్నట్టయితే, బట్టకి తుడవాలి. లేకుంటే చేతులను విదిలించేసుకోవాలి.

**చేతుల శుభ్రత పాటించక పోవడం ద్వారా వచ్చే నష్టాలను తెలుసుకుందాం.**

మనిషి విసర్జించే మలంలో, కేవలం ఒక గ్రాములోనే 1కోటికి పైగా వైరస్, 10 లక్షలకు పైగా బ్యాక్టీరియా, 1000 పైగా పరాన్నజీవులు లేక నులిపురుగులు మరియు 100 పైగా నులిపురుగులు గ్రుడ్లు వుంటాయి. మరి విసర్జించే మలం ఎంత హాని కరమైనదో గమనించాలి. మల విసర్జన తర్వాత సబ్బుతో శుభ్రంగా చేతులను కడుక్కోకుండా, కేవలం నామమాత్రపు నీటితో కడుక్కోవడం వలన, మనకు తెలియకుండానే మన చేతి ద్వారా మలంలో వుండే ఈ కంటికి కనిపించని సూక్ష్మక్రిములు, ఇతరులకు, ఇతర వస్తువులకు, ఇతర పదార్థాలకు ఇంకా అనేక ప్రదేశాలకు చేరుతున్నాయి. ముఖ్యంగా ఈ క్రిములు కొన్ని సమయాలలో మరింత బలపడుతాయి. ఈ కంటికి కనిపించని క్రిములు కలుషితమైన నీటిద్వారా, ఆహార పదార్థాల ద్వారా, కలుషితమైన చేతుల ద్వారా తిరిగి మనిషి శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురిచేయడం, అనేక సమయాలలో ప్రాణహాని కలిగించడం జరుగుతుంది. ప్రతి మనిషి సహజంగా, తెలిసో తెలియకో తలలోని అనేక భాగాలలో అంటే, ముక్కు పైన, ముక్కులోపల, చెవుల లోపల, కళ్ళలోపల, తల వెంట్రుకలలోపల ముఖం పైన 1 గంటలో 25 సార్లు వారి చేతులను వుంచుతారు. తద్వారా చేతులు అపరి శుభ్రమవుతున్నాయి.

మనం వాడే మొబైల్ ఫోన్‌ల పైన సుమారు 10 నుండి అధికంగా 200 మిలియన్‌ల వరకు సూక్ష్మక్రిములు వుంటాయి. చేతి బ్యాగుల నందు సుమారు 10,000 సూక్ష్మక్రిములు వుంటాయి. ఇందులో 30% పైన మల విసర్జినలో కనిపించే సూక్ష్మక్రిములు వుంటాయి.

80% అంటురోగాలకు కారణం తాకడం. అంటే కలుషితమైన చేతుల ద్వారా నీటిని, ఆహార పదార్థాలను, ఇతర వస్తువులను కలుషితం చేయడం. ఈ కలుషిత నీటిని, ఆహార పదార్థాలను తీసుకోవడం లేక కలుషితమైన వస్తువులను, ప్రదేశాలను తాకిన చేతుల ద్వారా భోజనం చేయడం వంటి చర్యల వల్ల 80% అంటురోగాలు వస్తాయి. ముఖ్యంగా ఇంట్లో తల్లి లేక సహాయకులు, చిన్న పిల్లల మలాన్ని శుభ్రం చేసిన తర్వాత, సబ్బుతో చేతులను కడుక్కోకుండా పిల్లలను ఎత్తుకుంటారు. వారికి భోజనం తినిపిస్తారు. అనేక వస్తువులను తాకిన తర్వాత పిల్లలకు బిస్కెట్లు, భోజనం లేక ఇతర ఆహార పదార్థాలు తినిపించేస్తుంటారు. ఇలా చేయడం వలన, పిల్లల సున్నితమైన శరీరం ద్వారా గాని లేక వారి నోటి ద్వారా గానీ, చేతిలోని కంటికి కనిపించని సూక్ష్మక్రిములు, వారి శరీరంలోకి ప్రవేశించి అతిసార, శ్వాశ సంబంధింత వ్యాధులు, జ్వరం, జలుబు, కడుపునొప్పి తదితర అనేక ప్రాణాంతక వ్యాధులు కలుగజేస్తున్నాయి. మన చేతుల అపరిశుభ్రత, పిల్లల ప్రాణాలకు ముప్పుగా మారింది.

మనమందరం చేతులను శుభ్రంగా ఉంచుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

**చేతుల శుభ్రత - ఆరోగ్య భద్రత.**

**కె.విద్యుల్లత**
సిడబ్ల్యుఎస్– టి.ఎస్.ఐ.ఆర్.డి

Published by: Pausumi Basu, IAS Chief Executive Officer, on behalf of TSIRD,Govt. of Telangana, Hyderabad.






జనరల్‌బాడీ సభ్యులు మరియు శాట్ అధికారులతో సోషల్ ఆడిట్‌పై టిఎస్ఐఆర్‌డిలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న
గవర్నింగ్‌బాడీ సభ్యులు శ్రీ విజయానంద్ ఐఏఎస్ (రిటైర్డ్)





డిఆర్‌డిఓ మరియు ఆడిషనల్ డిఆర్‌డిఓలకు టిఎస్ఐఆర్‌డిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న
సెర్ప్ ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐఏఎస్



పేదరిక నిర్మూలన మరియు జిపిడిపి ప్రణాళిక తయారీకై టిఎస్ఐఆర్‌డిలో నిర్వహించిన ప్రజాప్రణాళిక క్యాంపెయిన్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న
సెర్ప్ ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐఏఎస్

Published on 15-10-2018 Sthanika Paalana RNI No.APTEL/27888/2009.




తాజా సమాచారం కోసం www.tsird.gov.in

మరియు YouTube facebook /tsird